# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక 03, | పేజీలు -12 | ఆదివారం - 31 - నవంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

**విలేకరులు కావలెను**

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


# డబ్బులు తీసుకున్నా మీ ఓటును అమ్ముకోవద్దు

- రూ.10 వేలు ఇస్తే తీసుకోండి... ఓటు మాత్రం జాగ్రత్తగా వేయండి
- బీహార్ మహిళలకు ప్రియాంక గాంధీ పిలుపు
- ఎన్నికల్లో ఓట్లను కొనేందుకు రూ.10,000 పంచుతున్నారు
- బీజేపీది డబుల్ ఇంజిన్ కాదు.. ఢిల్లీ నుంచి నడిచే సింగిల్ ఇంజిన్ అని విమర్శ
- నిరుద్యోగం, వలసలపై మోదీ, నితీశ్ సర్కార్ల వైఫల్యం
- 65 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని తీవ్ర ఆరోపణ
- కులగణన అంశాన్ని బీజేపీ పక్కదారి పట్టిస్తోందని ఫైర్



ఢిల్లీ: కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీహార్‌లో ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు రూ.10,000 చొప్పున పంచుతున్నారని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. శనివారం బెగుసరాయ్‌లోని బచ్వాడా అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన భారీ ఎన్నికల ప్రచార సభలో ఆమె ప్రసంగించారు. "ఎన్నికలకు ముందు ఏమీ ఇవ్వని పాలకపక్షాలు, ఇప్పుడు రూ.10,000 పంచుతున్నాయి. మిగతా..2లో

# రేవంత్ రెడ్డితో కెనడా హైకమిషనర్, ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ బృందాలు భేటీ

## ఐటీ, ఫార్మా, ఏరోస్పేస్, డిఫెన్స్ అంశాలపై క్రిస్టోఫర్ కూటర్ బృందంతో చర్చ

తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని కెనడా హైకమిషనర్‌ను కోరిన సీఎం

భాగ్యనగరంలో అమలవుతున్న ఫ్రాన్స్ ప్రాజెక్టులను ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్‌కు వివరించిన సీఎం





హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్, ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందాలు వేర్వేరుగా సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి వారిని ఆహ్వానించారు. కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందంతో జరిగిన సమావేశంలో ఐటీ, ఫార్మా, ఏరో స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో కెనడాతో భాగస్వామ్యంపై చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెనడా హైకమిషనర్‌కు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్‌లో పెట్టుబడులకు అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందంతో జరిగిన సమావేశంలో, భాగ్యనగరంలో అమలవుతున్న ఫ్రాన్స్ ప్రాజెక్టులపై చర్చించారు. నగరంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి వారిని కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..

కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్

- టీడీపీలో సుదీర్ఘకాలం పని చేసిన శ్రీనివాస్ నాయుడిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్న కేటీఆర్
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి
- కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శ



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు జరిగాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయుడు, పలువురు పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన శ్రీనివాస్ నాయుడును పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. మిగతా..2లో



2లో

# ఫోన్ ట్యాపింగ్ విషయంలో సంచలన ఆరోపణలు చేసిన కల్వకుంట్ల కవిత

- తన భర్త ఫోన్ ట్యాప్ చేశారన్న కవిత
- ఎవరైనా బావ ఫోన్ ట్యాప్ చేస్తారా అని ప్రశ్న
- అవమానించినందు వల్లే పార్టీకి దూరమయ్యానని వెల్లడి

## కాశీబుగ్గ ఆలయం తొక్కిసలాట ఘటనపై
# రాహుల్ గాంధీ స్పందన

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తీవ్ర విషాదం

- తొక్కిసలాట జరిగి 9 మంది భక్తులు దుర్మరణం, పలువురికి గాయాలు
- మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే
- ఘటనపై సీఎం చంద్రబాబు, రాహుల్ గాంధీ, ఖర్గే తీవ్ర దిగ్భ్రాంతి
- బాధితులకు తక్షణ సహాయం అందించాలని ఏపీ ప్రభుత్వానికి విపక్షాల డిమాండ్
- సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు సీఎం ఆదేశం




ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో కనీసం 9 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర విషాదంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మిగతా..2లో



2లో

# ఇంగ్లీష్, హిందీ భాషలపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు

- ఆ భాషలు దక్షిణాది రాష్ట్రాల్లో పిల్లల నైపుణ్యాలను బలహీనపరుస్తున్నాయని వ్యాఖ్య
- విద్యా సంస్థల్లో మాతృభాషను ప్రోత్సహించేలా కేంద్రం చట్టం తేవాలని డిమాండ్

## కర్ణాటక ముఖ్యమంత్రి మార్పు అంశం..
# డీకే శివకుమార్ ఏమన్నారంటే?

నాయకత్వ మార్పు ఊహాగానాలను తోసిపుచ్చిన డీ.కె. శివకుమార్



2లో

ముఖ్యమంత్రి లేదా నేను చెబితేనే నమ్మాలన్న ఉప ముఖ్యమంత్రి

ప్రస్తుతానికి మరో నాయకుడిని వెతకాల్సిన అవసరం లేదని వ్యాఖ్య

# ప్రధాని మోదీ చాలా మంచివారు... గుండె ఆపరేషన్లతో కోలుకున్న చిన్నారుల మాట

ఛత్తీస్‌గఢ్ లో ప్రధాని మోదీ పర్యటన



2లో

నవ రాయ్‌పూర్‌లో సత్యసాయి గుండె ఆసుపత్రి సందర్శన

గుండె ఆపరేషన్లతో కోలుకున్న 2,500 మంది చిన్నారులతో ముఖాముఖి

ప్రధానిని కలవడంపై చిన్నారులు ఆనందం, ఉత్సాహం

## ఏపీలో ఈ నెల 3 నుంచి
# ధాన్యం కొనుగోళ్లు...

## 48 గంటల్లోనే రైతులకు డబ్బులు

- నవంబరు 3 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు
- వాట్సాప్ సందేశంతో సులభంగా రైతుల రిజిస్ట్రేషన్
- ఈ ఖరీఫ్ సీజన్‌లో 51 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం
- ధాన్యం కొన్న 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లోకి డబ్బులు
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేలకు పైగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- తాడేపల్లిగూడెంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న మంత్రి నాదెండ్ల




అమరావతి: రాష్ట్రంలోని రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నవంబరు 3వ తేదీన ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. మిగతా..2లో

# ముకుంద జ్యువెలరీ 8 వ షోరూమ్ గ్రాండ్ ఓపెనింగ్.

(సరికొత్తగా పూర్తి.)

## ప్రధాన అతిథిగా కార్పొరేటర్ పగడాల శిరీష పాల్గొన్నారు

సీఈఓ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నిఖితా రెడ్డి ఆనందం వ్యక్తం



లోకల్ గైడ్, కూకట్‌పల్లి: శనివారం కూకట్‌పల్లి కె.పి.హెచ్.బి కాలనీలో ముకుంద జ్యువెలరీ సంస్థ యొక్క 8 వ షోరూమ్ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ పగడాల శిరీష పాల్గొని షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కార్పొరేటర్ శిరీష, "ఇంటింటా నమ్మకం, నాణ్యతతో ముకుంద జ్యువెలర్స్ ఎదుగుతూ 8. బ్రాంచీలుగా అవతరించడం గొప్ప విషయం. పోటీ ప్రపంచంలో ముకుంద జ్యువెలర్స్ కస్టమర్ల విశ్వాసాన్ని గెలుచుకుంది. నాణ్యతకు, విశ్వసనీయతకు పెట్టిన పేరు ముకుంద జ్యువెలర్స్" అని అభినందించారు. సీఈఓ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నిఖితా రెడ్డి మాట్లాడుతూ, "కస్టమర్ల నమ్మకమే మా సంస్థ అభివృద్ధికి మూలం. నాణ్యత, నమ్మకం, సేవ అనే విలువలను ఎల్లప్పుడూ కాపాడుకుంటాం. అందరికీ అందుబాటులో ఉండే నాణ్యమైన ఆభరణాలు అందించడం మా లక్ష్యం" అన్నారు. చైర్మన్ నరసింహారెడ్డి, డైరెక్టర్ కృష్ణ మాట్లాడుతూ, "సకల శుభాలనిచ్చే కార్తీకమాసంలో కొత్త షోరూమ్ ప్రారంభించడం మా అదృష్టంగా భావిస్తున్నాం. బంగారం, వెండి వంటి విలువైన ఆభరణాలకు విశ్వసనీయమైన స్థలం ముకుంద జ్యువెలర్స్. కూకట్‌పల్లి ప్రజలకు అద్భుతమైన ఆభరణాల ప్రపంచాన్ని అందించాలన్నది మా సంకల్పం" అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు రాజకీయ, వ్యాపార ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా షోరూమ్ కస్టమర్లతో కిక్కిరిసిపోయింది.




# ఘటనలో 9 మంది భక్తులు మృతి, 13 మందికి గాయాలు

- కాశీబుగ్గ ప్రమాద ఘటనపై ఏపీ ప్రభుత్వం ప్రకటన
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం
- గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున చికిత్స ఖర్చులు
- ఘటనపై ఉన్నతస్థాయి కమిటీతో విచారణకు ఆదేశం
- భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ

## కాశీబుగ్గ తొక్కిసలాటపై
# ప్రధాని మోదీ దిగ్భ్రాంతి... రూ.2 లక్షల పరిహారం



2లో

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట

9 మంది భక్తుల మృతి

ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ

# డబ్బులు తీసుకున్నా మీ ఓటును అమ్ముకోవద్దు

మొదటి పేజి తరువాయి

రూ.10,000 పంచుతున్నాయి. దీని అర్థం ఏమిటి? వారికిప్పుడు మీ అవసరం పడింది, అందుకే డబ్బు పంచుతున్నారు. వాళ్లు డబ్బులిస్తే తీసుకోండి, కానీ మీ ఓటును మాత్రం చాలా జాగ్రత్తగా వేయండి. మీ ఓటును వాళ్లు కొనడానికి వీల్లేదు" అని ప్రియాంక ప్రజలకు పిలుపునిచ్చారు. తాము కూడా హామీలు ఇస్తున్నామని, ఒకవేళ వాటిని నెరవేర్చకపోతే తమను అధికారంలోంచి దించేయవచ్చని ఆమె స్పష్టం చేశారు.

నితీశ్, మోదీలపై ప్రశ్నల వర్షం

బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పై ప్రియాంక తీవ్ర విమర్శలు చేశారు. "గత 20 ఏళ్లుగా ఆయన బీహార్‌ను పాలిస్తున్నారు. ఇప్పుడు 1.5 కోట్ల ఉద్యోగాలు ఇస్తానంటున్నారు. మరి ఇన్నేళ్లుగా ఎందుకు ఇవ్వలేదు? ప్రజలను అమాయకులు అనుకుంటున్నారా?" అని ఆమె ప్రశ్నించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి అంశాలపై ఎన్డీయే ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందని, దేశంలోని పెద్ద కంపెనీలను తమ పారిశ్రామికవేత్త మిత్రులకు అప్పగించి, సామాన్యులకు ఏమీ ఇవ్వలేదని ఆరోపించారు.

డబుల్ ఇంజిన్ కాదు.. ఢిల్లీ సింగిల్ ఇంజిన్

బీజేపీ "డబుల్ ఇంజిన్" నినాదాన్ని ఆమె ఎద్దేవా చేశారు. "నరేంద్ర మోదీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం నడుపుతామంటున్నారు. నేను మీకు చెప్పాలనుకుంటున్నాను.. వాళ్లది డబుల్ ఇంజిన్ కాదు. అది ఢిల్లీ నుంచి నడిచే సింగిల్ ఇంజిన్. ఇక్కడ మీ మాటకే కాదు, మీ ముఖ్యమంత్రి మాటకు కూడా విలువ లేదు" అని ప్రియాంక విమర్శించారు. మోదీ, అమిత్ షా పాలనలో బీహార్ ప్రజలు జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోందని, ప్రభుత్వం మారితేనే ఈ వలసలు ఆగుతాయని అన్నారు.

ఓట్ల తొలగింపు, కుల రాజకీయాలపై ఫైర్

దేశంలో 65 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని ప్రియాంక ఆరోపించారు. "మీ ఓటును తొలగిస్తే, మీ హక్కును కాలరాసినట్లే" అని ఆమె అన్నారు. బీజేపీ నేతలను ఓట్ల దొంగలు అని అభివర్ణించిన ఆమె, మొదట మతం, కులం పేరుతో ప్రజలను విభజించారని, ఇప్పుడు ప్రజలు మేల్కోవడంతో ఓట్లను దొంగిలించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కులగణన ఆవశ్యకతను వివరిస్తూ, రాహుల్ గాంధీ సామాజిక న్యాయం గురించి మాట్లాడితే బీజేపీ నేతలంతా వ్యతిరేకించారని గుర్తు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో బీజేపీ కులగణనపై మాట మార్చిందని, ఆ తర్వాత కోర్టుకు వెళ్లి దాన్ని అడ్డుకుందని ఆరోపించారు. దేశంలో ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్‌లను జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించారని, గతం గురించి మాట్లాడితే బీజేపీ వాదనలు నిలబడవని ఆమె అన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..

## కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్

మొదటి పేజి తరువాయి

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించిందని, ఎన్నో హామీలు ఇచ్చిందని, కానీ ఒక్కటీ నెరవేర్చలేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామని అన్నారు. ఎమ్మెల్యే, మంత్రి లేదా ముఖ్యమంత్రి పదవి ఏదైనా ప్రజలు పెట్టిన భిక్ష అని ఆయన అన్నారు. అలాంటి ప్రజలను 'మీరు ఓటు వేయకుంటే ఏమీ ఇవ్వం' అని బెదిరించడమేమిటని ప్రశ్నించారు. ఈ దేశంలో ఎన్టీఆర్, ఇందిరా గాంధీలను కూడా ప్రజలు ఓడించారని గుర్తు చేశారు. అలాంటిది ప్రజలకు మూడడుగుల రేవంత్ రెడ్డి ఎంత అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తనకు తాను చక్రవర్తిగా భావిస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమ పథకాలు ఆపేస్తామని బెదిరిస్తే, అదే ప్రజలు జూబ్లీహిల్స్‌లో ఆయన తోక కట్ చేసే ఆలోచనలో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఈ ఉప ఎన్నికల్లో బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చేసిన ఒక్క మంచి పని చెప్పాలని నిలదీశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని కానీ ఒక్క పని కూడా చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి అంటే ప్రజల సొమ్ముకు ధర్మకర్త అని గుర్తించాలని అన్నారు. ముఖ్యమంత్రి గారూ, మనది ఐదేళ్ల తాత్కాలిక ఉద్యోగం మాత్రమే, ఆ తర్వాత ప్రజలకు ఇష్టం లేకుంటే మనల్ని చెత్తబుట్టలో పడేస్తారని హెచ్చరించారు. ఇటీవల జూబ్లీహిల్స్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తన భర్త గుర్తుకు వచ్చి ఏడిస్తే, దానిని కూడా కాంగ్రెస్ రాజకీయం చేసిందని మండిపడ్డారు.

# ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది భక్తులు మరణించడం అత్యంత దురదృష్టకరం: పవన్ కల్యాణ్

శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా పలాస-కాశీబుగ్గలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా చోటుచేసుకున్న ఈ దుర్ఘటనలో 9 మంది భక్తులు మరణించడం అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన చెందారు. ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శనానికి వేలాదిగా భక్తులు పోటెత్తడంతో ఈ విషాదం జరిగిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మృతుల్లో ఒక చిన్నారి కూడా ఉండటం తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పవన్ కల్యాణ్, వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆధ్యాత్మికంగా ప్రాముఖ్యత ఉన్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాల వద్ద భక్తుల రద్దీని నియంత్రించి, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికార యంత్రాంగాన్ని కోరారు.

# దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన నేను దేశద్రోహినా?

## కిషన్ రెడ్డిపై అజారుద్దీన్ ఫైర్

హైదరాబాద్: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తనను "దేశద్రోహి" అనడంపై తెలంగాణ మంత్రి, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు ఆయన హెచ్చరించారు. ఈరోజు ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడిన అజారుద్దీన్, కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన నేను దేశద్రోహినా?" అని అజారుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల నుంచి న్యాయస్థానం తనకు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. అయినప్పటికీ, మాట్లాడటానికి మరే అంశం లేక బీజేపీ నేతలు పదేపదే పాత ఆరోపణలనే తిరగదోడుతున్నారని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను దృష్టిలో ఉంచుకునే బీజేపీ తనను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందని ఆరోపించారు. కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలుసని అజారుద్దీన్ ప్రశ్నించారు. "ఆయనకు కనీసం క్రికెట్ బ్యాట్ అయినా సరిగ్గా పట్టుకోవడం వచ్చా?" అంటూ ఘాటుగా విమర్శించారు. తన మంత్రి పదవి కేవలం ఆరు నెలల పాటేనని, త్వరలో ఎమ్మెల్సీ కాలేరని వస్తున్న విమర్శలపైనా ఆయన స్పందించారు. ఈ విమర్శలన్నింటికీ కాలమే సరైన సమాధానం చెబుతుందని అజారుద్దీన్ పేర్కొన్నారు.

# టీమ్ స్పిరిట్.. టెక్నాలజీతో మొంథాపై విజయం

అమరావతి: మొంథా తుపాన్‌ను టీమ్ స్పిరిట్, ఆధునిక టెక్నాలజీతో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమష్టి కృషితో పెను నష్టాన్ని నివారించగలిగామని ఆయన ప్రశంసించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తుపాన్ సమయంలో అద్భుతమైన పనితీరు కనబరిచిన 137 మంది 'మొంథా ఫైటర్ల'ను ఆయన సత్కరించి, మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ప్రతి సంక్షోభం మనకు ఒక అవకాశం. ఈసారి తుపాన్ నష్టాన్ని తగ్గించడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ప్రజల తరఫున ధన్యవాదాలు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తుందనడానికి ఈ విజయమే నిదర్శనం. ఈ అనుభవాన్ని భవిష్యత్తులో విపత్తుల నిర్వహణ కోసం ఒక మాన్యువల్‌గా రూపొందిద్దాం" అని పిలుపునిచ్చారు.

టెక్నాలజీతో నష్ట నివారణ

తుపాన్ల సమయంలో టెక్నాలజీ వినియోగంపై చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్, 'అవేర్ 2.0' వ్యవస్థ ద్వారా తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాం. మానిటరింగ్, అలెర్ట్, రెస్క్యూ, పునరావాసం, సాధారణ పరిస్థితుల పునరుద్ధరణ అనే ఐదు సూత్రాల ఫార్ములాతో నష్టాన్ని తగ్గించగలిగాం. రియల్ టైమ్‌లో హెచ్చరికలు జారీ చేసి ప్రజలను అప్రమత్తం చేశాం" అని వివరించారు. సమర్థ నీటి నిర్వహణతో రాయలసీమలో కరువును జయించినట్లే, టెక్నాలజీతో కోస్తాంధ్ర తుఫాన్ల ప్రభావాన్ని తగ్గిస్తున్నామని అన్నారు.

క్షేత్రస్థాయిలో సమష్టి కృషి.. తుపాన్ సమయంలో చేపట్టిన సహాయక చర్యలను ముఖ్యమంత్రి కొనియాడారు. "డ్రోన్ల సహాయంతో ఎంతో మంది ప్రాణాలను కాపాడాం. పర్చూరు వాగులో చిక్కుకున్న షేక్ మున్నాను, ఒక ప్రార్థనా మందిరంలో ఉన్న 15 మందిని రక్షించిన విషయాన్ని గుర్తుచేశారు. ముందస్తుగానే 602 డ్రోన్లను సిద్ధం చేశామని, కాలువల్లో పూడిక తీయడం వల్ల భారీ వర్షాలకు కూడా వరద ముప్పు తగ్గిందని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు సీఎస్ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అంతా కలిసి పనిచేయడం వల్లే ఇది సాధ్యమైంది" అని తెలిపారు.

త్వరలో గ్రామ స్థాయి వరకు హెచ్చరికల వ్యవస్థ

త్వరలోనే రాజధాని నుంచే నేరుగా గ్రామ స్థాయి వరకు హెచ్చరికలు పంపే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, మంత్రులు అనిత, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాశ్, డోలా బాలవీరాంజనేయ స్వామి, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాశీబుగ్గ ఆలయం తొక్కిసలాట ఘటనపై

# రాహుల్ గాంధీ స్పందన

మొదటి పేజి తరువాయి

బాధితులకు తక్షణ సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ దుర్ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందిస్తూ, "ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో ప్రాణనష్టం జరగడం నన్ను తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి నా ప్రగాఢ సానుభూతి. వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను," అని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు వేగంగా, గౌరవప్రదంగా సహాయం అందించేందుకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సహాయక చర్యల్లో పాలుపంచుకుని, బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఈ ఘటనపై సంతాపం తెలిపారు. "కాశీబుగ్గ ఆలయంలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి" అని ఆయన అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, జనసమూహ నియంత్రణ మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఖర్గే నొక్కిచెప్పారు. బాధితుల కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే తగిన నష్టపరిహారం, మద్దతు అందించాలని డిమాండ్ చేశారు. ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఒక్కసారిగా గందరగోళం చెలరేగి ఈ తొక్కిసలాట జరిగినట్లు తెలుస్తోంది. మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే ఉన్నారు. ఘటన స్థలంలో భక్తుల మృతదేహాలు పడి ఉన్న దృశ్యాలు తీవ్రంగా కలిచివేశాయి. స్థానికులు, సహాయక బృందాలు వెంటనే స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించారు.

# అంతపెద్ద తుపానులో ప్రాణనష్టం లేకుండా చూశాం...

శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యక్తుల బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్యం కారణంగానే ఇంత పెద్ద ప్రాణనష్టం జరగడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ దుర్ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పెద్దన్నవారిపల్లిలో 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. అనంతరం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడుతూ కాశీబుగ్గ ఘటనను ప్రస్తావించారు. అంత పెద్ద తుపానులో ముందస్తు ప్రణాళిక ద్వారా ఎక్కువ ప్రాణ నష్టం లేకుండా చూడగలిగామని... తీరా చూస్తే ఈరోజు ప్రైవేటు వ్యక్తుల బాధ్యతా రాహిత్య చర్యలతో ఇంత పెద్ద ప్రాణనష్టం జరిగిందని... ఇది అత్యంత బాధాకరమని అన్నారు. కాగా, ప్రజావేదిక సభ వేదికగా కాశీబుగ్గ మృతులకు సంతాపంగా రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. ఆలయ నిర్వాహకులు ముందుగానే పోలీసులకు చెప్పి ఉంటే భక్తులను క్యూలైన్లలో నియంత్రించేందుకు అవకాశం ఉండేదని చంద్రబాబు అన్నారు. ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఏపీలో ఈ నెల 3 నుంచి ధాన్యం కొనుగోళ్లు... 48 గంటల్లోనే రైతులకు డబ్బులు

మొదటి పేజి తరువాయి

ధాన్యం విక్రయించాలనుకునే రైతులు సులభంగా తమ పేర్లను నమోదు చేసుకునేందుకు ఈసారి వాట్సాప్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి తెలిపారు. రైతులు తమ ఫోన్ నుంచి 7337359375 అనే వాట్సాప్ నంబర్‌కు "హెచ్‌ఐ" అని సందేశం పంపడం ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని సూచించారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం 51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు నాదెండ్ల మనోహర్ వివరించారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 3,013 రైతు సేవా కేంద్రాలు, 2,061 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేశామని చెప్పారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో సుమారు 10,700 మంది సిబ్బంది పాల్గొంటారని, రైతుల నుంచి ధాన్యం సేకరించిన 24 నుంచి 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లోకి డబ్బు జమ అయ్యేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని భరోసా ఇచ్చారు. గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి పేర్కొన్నారు. "నాణ్యమైన గోనె సంచులు ముందుగానే సిద్ధం చేసుకోవాలి. తేమ శాతాన్ని నిర్ధారించే యంత్రాలు, రవాణా సౌకర్యాల విషయంలో సమస్యలు రాకుండా చూడాలి" అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. నవంబర్ 3వ తేదీ సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని ఆరుగొలను గ్రామంలో మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నారు.

## భారత్‌లో దారుణంగా వాయు కాలుష్యం..

# ఒక్క ఏడాదే 17 లక్షల మంది బలి!

ఢిల్లీ: భారత్‌లో వాయు కాలుష్యం పెను భూతంలా మారుతూ లక్షలాది మంది ప్రాణాలను బలిగొంటోంది. ప్రభుత్వం ఎంతగా కాదన్నా దేశంలో ఇది అత్యంత తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా కొనసాగుతోందని మరోసారి రుజువైంది. 2022లో ఒక్క ఏడాదిలోనే విషపూరిత గాలి కారణంగా 17 లక్షల మందికి పైగా భారతీయులు మరణించారని తాజా అధ్యయనం తేల్చింది. 2010తో పోలిస్తే ఈ మరణాల సంఖ్య ఏకంగా 38 శాతం అధికం కావడం ఆందోళన కలిగిస్తోంది. ప్రఖ్యాత "లాన్సెట్ కౌంట్‌డౌన్ ఆన్ హెల్త్ అండ్ క్లైమేట్ చేంజ్" నివేదిక ఈ చేదు నిజాలను వెలుగులోకి తెచ్చింది. 71 విద్యాసంస్థలు, ఐక్యరాజ్యసమితి ఏజెన్సీలకు చెందిన 128 మంది నిపుణులు ఈ నివేదికను రూపొందించారు. శిలాజ ఇంధనాలపై మితిమీరి ఆధారపడటం, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో విఫలమవడం ప్రజల ఆరోగ్యంపై ఎలాంటి తీవ్ర ప్రభావం చూపుతోందో ఇది స్పష్టం చేసింది. ఈ నివేదికపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జెరెమీ ఫర్రార్ మాట్లాడుతూ, "వాతావరణ సంక్షోభం అంటే ఆరోగ్య సంక్షోభమే. పెరుగుతున్న ప్రతి డిగ్రీ ఉష్ణోగ్రత ప్రజల ప్రాణాలను, జీవనోపాధిని బలిగొంటోంది. ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రజలను చంపుతోంది. అయితే, వాతావరణ మార్పులపై సరైన చర్యలు తీసుకుంటే అదే మనకు గొప్ప ఆరోగ్య అవకాశం. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన ఆహారం, పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థలు లక్షలాది మంది ప్రాణాలను కాపాడగలవు" అని వివరించారు. నివేదిక ప్రకారం, 2001-2023 మధ్య కాలంలో భారత్ సుమారు 23.3 లక్షల హెక్టార్ల అటవీ భూమిని కోల్పోయింది. కేవలం 2023లోనే 1.43 లక్షల హెక్టార్ల అడవులు కనుమరుగయ్యాయి. గడిచిన పదేళ్లలో పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం 3.6 శాతం మేర తగ్గింది. ఈ నివేదిక వెలువడిన సమయానికే దేశ రాజధాని ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. దీని కారణంగా శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో ఆసుపత్రులకు వచ్చేవారి సంఖ్య 15 శాతం పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గొంతులో మంట, అలసట, తలనొప్పి వంటి లక్షణాలు వారిని వేధిస్తున్నాయి. అపోలో ఆసుపత్రికి చెందిన పల్మనాలజీ నిపుణుడు డాక్టర్ రాజేశ్ చావ్లా మాట్లాడుతూ "గాలిలోని ప్రమాదకర కాలుష్య కారకాలు క్యాన్సర్, గుండె పనితీరు మందగించడం వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. ఈ నెలల్లో రోగుల సంఖ్య 15 శాతం పెరిగింది. వారు కోలుకోవడానికి కూడా ఎక్కువ సమయం పడుతోంది" అని తెలిపారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం గత వారంలో ఢిల్లీలో పీఎం 2.5 కణాల సాంద్రత క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రోగ్రాములకు చేరింది. ఇది గత ఐదేళ్లలో అత్యధికం కావడం గమనార్హం.

# ఇందిరాగాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే.. మోదీని ప్రపంచ దేశాలు శాసిస్తున్నాయి: జగ్గారెడ్డి




హైదరాబాద్: దేశ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు ఇందిరాగాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే, నేడు ప్రధాని మోదీని ప్రపంచ దేశాలు శాసిస్తున్నాయని ఆయన విమర్శించారు. తెలంగాణలో 14, ఆంధ్రప్రదేశ్‌లో 20 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని జగ్గారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ ప్రధాని అయితే తెలంగాణ అభివృద్ధి చెందడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్యాకేజీ, విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కారం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అవుతాయని హామీ ఇచ్చారు. రెండు రాష్ట్రాల ప్రజలు ఈ విషయంపై ఇప్పటి నుంచే ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో పదేళ్లు కేసీఆర్... ఏపీలో జగన్, చంద్రబాబు ముఖ్యమంత్రులుగా ఉండి కేంద్రంలోని బీజేపీకి మద్దతు ఇచ్చినా, రాష్ట్రాలకు నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని జగ్గారెడ్డి ఆరోపించారు. రాజీవ్ గాంధీ చేపట్టిన సంస్కరణల వల్లే దేశంలో ఐటీ, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, నేడు కోట్లాది మందికి ఉపాధి లభిస్తోందని గుర్తు చేశారు. యూపీఏ హయాంలో తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం గ్రామాల్లో పేదలకు అండగా నిలిచిందన్నారు. గత పదేళ్ల బీజేపీ పాలనలో మహిళలకు ఉపాధి, యువతకు ఉద్యోగాలు దొరకలేదని జగ్గారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విదేశాల్లోని నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చిన ప్రధాని మోదీని ప్రజలు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. కేసీఆర్, జగన్, చంద్రబాబు ముగ్గురూ మోదీ నీడలోనే పాలన సాగించారని విమర్శించారు. దేశవ్యాప్తంగా 300 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని ప్రజలను కోరారు. మాట ఇస్తే నిలబెట్టుకునే వ్యక్తి రాహుల్ గాంధీ అని, ఆయన కుటుంబం అలాంటిదేనని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## కర్ణాటక ముఖ్యమంత్రి మార్పు అంశం..

# డీకే శివకుమార్ ఏమన్నారంటే?

కర్ణాటక: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. నాయకత్వ మార్పు ఊహాగానాలను ఆయన తోసిపుచ్చారు. కర్ణాటక ప్రభుత్వం పూర్తి ఐక్యతతో ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి లేదా తాను చెప్పిన మాటలను మాత్రమే నమ్మాలని సూచించారు. ఇంకెవరి మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతానికి మరో నాయకుడిని వెతకాల్సిన అవసరం లేదని ఆయన తేల్చి చెప్పారు. బెంగళూరులోని కంఠీరవ స్టేడియం సమీపంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తమ ప్రభుత్వం దృష్టి పాలన, అభివృద్ధి పైనే ఉందని అన్నారు. ఊహాగానాలకు తావు లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో తనకు మంచి అనుబంధం ఉందని, తమ మధ్య మంచి సమన్వయం ఉందని డీకే శివకుమార్ తెలిపారు. తమ ఐక్యత కారణంగానే గత అసెంబ్లీ ఎన్నికల్లో 136 శాసనసభ స్థానాలను గెలుచుకున్నామని, ఆ తర్వాత తమ బలాన్ని 140కి పెంచుకున్నామని చెప్పారు. రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి మార్పు ఉంటుందనే ప్రచారం గత కొన్ని రోజులుగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఆయన ముఖ్యమంత్రి అవుతారని వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇలాంటి సమయంలో ముఖ్యమంత్రి మార్పు అంశానికి తెరదించేలా డీకే శివకుమార్ మాట్లాడారు.

# ప్రధాని మోదీ చాలా మంచివారు... గుండె ఆపరేషన్లతో కోలుకున్న చిన్నారుల మాట

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఛత్తీస్‌గఢ్ పర్యటనలో భాగంగా నవ రాయ్‌పూర్‌లో భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. 'దిల్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి సంజీవని చైల్డ్ హార్ట్ హాస్పిటల్‌ను ఆయన సందర్శించారు. 'గిఫ్ట్ ఆఫ్ లైఫ్' కార్యక్రమం కింద ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయించుకుని కొత్త జీవితం పొందిన సుమారు 2,500 మంది చిన్నారులతో ప్రధాని ముచ్చటించారు. ఈ సందర్భంగా చిన్నారుల కేరింతలు, నవ్వులతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. ప్రధాని మోదీ వారి వద్దకు వెళ్లి చదువు, ఆరోగ్యం, భవిష్యత్ లక్ష్యాల గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఆయనతో మాట్లాడిన చిన్నారులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. "ప్రధాని మోదీని కలవడం నాకు చాలా సంతోషంగా అనిపించింది" అని వారణాసికి చెందిన కృష్ణ విశ్వకర్మ ఆనందంగా చెప్పాడు. "మోదీ గారు నా పేరు అడిగి, దాన్ని మళ్లీ పలికారు. ఏ క్లాస్ చదువుతున్నావని కూడా అడిగారు. ఆ క్షణాన్ని ఎప్పటికీ మర్చిపోలేను" అని ఆయుషి సూర్యవంశి అనే బాలిక గుర్తుచేసుకుంది. "ఆయన చాలా మంచివారు" అని యాషిక అనే చిన్నారి ఉత్సాహంగా చెప్పింది. 2017లో ఆపరేషన్ చేయించుకున్న కావ్య మిశ్రా మాట్లాడుతూ, "ప్రధానిని కలవడం నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది" అని తెలిపింది. వేలాది మంది చిన్నారులకు ఉచితంగా గుండె సంబంధిత చికిత్స అందిస్తూ పునర్జన్మ ప్రసాదిస్తున్న ఆసుపత్రి యాజమాన్యాన్ని, వైద్యులను, నర్సులను ప్రధాని మనస్ఫూర్తిగా అభినందించారు. వారి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బ్రహ్మకుమారీలు ఏర్పాటు చేసిన 'శాంతి శిఖర్' ఆధ్యాత్మిక కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం, నవ రాయ్‌పూర్‌లోని నూతన ఛత్తీస్‌గఢ్ శాసనసభ భవనంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ భవనాన్ని సౌరశక్తి, వర్షపు నీటి సంరక్షణ వంటి పర్యావరణ హితమైన పద్ధతులతో నిర్మించారు. అంతకుముందు, రాష్ట్ర రజతోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లిలాంటిదని అన్నారు. "మన గిరిజన సమాజం తరతరాలుగా ప్రజాస్వామ్య సంప్రదాయాలను నిలబెట్టింది. బస్తర్‌లోని మురియా దర్బార్ సంస్కృతి దీనికి నిదర్శనం. ఈ సంప్రదాయానికి కొత్త విధానసభలో చోటు కల్పించడం సంతోషంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు.

# ఘటనలో 9 మంది భక్తులు మృతి, 13 మందికి గాయాలు

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ దుర్ఘటనలో 9 మంది భక్తులు మరణించారని, మరో 13 మంది గాయపడ్డారని ప్రభుత్వం ధృవీకరించింది. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున తక్షణ ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించింది. శనివారం ఏకాదశి పర్వదినం సందర్భంగా కాశీబుగ్గలోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారని ప్రభుత్వం వెల్లడించింది. ఉదయం సుమారు 15 వేల మందికి పైగా భక్తులు ఒకేసారి దర్శనం కోసం ప్రయత్నించడంతో ఆలయంలోని రెయిలింగ్ విరిగిపోయిందని.... దీంతో ఒక్కసారిగా భక్తులు ఒకరిపై ఒకరు పడిపోవడంతో తీవ్ర తొక్కిసలాట చోటుచేసుకుందని వివరించింది. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోగా, పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మరణించారని తెలిపింది. ప్రమాద విషయం తెలిసిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, వైద్య బృందాలు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయని, గాయపడిన వారిని హుటాహుటిన పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని వెల్లడించింది. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని, అవసరమైతే మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నం, విజయవాడలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు తరలించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఏపీ ప్రభుత్వం పేర్కొంది. కాగా, ఘటనపై ముఖ్యమంత్రి కార్యాలయం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. పూర్తిస్థాయి విచారణ జరిపేందుకు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ఆలయాల్లో భద్రతా ఏర్పాట్లు, భక్తుల రద్దీ నియంత్రణపై ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు పేర్కొంది. ఈ విషాద ఘటనతో కాశీబుగ్గ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కాశీబుగ్గ తొక్కిసలాటపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి... రూ.2 లక్షల పరిహారం

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది మరణించిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపిన ప్రధాని, బాధితులకు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ, "ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట అత్యంత బాధాకరం. తమ సన్నిహితులను, కుటుంబసభ్యులను కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా, ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గాయపడిన వారికి రూ. 50,000 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఆలయంలో జరిగిన ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# ఇంగ్లీష్, హిందీ భాషలపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు

కర్ణాటక: దక్షిణాది రాష్ట్రాల్లో హిందీ, ఇంగ్లీష్ భాషలు పిల్లల నైపుణ్యాలను బలహీనపరుస్తున్నాయని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. విద్యాసంస్థల్లో మాతృభాషను ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి, దక్షిణాది రాష్ట్రాలకు హిందీ భాష విషయంలో మాటల యుద్ధం కొనసాగుతున్న తరుణంలో సిద్ధరామయ్య చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కర్ణాటక రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కర్ణాటకపై సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తూ హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అభివృద్ధి చెందిన దేశాలలో పిల్లలు తమ మాతృభాషలోనే విద్యను అభ్యసిస్తారని, మన దేశంలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఇంగ్లీష్, హిందీ భాషలు పిల్లల నైపుణ్యాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాతృభాషను బోధనా మాధ్యమంగా ప్రవేశపెడుతూ కేంద్రం చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య విషయంలో కన్నడ భాష పట్ల జరుగుతున్న నిర్లక్ష్యం రాష్ట్రంలో అనేక సమస్యలకు కారణమవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. హిందీ, సంస్కృత భాషాభివృద్ధికి నిధులు కేటాయిస్తున్న కేంద్రం, దేశంలోని ఇతర మాతృభాషల అభివృద్ధికి మాత్రం గ్రాంట్లు మంజూరు చేయడం లేదని ఆయన ఆరోపించారు. కన్నడను వ్యతిరేకించే వారిని రాష్ట్ర ప్రజలు కూడా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రం నుంచి కేంద్రానికి రూ. 4.5 లక్షల కోట్ల ఆదాయం వెళుతున్నప్పటికీ, కేంద్రం నుంచి మాత్రం కర్ణాటక అభివృద్ధికి తగిన నిధులు రావడం లేదని ఆయన ఆరోపించారు.

# ఫోన్ ట్యాపింగ్ విషయంలో సంచలన ఆరోపణలు చేసిన కల్వకుంట్ల కవిత

హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తన భర్త ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. సొంత బావ ఫోన్‌ను కూడా ట్యాప్ చేస్తారా అని ఆమె ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన వార్తలు వినగానే తనకు ఏదోలా అనిపించేదని ఆమె అన్నారు. 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్‌లో తాను ఎన్నో అవమానాలకు గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాయం జరిగితే భరిస్తాను... కానీ అవమానాన్ని మాత్రం సహించబోనని అన్నారు. ఆత్మగౌరవం కోసమే తాను పార్టీతో విభేదించానని ఆమె పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చాలామంది అసంతృప్తితో ఉన్నారని కవిత అన్నారు. తాను పార్టీ నుంచి బయటకు వచ్చాక వారు తనకు టచ్‌లోకి వచ్చారని ఆమె వెల్లడించారు. 'జనం బాట'లో పాత బీఆర్ఎస్ కేడర్ తనతో మాట్లాడుతోందని చెప్పారు. తెలంగాణలో రాజకీయ శూన్యత ఉందని కవిత అభిప్రాయపడ్డారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ చెప్పారు





హైదరాబాద్ నవంబర్ 1 : ( లోకల్ గైడ్ ప్రతినిధి)శనివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు యాదవుడు బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి నవీన్ యాదవ్ ను బిసి ఎస్సి, ఎస్టీ మైనార్టీ మద్దతు భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన చెప్పారు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డిలు టిఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ లో ఓడిపోతుందని భయంతో బీసీ బిడ్డ అయిన నవీన్ యాదవ్ను రౌడీ అని ముద్ర వేస్తూ ప్రచార రథమును తగలబెడతామని సంకేతాలు ఇస్తూ పిచ్చి పిచ్చి మాటలతో అహంకారపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నోరు అబ్బులో పెట్టుకోవాలని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడవద్దని బీసీల అంత ఏకమై జూబ్లీహిల్స్ లో ఘోర ఘోరంగా టిఆర్ఎస్ పార్టీని ఓడిస్తామని నవీన్ యాదవ్ పై దుష్ప్రచారని మానుకోవాలని ఆయన హితవు చెప్పారు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షులు నక్క శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అన్ని వర్గాలు బిసి ఎస్సి, ఎస్టీ మైనార్టీ ప్రజల సహకారంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అత్యధికమైన భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలిపించుకుంటామని చెప్పారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడి గే శ్రీనివాస్ యాదవ్ సిన్మా యాదవ్ లక్ష్మీ యాదవ్ జక్కుల రామ్ యాదవ్ కృష్ణ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ వీరేందర్ యాదవ్ శ్రీశైలం యాదవ్ ఎడ్ల కిరణ్ యాదవ్ బద్దుల రమేష్ యాదవ్ శివ యాదవ్ ధనరాజ్ యాదవ్ ఉదయ్ యాదవ్ సాయికుమార్ యాదవ్ తాతరులు పాల్గొని ప్రసంగించారు

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ

రాష్ట్రం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రాముల నాయక్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి నవీన్ యాదవ్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ లంబాడ గిరిజన హోదా ఆల్ ఇండియా బంజారా సేవ సంగ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ సభావత్ రాములు నాయక్ సంఘాల తెలిపారు







హైదరాబాద్ నవంబర్ 1 : (లోకల్ గైడ్ ప్రతినిధి) న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ1931 స్వాతంత్రానికి పూర్వం లంబాడ సామాజిక హోదా కలిగి ఉన్నారని ఆయన చెప్పారు నిజాం పాలనలో హైదరాబాద్ స్టేట్ లో లంబాడీలు 1881 సంవత్సరం నుండి గిరిజనులుగా గుర్తించబడ్డారని ఆయన తెలిపారు 1950లో రాజ్యాంగం గుర్తించిన గిరిజన జాబితా హైదరాబాద్ స్టేట్ లో గుర్తించారని గుర్తించారని ఆయన చెప్పారు 1793 బ్రిటిష్ నుంచి కాలంలో లంబాడాలు క్రిమినల్ ట్రైబ్స్ గుర్తించారని ఆయన వివరించారు 1956 లంబాడీలను ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో ఎస్టీల క్రింద చేర్చి తెలంగాణ ఎందులో ఎందుకు చేర్చలేదు అనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు కాక కలేకర్ కమిషన్ 1955లో మార్చిలో సిఫారసు చేసిందని అయినప్పటికీ 1956లో ఆంధ్రప్రదేశ్లో చట్టంలో తెలంగాణ లంబడిని ఎస్టీ జాబితాలో చేర్చలేదని ఆయన చెప్పారు 1960 లేబర్ కమిషన్ ఆర్టికల్ 339 ప్రకారం దేశంలో ఉన్న గిరిజన ప్రాంతాలను గిరిజన జాతులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి గిరిజన స్థితిగతులను వెల్లోకి తీసుకురావాల్సిన చేతుల గురించి ఎస్టీ జాబితాలో చేర్చవలసిన మార్పుచేర్పుల గురించి అధ్యయం చేయడానికి అప్పటి రాష్ట్రపతి 1960 ఏప్రిల్ లో అధ్యక్షతన 11 మంది ఏడుగురు ఎంపీలు 4 ఇతరులు తో కూడిన కమిటీ నియమించడం జరిగిందని ఈ కమిషన్ లో ఉన్న గిరిజనలు మాత్రం గిరిజనులకు మాత్రమే సంబంధించిన కమీషన్ వీరు దేశంలో ఉన్న గిరిజన ప్రాంతాల సందర్శించి క్రమంలో ఆంధ్ర ప్రదేశ్1960లో సెప్టెంబర్ 16 నుంచి 29వ తేదీ వరకు అనగా 14 రోజులు పర్యటించారు అదే రకంగా కాబట్టి బిల్లును ఎస్టీ జాబితా పరిగణించాలని ఆయన చెప్పారు లోకూర్ కమిటీ నివేదిక 1965లో రాష్ట్రంలో ఒకే జిల్లాలోనే ఉన్న జాతి ప్రజల మధ్య వేరు కులాల లేదా తెగలుగా పరిగణించడం ప్రాంతీయ ఆంక్షలు ఆలయ కొన్ని కులాలు తెగలను కొత్త ఎస్టి ఎస్సి, బీసీల్లో చేర్చాలని కొన్ని తీసేయాలని వెలువెత్తడంతో 1965లో యూనియన్ హెూం సెక్రటరీ అయినా బి ఎన్ లోకూర్ ఐఏఎస్ కేంద్ర ప్రభుత్వం డిప్యూటీ కమిషనర్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ సెక్రెటరీ డైరెక్టర్ ఢిల్లీకి పిలిపించుకొని సంపాదింపులు చేసి రెండు నెలలు 25 రోజుల్లోనే 20వ తేదీన 1965లో నివేదిక సమర్పించిందని ఆయన తెలిపారు గిరిజన జాతి లక్షణాలు కలిగి ఉండటం ప్రత్యేకమైన సంస్కృతి కలిగి ఉండటం భౌగోళికంగా జననివాసాలకు దూరంగా నివసించడం బయట సమాజంలో కలవడానికి బయటపడే స్వభావాన్ని కలిగి ఉండటం వెనకబాటు తనం ఉండడం గమనించిన విషయాలను కులం గిరిజన తెగ, ఎస్సి, బీసీ జాబితాలో చేర్చడం తొలగించడం కోసం భారత రాజ్యాంగంలో ఎటువంటి నిర్దిష్ట విధానం పొందుపరచలేదని ఆయన చెప్పారు 1999లో కేంద్ర ప్రభుత్వం ఒక క్యాబినెట్ నిర్మాణం చేసి ఒక కులాన్ని గాని తెగను గాని ఎస్సీ ఎస్టీ జాబితాలో కొత్తగా చేర్చాలంటే రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రం దాన్ని పంపిస్తే ప్రపోసల్స్ రిజిస్టర్ అయిన జనరల్ ఆఫ్ ఇండియా నేషనల్ కమిషన్ ఫర్ ఎస్టి అంగీకారం తెలిపితే అప్పుడు పార్లమెంట్ ఆమోదంతో రాష్ట్రపతి ఉత్తర ద్వారా చట్టం చేయాలని పేర్కొన్నారు జాయింట్ పార్లమెంటరీ కమిటీ నివేదిక చందా కమిటీ 1969లో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ మొత్తం బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టాక అనేక విషయాలపై చర్చలు జరిగాయని 1991 లోకసభ కాలపర్రు చేయడంతో అర్ధాంతంగా నిలిచిపోయిందని షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగల సవరణ బిల్లు 1976లో వచ్చిందని ఆయన తెలిపారు పూర్తి వివరాలతో ఒక కరపత్రం తీసి దేశవ్యాప్తంగా పంపించడం జరుగుతుందని గిరిజన తెగల లంబాడాలు ఎరుకల యానాది కులాలను ఎస్టీ జాతులు చర్చలు జరిగిందని ఆయన తెలిపారు.గిరిజన్లో ఉన్న తారతమ్యాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు ఈ సమావేశంలో ఎరుకల సామాజిక వర్గం నేత, సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గొల్ల రమేష్ మాట్లాడుతూ ఎస్టీల విషయంలో అన్యాయం జరిగితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు ఆదివాసులకు గిరిజనుల మధ్య తారతమ్యాలు జరుగుతుందని వాటిని సవరించుకోవాలని ఆయన చెప్పారు కీర్తిశేషులు శ్రీమతి ఇందిరాగాంధీ 42వ వర్ధంతి సందర్భంగా లంబాడీలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన హక్కుల కోసం అనేక వరాలు ఇచ్చిన దేవతని లంబాడ సంఘం నేతలు శివరాజ్ రాథోడ్, రామ్ దాస్, కిషన్ సింగ్ చెప్పారు

# నవంబర్ 4 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవాలు



హైదరాబాద్, నవంబర్1:(లోకల్ గైడ్ ప్రతినిధి)దేశవ్యాపిత జర్నలిస్టుల హక్కుల ఉద్యమంలో 75 వసంతాలు పూర్తి చేసుకున్న ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కిగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) 75వ వార్షికోత్సవాలు(వజ్రోత్సవాలు) నవంబర్ 4వ తేదీ నుంచి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా జరపాలని నిర్ణయించినట్లు ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా కమిటీలు ఈ ఉత్సవాలను ఘనంగా జరపాలని వారు పిలుపునిచ్చారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన తొలి జర్నలిస్టుల యూనియన్ గా ప్రసిద్దిగాంచిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ స్థాపించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా జర్నలిస్టులకు, ఇతర మీడియా సంస్థల ఉద్యోగులకు వారు వజ్రోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంఘం చరిత్ర, సుదీర్ఘ పోరాటాలు వాటి ఫలితాలను ఈ తరం జర్నలిస్టులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. జర్నలిస్టుల హక్కులు పూర్తిగా రక్షించబడాలని కోరు కుంటూ, ఈ ప్రతిష్టాత్మకమైన సంఘం పోరాట లక్ష్యాలను, స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకుపోవాలని వారు జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. పాత్రికేయులు చురుకుగా, వ్యవస్థీకృతంగా ఉంటేనే సురక్షితమైన వాతావరణంలో జర్నలిజం వృత్తిని కొనసాగించగలరని,అందుకు సంఘటితంగా ముందుకువెళ్ళేందుకు సమిష్టి సహకారం కొనసాగించాలని కోరారు. ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవాలను అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించి జర్నలిస్టుల హక్కుల సాధనకు, సమస్యలపై జరగబోయే పోరాటాలకు పునరంకితం కావాలని వారు పిలుపునిచ్చారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎగురబోయేది -బిఆర్ఎస్ జెండానే.. కొమిరిశెట్టి సాయిబాబా



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ లో జరగనున్న ఉప ఎన్నికలలో కచ్చితంగా గెలుపొందబోయేది భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీనే అని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ధీమా వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు శనివారం షేక్‌పేట్ డివిజన్‌లో ని వివేకానంద నగర్ కాలనీలో నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్, కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాయిబాబా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత గోపినాథ్ ని శాలువాతో సత్కరించారు. ఈ ప్రచార సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ..ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇక నమ్మే పరిస్థితిలో లేరు. వాళ్లు ఇచ్చిన 420 హామీలను ప్రశ్నిస్తూ ప్రజలే వారి మంత్రులను వెనక్కి పంపిస్తున్నారు. ఈసారి ప్రజలు ఓటుతో సమాధానం చెబుతారు. అడుగడుగునా జనాలు హారతులతో బిఆర్ఎస్ అభ్యర్థిని స్వాగతం పలుకుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో తప్పకుండా ఎగురబోయేది బిఆర్ఎస్ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో మంత్రులతో కలిసి -పాల్గొన్న చందానగర్ కాంగ్రెస్ నాయకుడు మిరియాల ప్రీతం





హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార వేళ కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా రంగంలోకి దిగింది. చందానగర్ డివిజన్ కాంగ్రెస్ యువ నాయకుడు మిరియాల ప్రీతం మంత్రుల తో కలిసి ప్రజలలో చైతన్యం కలిగిస్తూ, పార్టీ అభ్యర్థికి బలమైన మద్దతు ఇస్తూ ప్రచారంలో పాల్గొన్నారు.ఎర్రగడ్డలో నిర్వహించిన గడప గడప ప్రచార కార్యక్రమంలో ఆయనతో పాటు మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, టిపిసిసి జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువత ఉత్సాహంగా పాల్గొనడంతో ప్రచారం మరింత ఉత్సాహవంతంగా సాగింది. ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి దిశలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలి. సిఎం రేవంత్ రెడ్డి స్ఫూర్తిదాయక నాయకత్వంలో ప్రతి రంగంలో అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది. ప్రజల అవసరాలు, సమస్యలు, అంచనాలను గుర్తించి వాటికి సమర్థమైన పరిష్కారం చూపడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉంది అని, అభివృద్ధి కొనసాగాలంటే ప్రతి ఓటు కాంగ్రెస్ పార్టీకి వేయాలి అని, ప్రజల ఆశీర్వాదం భవిష్యత్ లో కూడా కాంగ్రెస్ పట్ల కొనసాగాలని, ప్రజల భాగస్వామ్యం లేకుండా అభివృద్ధి అసాధ్యం అని, కాంగ్రెస్ పార్టీ పాలనలో సాధారణ పౌరుడి జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయి. ప్రతి కుటుంబానికి సంక్షేమం చేరేలా, సమానాభివృద్ధి సాధించేలా ప్రభుత్వం కృషి చేస్తోంది అని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, మహిళా సంక్షేమం వంటి రంగాలలో జరుగుతున్న మార్పులను వివరిస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే ఆ నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో కొత్త దశ ప్రారంభమవుతుందని నాయకులు తెలియజేశారు.

# ముస్లిం మహిళ వేధింపుల నుంచి కాపాడండి



హైదరాబాద్ నవంబర్ 1 : (లోకల్ గైడ్ ప్రతినిధి) 40 సంవత్సరాలుగా విక్రమ్ ఎలక్ట్రికల్స్ షాపును ట్రూప్ బజార్లో ముస్లిం ఓనర్ల ఒప్పందంతో రెండు మడిగి లలో కొనసాగిస్తున్నామని కపిల్ కుమార్ జైన్ తెలిపారు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు రాములు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో కపిల్ కుమార్ జైన్ పూర్తి వివరాలు వెల్లడించారు. రెండు మడుగీలకు 10 వేలు10 వేలు చొప్పున కిరాయి చెల్లిస్తూ వస్తున్నామని పాత ఓనర్ లో ఇటీవల చనిపోయారు ఓనర్ తాలూకా ఒక ముస్లిం మహిళ వచ్చి కిరాయికి ఉంటున్న తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తమ మడికి ముందు మూరు?నీరు తీసుకువచ్చి పోస్తున్నారని, బూతులు తిడుతూ దౌర్జనలకు ఆగత్యాలు చేస్తున్నారని ఆయన తెలిపారు తమను ఇబ్బందులకు గురిచేస్తున్న ముస్లిం మహిళ ఆగ డాలు తట్టుకోలేక హాబిడ్స్ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టామని పోలీసులు కూడా ఇంతవరకు ఎలాంటి తీసుకోలేదని ఆయన తెలిపారు ఇప్పటికైనా పోలీసులు తగు చర్యలు తీసుకొని ముస్లిం లేడి నుంచి ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని ఆయన కోరారు శుక్రవారంనాడు ఎస్సీ జాతీయ కమిషన్ మాజీ సభ్యులు రాములు కు వినతి పత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు ఈ కేసు విషయంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాములు తెలిపారు

# గీతంలో విజయవంతంగా ముగిసిన 'గస్టో-2025-26'

## -క్రీడాస్ఫూర్తి, ఐక్యతతో అద్భుతంగా ముగిసిన వార్షిక క్రీడా ఉత్సవం





హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో స్పోర్ట్స్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్, విశ్వవిద్యాలయ క్రీడా ఉత్సవం 'గస్టో-2025-26' విజయవంతంగా ముగిసింది. ఈ క్రీడా పండుగలో 60కి పైగా విశ్వవిద్యాలయాల నుంచి 120 జట్లు పాల్గొన్నాయి. క్రీడాస్ఫూర్తి, పట్టుదల, బృందకృషికి ప్రతీకగా నిలిచిన ఈ ఉత్సవంలో విజేతలకు గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, క్రీడల డిప్యూటీ డైరెక్టర్ డా.ఎం. నారాయణరావు చౌదరి ట్రోఫీలు, పతకాలు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. ప్రధాన ఫలితాలు, కబడ్డీ, విజేత సీఎంఆర్ టెక్, రెండో స్థానం గీతం, త్రోబాల్, విజేత జీఎన్ఐటీఎస్, రెండో స్థానం గీతం బ్యాడ్మింటన్ లోపురుషులు సింగిల్స్, గీతంమహిళలు డబుల్స్, గీతంటేబుల్ టెన్నిస్, పురుషులు డబుల్స్ లో బిట్స్ హైదరాబాదు, మహిళలు డబుల్స్ లో కేఎంసీఈ గస్టోను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.గస్టో-2027ను మరింత ఘనంగా నిర్వహించాలనే సంకల్పంతో ఈ వేడుక ముగిసింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయం

## -మాజీ మంత్రి కేటీఆర్, రవి యాదవ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, షేక్‌పేట్ ప్రాంతంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన రోడ్ షోకు విపరీతమైన ప్రజా స్పందన లభించింది. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరబోయిన రవి యాదవ్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోసం మరోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రోడ్ షోలో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయండి కేటీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతల సమన్వయంతో జరిగిన ఈ ర్యాలీ మొత్తం ప్రాంతాన్ని ఉత్సాహపరిచింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కె.ఎన్. రాములు, మల్లేశ్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, గడ్డ మహేష్, ఆర్. జమ్మయ్య, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా, శంకర్, సాయి నందన్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, రాంబాబు, కృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంచాయి జనభాగదారి పథకంలో నిర్లక్ష్యం సహించం

## -జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి





రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న సంచాయి జనభాగదారి పథకంలో ఆయా మండలాల అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకోవలసి వస్తుందని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో గూగుల్ మీట్ ద్వారా జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఎంపిఓలు, ఏపీవోలు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్లతో పథకం పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతి గ్రామంలో కనీసం 10 మ్యాజిక్ సోక్ కిట్స్, కమ్యూనిటీ సోక్ కిట్స్, బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని ఇప్పటికే సూచించాం. అయినప్పటికీ కొన్ని మండలాల్లో లక్ష్యాలను పూర్తి చేయకపోవడం ఆమోదయోగ్యం కాదు అని అన్నారు. రాబోయే రెండు రోజుల లోపే అన్ని గ్రామాల అంచనాలను సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో డిఆర్ డిఓ పీడీ ఎల్.శ్రీలత, అదనపు పీడీ సుభాషిని, ఎంపిఓలు, ఏపీవోలు, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ విష్ణువు పట్ల భక్తి, పాప విమోచనానికి మార్గం



## -పవిత్ర ఏకాదశి వ్రత మహిమ

శేరిలింగంపల్లి,,(లోకల్ గైడ్ ప్రతినిధి): పవిత్ర ఏకాదశి వ్రతం ఆచరించడం ద్వారా భగవంతుని అనుగ్రహం పొంది జీవన పయనం పాపరహితంగా సాగుతుందని హిందూ ధర్మశాస్త్రాలు పేర్కొన్నాయి. భక్తి, నిష్ట, నియమం కలిపిన ఏకాదశి ఉపవాసం ఆధ్యాత్మికంగా అత్యున్నత మైనదిగా భావించబడు తోంది. "ఏకాదశి యొక్క ఆరంభం" ఏకాదశి వ్రతం ప్రాచీన కాలం నుండి హిందూ సంస్కృతిలో ముఖ్యమైన స్థానాన్ని సంపాదించుకుంది. ప్రతి చంద్రమాసంలో రెండు ఏకాదశులు ఉంటాయి, శుక్ల పక్ష ఏకాదశి (చంద్రుడు పెరుగుతున్న సమయంలో), కృష్ణ పక్ష ఏకాదశి (చంద్రుడు తగ్గుతున్న సమయంలో).వీటిలో ప్రతి ఒక్కటి ప్రత్యేకమైన పేరు, ప్రాధాన్యం, ఫలితాన్ని కలిగి ఉంటుంది.పద్మ పురాణం, స్కాంద పురాణం, భవిష్యత్త పురాణం వంటి గ్రంథాలు ఏకాదశి వ్రతాన్ని దేవతలు, ఋషులు కూడా ఆచరించిన వ్రతంగా పేర్కొన్నాయి. శ్రీ మహావిష్ణువు స్వయంగా "ఏకాదశి ఉపవాసం నా ప్రీతికి కారణం అవుతుంది, దానిని ఆచరించినవారు పాపవిమోచనం పొందుతారు అని ఆశీర్వదించాడని శాస్త్రాలు చెబుతున్నాయి. "ఏకాదశి వ్రతం వెనుక ఆధ్యాత్మికత"ఏకాదశి అంటే 'పది ఇంద్రియాలను నియంత్రించి, పదకొండవది మనసును భగవంతునిపై కేంద్రీ కరించడం' అని అర్థం. ఈ రోజున భక్తుడు తన ఇంద్రియాలను నియంత్రించి, ఆహారం, కోపం, మాయ, లోభం, మోహం నుండి దూరంగా ఉండి భగవంతుని స్మరణలో నిమగ్నమవు తాడు. ఇది కేవలం ఆహార ఉపవాసం మాత్రమే కాదు, మానసిక శుద్ధి, ఆధ్యాత్మిక సాధనకు ఒక పథం. ఉప వాసం ద్వారా శరీరానికి డిటాక్సిఫికేషన్ కలుగు తుంది, మనసుకు ప్రశాంతత ఏర్పడుతుంది, ఆత్మలో భక్తి విరాజిల్లుతుంది. "వ్రత విధానం" దశమి రాత్రి తేలికపాటి ఆహారం తీసు కోవాలి. ఏకాదశి రోజున పూర్ణ ఉపవాసం లేదా పాలు, పండ్లతో నిషిద్ధాహారం చేయవచ్చు. రోజు మొత్తం శ్రీమన్నారాయణుని స్మరించుతూ, విష్ణు సహస్ర నామం లేదా గజేంద్ర మోక్షం పారాయణం చేయడం ఉత్తమం. సాయంత్రం దీపారాధన చేసి, భగవంతు నికి తులసి దళం సమర్పించాలి. ద్వాదశి రోజున వ్రత విరమణ చేసి, ఆచార ప్రకారం అన్నదానం చేయడం శ్రేయస్కరం. "ఏకాదశి ఫలప్రాప్తి" ఏకాదశి వ్రతం భగవంతుని ప్రసన్నతను పొందడానికి సులభమైన మార్గం. శాస్త్రాల ప్రకారం, "పాపాలు నశిస్తాయి" పుణ్యఫలాలు వృద్ధి చెందుతాయి. ఆరోగ్యం, ఐశ్వర్యం, మోక్షం లభిస్తాయి.కుటుంబంలో సుఖశాంతులు నెలకొంటాయి. పితృదేవతల కు పుణ్యప్రాప్తి కలుగుతుంది.సర్వశాస్త్రాలు ఏకగ్రీవంగా చెప్పినది ఏమిటంటే, "ఏకాదశి ఉపవాసం సమస్త వ్రతాలలో శ్రేష్ఠమైనది, దాని ఆచరణ ద్వారానే భగవంతుని చేరువ కావచ్చు." ' భక్తులలో భక్తి ప్రబలిస్తున్న ఏకాదశి ఆచరణ' నేటి వేగవంతమైన జీవనశైలిలో కూడా భక్తులు ఏకాదశి రోజున ఉపవాసం, పారాయణం, ధ్యానం, భజన కార్యక్రమాలతో భగవంతుని స్మరించటం విశేషం. ప్రజలలో భక్తి, నియమం పెంపొందించే ఈ పవిత్ర దినం మన సంస్కృతికి అద్దం పట్టే రోజు."సందేశం" పవిత్ర ఏకాదశి సందర్భంగా భగవంతుడు శ్రీమన్నా రాయణుడు మీ జీవితంలో సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం, పాప విమోచనం ప్రసాదించాలని ప్రార్థిస్తూ.."ఏకాదశి వ్రతం ఆచరించినవాడు భగవంతు ని అనుగ్రహంతో అన్ని లోకాలలో పూజ్యుడ వుతాడు." విష్ణు ధర్మ శాస్త్రంఏకాదశి శుభాకాంక్షలు!భక్తిపూర్వకంగా, జర్నలిస్ట్ కృష్ణ

# యువజన ఉద్యమాల సన్నద్ధం డివైఎఫ్ఐ
## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు



లోకల్ గైడ్.నాగర్ కర్నూల్ జిల్లా:రాష్ట్రవ్యాప్తంగా యువజన ఉద్యమాలకు డివైఎఫ్ఐ సిద్ధమవుతుందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు అన్నారు 45వ డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో డివైఎఫ్ఐ జెండాను జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన ఎదుర్కొంటున్న సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తూ, దేశభక్తి కలిగిన సంఘంగా, దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగిన సంఘంగా,యువజన ఉద్యమాల రథసారథిగా డివైఎఫ్ఐ ఉంది అని ఆయన అన్నారు దేశంలో యువత పెడదారి పడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీ అమలు చేయకుండా యువతను మోసం చేస్తున్నాయని, దేశంలో యువ శక్తి నిర్వీర్య%శీ% అయిపోతుందని, ఇలాంటి సందర్భంలో యువతను సక్రమమైన మార్గంలో నడిపేందుకు డివైఎఫ్ఐ నడుంబించిందని ఆయన అన్నారు. 1980 నవంబర్ 1 2 3 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలో దియాన ప్రాంతంలో ఏర్పడిన తర్వాత ఈ దేశం కోసం సంఘం కోసం అనేక మంది డివైఎఫ్ఐ నాయకులు ప్రాణాలు అర్పించారని , వారి త్యాగాలతో డివైఎఫ్ఐ ఈరోజు దేశంలో అతిపెద్ద యోజన సంఘం ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు భవిష్యత్తులో యువజన ఉద్యమాలకు సంసిద్ధం అవుతున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు ఎస్ఎఫ్ఐ పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షులు బత్తిని రాము డివైఎఫ్ఐ మాజీ నాయకులు వి శ్రీకాంత్ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కురుమయ్య సుల్తాన్ మహేష్ మణిరాజ్ నాగలక్ష్మి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులను పరామర్శించిన గద్వాల ఎమ్మెల్యే



గద్వాల, లోకల్ గైడ్:ఎర్రవల్లి మండల కేంద్రంలోని ధర్మవరం బిసి ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురైనవిషయం తెలిసిందే. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా ఆస్పత్రిలో విద్యార్థులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిన్న రాత్రి ఎర్రవల్లి మండలం ధర్మవరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు 50 మందికి పైగా అస్వస్థతకు గురి కావడం జరిగిందన్నారు. రాత్రి వైద్యులు వెంటనే స్పందించి ఆ విద్యార్థులకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా మెరుగైన వైద్య చికిత్స అందించడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరు అధైర్యపడొద్దన్నారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధి కారులు వెంటనే ఈ సంఘటనకు గల కారణాలను తెలుసుకొని వాటిని పరిష్కరించి భవిష్యత్తులో మరోసారి జరగకుండా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## వసతి గృహాలపై కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం
### - బీజేపీ జిల్లా యువ నాయకురాలు డి.కె. స్నిగ్ధ రెడ్డి.



గద్వాల, లోకల్ గైడ్ :వసతి గృహాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం కనిపిస్తుందని బీజేపీ జిల్లా యువ నాయకురాలు డి.కె. స్నిగ్ధ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం రాత్రి ఎర్రవల్లి మండలం ధర్మావరం బీసీ ప్రభుత్వ బాలుర వసతి గృహం విద్యార్థులు అస్వస్థతకు గురైయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆమె పరామర్శించారు. డికె. స్నిగ్ధ రెడ్డి ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ తో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించి ఇందుకు బాధ్యులైన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకునే విధంగా అధికారులతో మాట్లాడతానని అన్నారు. అధికారుల పర్యవేక్షణలోపం వళ్లే విద్యార్థులు ఇలా ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి ఉంటే ఇలా జరిగేది కాదని తెలిపారు. మెనూ ప్రకారం అందించాల్సిన భోజనాన్ని ఇలా ఇష్టం వచ్చినట్లు వండి వడ్డిస్తే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పర్యవేక్షణ నిర్వహించి విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామాంజ నేయులు, జిల్లా బిజెవైమ్ అధ్యక్షులు మీర్జా పురం వెంకటేశ్వర రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, బిజెపి సీనియర్ నాయకులు మోహన్, గాంజ సాయి, సతీష్, రాజు తదితరులు ఉన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి
### నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం నిర్విరామంగా చేస్తున్న ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లో శనివారం ప్రచారం చేశారు ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి . మాట్లాడుతూఆయన అన్నారు నియోజకవర్గంలోని కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన అన్నారు రాష్ట్ర మొత్తం ఈ ఉప ఎన్నిక పైననే దృష్టిసారించిందని జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన అన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే తో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన నాయకులు, మైనారిటీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం నియోజకవర్గ



ప్రజలందరూ కూడా నవంబర్ 11న జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు...ప్రచార కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు,ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ సభ్యులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఫుడ్ పాయిజన్ విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు

### - జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :ఇటిక్యాల మండలం ధర్మవరం బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంలో శుక్రవారం రాత్రి భోజనం చేసి అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించినట్లు, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను శనివారం ఉదయం కలెక్టర్ పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలువురు విద్యార్థులతో మాట్లాడి, చికిత్స అనంతరం వసతి గృహానికి వెళ్లవచ్చు అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడం జరుగుతుందని వారి తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. వసతి గృహంలో మొత్తం 140 మంది విద్యార్థులకు గాను శుక్రవారం 110 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. రాత్రి క్యాబేజీ, క్యాలీఫ్లవర్ మొదటిసారి కలిపి వండడంతో ఈ ఆహారం పడని 54 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు చెప్పారు. విషయం తెలిసిన వెంటనే అంబులెన్సును పంపించి విద్యార్థులను గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించినట్లు పేర్కొన్నారు. తమ అధికార యంత్రాంగం రాత్రంతా ఆసుపత్రిలోనే ఉండి ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించినట్లు తెలిపారు. తాను కూడా ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించినట్లు చెప్పారు. చికిత్స అనంతరం 32 మంది విద్యార్థులు బాగుండడంతో ఉదయం వారిని డిశ్చార్జి చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన 22 మంది విద్యార్థులను కూడా వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి మధ్యాహ్నం వరకు డిశ్చార్జి చేయడం జరుగుతుందన్నారు. ఫుడ్ పాయిజన్ కు బాయిలర్ ఎగ్ కూడా కారణమని ఆరోపణలు వస్తుండడంతో శాంపిల్స్ ఉంటే ఫుడ్ ఇన్స్పెక్టర్ కు పంపించి పరీక్షలు చేయిస్తామన్నారు. ఈ సంఘటనపై సమగ్రంగా విచారణ జరిపించి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలితే బాధ్యులైన వారిని సస్పెండ్ చేస్తామన్నారు. నెల క్రితం తాను ఈ వసతి గృహాన్ని సందర్శించానని, వారానికి కనీసం మూడు విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ సమస్యలు ఉంటే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఆయా వసతి గృహాల్లో ఇప్పటికే ఫుడ్ కమిటీలను ఏర్పాటు చేసి అందులోని సభ్యులు వండిన భోజనం తిన్నాకే, మిగతా విద్యార్థులకు వడ్డించడం జరుగు తుందన్నారు. కూరగాయలు, సరకుల నాణ్యతను ఫుడ్ కమిటీ సభ్యులు తనిఖీ చేస్తారని, నాణ్యత లేనివి సరఫరా చేసే గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని వసతి గృహాలకు ప్రత్యేక అధికారులను నియమించామని, స్థానిక తహసిల్దార్లు సైతం నెలలో రెండు రోజులు సంబంధిత వసతి గృహాలను సందర్శిస్తారన్నారు. ఇకనుంచి వారానికోసారి సందర్శించేలా ఆదేశాలు జారీ చేస్తామని, అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ఇందిర, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్ తదితరులున్నారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నప్రసాదం - ఆలయ కమిటీ

ప్రతిరోజు మధ్యాహ్నం ప్రతి స్వామికి అన్నప్రసాదం (బిక్ష)



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో మాల స్వీకరణ చేస్తున్న ప్రతి స్వామికి దేవాలయ కమిటీ నుండి ఈరోజు నుంచి జనవరి మాసం వరకు నిత్యం అన్న ప్రసాదం బిక్ష అందుబాటులో ఉంటుందనిఆలయ కమిటీ తెలిపారు, ఈ సందర్భంగా అధ్యక్షులు పసుపుల సుందర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఆలయ కమిటీ నుండి ఈ అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఈ అన్నప్రసాద కార్యక్రమానికి తోడ్పడుతున్న దాతలకు అయ్యప్ప ఆశీస్సులు ఉండాలని, అలాగే మరింత మంది దాతలు ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

## హాలో మాల చలో ఢిల్లీ లిరాజ్యాంగ హక్కుల సాధన



హైదరాబాద్ నవంబర్ 1 :( లోకల్ గైడ్ ప్రతినిధి )కరవ త్రిక ఆవిష్కరణ చేసినలిజాతీయ మాల మహానాడు కార్యదర్శి ఆశోద భాస్కర్ జనగామ జిల్లా కొడకండ్ల మండలం కేంద్రంలో మాల కమ్యూనిటీ హాల్లో మాల మహానాడు కొడకండ్ల మండల అధ్యక్షులు జవ్వాజి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జాతీయ మాల మహానాడు కార్యదర్శి యశోద భాస్కర్ పాల్గొని...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ........రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మతోన్మాద సంస్థల మనువాద, ఎజెండాకు జెండాగా పనిచేస్తున్న కేంద్ర పాలకులు తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకోవాలని లక్ష్యంతో భారత రాజ్యాంగం పై వివిధ రూపాల్లో దాడి చేస్తున్నారు మనోధర్మ పాలన ద్వారా అసన్మాత.వివక్షత. హింస. దోపిడి. పీడన. అనచీవేతలను పునరుద్ధించాలంటే సమానతను చాటే రాజ్యాంగాన్ని సనాతనం పేరుతో మార్చాలని కుట్రలకు పాల్పడుతున్నారని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై సనాతనం పేరుతో లాయర్ షో విసిరేయాలని ప్రయత్నించాడు, ఈ ఘటన మరువక ముందే హర్యానా ఐపీఎస్ ఆఫీసర్ పురన్ ను కులం పేరుతో వేధించి తన మరణానికి కారణమైనారు, అలాంటి వారిని శిక్షించాలని అన్నారు. జ్ఞాన యుద్ధంలో రాజకీయాలను గెలవలేని మనువాదుల కోరల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని, జాతీయస్థాయిలో మాల, మహర్, అనుబంధ కులాల సర్వోముఖ అభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జీవో నెంబర్ 99 జీవో నెంబర్ 20 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పురస్ సమీక్షించాలి ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలి ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 15 నుండి 20 శాతానికి పెంచాలి దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి బ్యాగరి కాటికాపర్లకు జాతీయస్థాయిలో తగిన గుర్తింపుతో పాటు కేంద్ర ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి ఎనమాల రాకేష్ జక్కుల ప్రభాకర్,కురిమిళ్ళ సంజీవరావు, రాంపల్లి శ్రీనివాస్,ఎషమల్ల దేవయ్య, జవ్వాజి జ్ఞానానందం, గాజుల రాములు,జవ్వాజి ప్రేమ్ సాగర్, జవ్వాజి దేవదానం,బత్తుల వెంకన్న,జవ్వాజి శ్రావణ్,కట్ట నరసింహ గొల్లపెల్లి రవీందర్, సునీల్, ప్రకాశ్, సుధాకర్, గొల్లపెల్లి దేవేందర్ ,నూనె ప్రవిణ్,బూర్గుల సోమయ్య, పులి సుధాకర్, జక్కుల దయాకర్. మొకిరాల వెంకన్న, గంట భాస్కర్, ఏషమల్ల సోమయ్య,తదితరులు పాల్గొన్నారు

## సైబరాబాద్ మహిళా, శిశు భద్రతా విభాగం వారాంత నివేదిక

### -అవగాహన సదస్సులతో పాటు పలు కేసులు నమోదు

### -డిసిపి కె.సృజన మహిళ, శిశు భద్రత విభాగం




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ మహిళా, శిశు భద్రతా విభాగానికి చెందిన యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్ టియు), షీ టీమ్స్ ప్రత్యేక దాడులు, అవగాహన సదస్సులు నిర్వహించాయి. ఏహెచ్ టియు ప్రత్యేక దాడులలో తొమ్మిది మంది ట్రాన్స్‌జెండర్లను అదుపులోకి తీసుకుని, ముగ్గురి బాధితులను రక్షించగా, రెండు పీటా కేసులలో ఐదు గురి నిందితులను అరెస్ట్ చేశారు. షీ టీమ్స్ 142 డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి, 76 మందిని అసభ్య ప్రవర్తనలో పట్టుకున్నారు. వీరిలో 51 కేసులు నమోదు చేయగా, మిగిలినవారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అలాగే 17 ఫిర్యాదులు మహిళల నుండి స్వీకరించాయి. కుటుంబ విభేదాల పరిష్కారంలో భాగంగా, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు, సిడిఈడబ్ల్యూ సెంటర్లలో 29 కుటుంబాలను మళ్లీ కలిపారు. అవగాహన కార్యక్రమాల కింద ఏహెచ్ టియు, షి టీమ్స్ వివిధ ప్రదేశాలలో 223 మందికి మానవ అక్రమ రవాణా, చిన్నపిల్లల వివాహాలు, ఈవ్‌టీజింగ్, సైబర్ మోసాలు, సోషల్ మీడియా వేధింపులు, మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

## కార్తీకమాస ఏకాదశి సందర్భంగా లక్ష పుష్పార్చన

### -దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట కార్తీకమాస ఏకాదశి సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారికి శనివారం భక్తి భావంతో లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించాము. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు ఈవో శశిధర్, ఆలయ అర్చకులు ప్రహ్లాద్, ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది అందరూ విశేషంగా సహకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. వచ్చే బుధవారం కార్తీక పౌర్ణమి దీపోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించనున్నాము. భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందగలరని కోరుతున్నాము. సుధాకర్ యాదవ్ చైర్మన్, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం, బీరంగూడ

## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో

### -పాల్గొన్న గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ (ప్రతినిధి): అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ కాలనీలో బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు తులసి రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అమీన్ పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు మల్లేష్, కొల్లూరు చంద్రకళ గోపాల్, సీనియర్ నాయకులు తల్లారి రాములు, నల్ల రవీందర్ రెడ్డి, కొల్లూరు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## వంగూరి వాచకం- నవరత్నాలు

1. భవనమెంత బ్రహ్మాండంగా ఉన్నా
మురికి చేతులేగా నిర్మించింది
పువ్వులెంత పరిమళం వెదజల్లినా కుళ్ళిన
ఎరువేగా పెంచింది.

2.చింత వదిలితేనే
తొలిగేను భ్రాంతి
కొంత వదిలితేనే
కలిగేను మనశ్శాంతి.

3.తలెత్తి సొగసు
పంచేది కలువ
తలదింపి విలువ
పెంచేది శాలువా.

4.తీరాలు రెండు లేని
నది కలదా ఇలలోన
జయాపజయాలు లేని
విధి సఖ్యమా విధాత్రకైనా.

5.నల్లధనం అంటే
నచ్చని వారెందరో
నల్ల"ధనం" అంటే
మెచ్చువారెందరో.

6. మాటల ఆకర్షణకు పడిపోతే
ఖాతా అయ్యేను ఖాళీ
అగ్నికి ఆకర్షితమై వేడికి మాడి
మిడత అవ్వదా బలి.

7.చేసిన దోషము
చెరిపేయతరమా
మంట ఆరినా
మసి అంటదా.

8. బరువు మోత పరువుకు
కరువా మోతెబరులు
తనువు బరువంతా తమపై
మోయవా కాళ్లు.

9.కార్తీక పున్నమి రేయి
కనువిందు చేయునోయి
జనులందరి మామ
అందాల చందమామ.



వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్

# అమరవీరుల త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి .

## సీపీఐ (యం-యల్ ) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.(లోకల్ గైడ్)విప్లవోద్యమంలో అనేకమంది మెరికల్లాంటి విప్లవ యోధులు, విప్లవ కార్యకర్తలు నవంబర్ మాసంలోనే అమరులయ్యారని, వారందించిన పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శం అని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నల్లగొండ జిల్లా కార్యదర్శి సాగర్ అన్నారు.భారత విప్లవోద్యమంలో



పీడిత ప్రజలకోసం పోరాడి అమరులైన విప్లవ వీరుల సంస్మరణ సభలను నవంబర్ 1 నుండి 9 వరకు జరపాలని న్యూడెమోక్రసీ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా కట్టంగూర్ మండలం ఈదులూరు గ్రామంలో కామ్రేడ్ బూరుగు అంజయ్య విజ్ఞాన కేంద్రం వద్ద సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అరుణ పతాకం ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా సీపీఐ ఎం-ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ..మార్క్సిజం-లెనినిజం- మావో ఆలోచన విధానం వెలుగులో పిడిత ప్రజల విముక్తి కొరకు భారత విప్లవోద్యమ నిర్మాణ క్రమంలో కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి, చారు మంజుందర్, సత్యనారాయణ సింగ్, దేవులపల్లి వెంకటేశ్వర్ రావు, తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, బత్తుల వెంకటేశ్వర్ రావు, చాగంటి, పొట్ల రామనర్సయ్య,జేసీఎస్, శ్రీపాద, మారోజు, రంగవల్లి, మధుసూదన్, విక్రమ్, ధర్మన్న, ఎల్లన్న, దొరన్న, బాటన్న,రవన్న, లింగన్న లాంటి అనేకమంది అమరులయ్యారని అన్నారు.నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నక్సల్బరీ, శ్రీకాకుళం,గోదారిలోయ ప్రతిఘటన పోరాటాలకు వారధిగా, నాయకులుగా అన్నిరకాల అండదండలందించి విప్లవాల ఖిల్లాగా పేరుగాంచిన నల్లగొండ జిల్లాలో కామ్రేడ్ యానాల మల్లారెడ్డి, చంద్రారెడ్డి, వక్కవంతుల సూర్యం, మొదలు పలస బిక్షం, బూరుగు అంజన్న, జన్ను సార్, గడ్డం అమృతరెడ్డి, పిడమర్తి వెంకన్న, యానాల వీరారెడ్డి, కాకి లక్ష్మారెడ్డి, అలుగుబెల్లి, నల్లా జగదీశ్, వీసాల గోవింద్, ఏనుగుల మోహన్ లతో పాటు ఊరూరా డజండ్ల కొద్ది అమరులయ్యారని అన్నారు. వీరంతా తమకోసం కాకుండా పేద ప్రజల కోసం పోరాడినారని, దోపిడీ, పీడన, అసమానతలు రద్దుకావాలని కోరుకున్నారని, హిమాలయ ఔన్నత్యాన్ని కప్పుకొని త్యాగాల సాళ్ళలో వేడి నేత్తురునూ చిందించారని, సామ్యవాదా పూదొటలో పరిమళాలు వెదజల్లిన వాళ్ళని. మృత్యువంటే క్రూరమైనదని తెలిసి కూడా పోరాటంలోకి ఉరికి విప్లవ చైతన్యాన్ని ప్రదర్శించినవారని అన్నారు. సారా వ్యతిరేక పోరాటం, జీతగాండ్ల సమ్మె, కూలీ రెట్ల పెంపుకోసం ప్రజలను పోరాటాలవైపు కార్యోన్ముకులను చేసినవాళ్లని, భూస్వాములకు, దొరలకు, దోపిడీ దారుల ఆగడాలకు చరమగీతం పాడినోళ్లని తెలిపారు. దేశంలో కొనసాగుతున్న అర్ద వలస-అర్ద భూస్వామ్య దోపిడీ వ్యవస్థను కూకటి వేళ్ళతో సహ కూల్చివేయకుండా ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిస్కారం కావని భావించి ప్రజా విముక్తి కై పోరాడిన అమరవీరులని వారు అందించిన విప్లవ స్ఫూర్తితో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, యువత ఉద్యమాల వైపు ఆలోచించాలని అన్నారు.ఈకార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బూరుగు సత్తయ్య, గంగనబోయిన వీరాంజనేయులు, యస్, కె జాయిదా, చింతల అంజయ్య, దండేంపల్లి లింగయ్య, జయ ప్రకాష్, గడ్డపాటీ పాపయ్య, సూరరం ముత్తయ్య, గడ్డపాటి వెంకయ్య, ముంత సత్తయ్య, బూరుగు లక్ష్మమ్మ, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

# మొంథా తుఫాన్ ప్రభావంతో నల్లగొండ జిల్లాలోని 10 మండల పరిధిలో కొంత మేరకు తడిసినట్టు వంటి వరి ధాన్యం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయడం జరిగింది.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).మొంథా తుఫాన్ ప్రభావంతో నల్లగొండ జిల్లాలోని పది మండలాల పరిధిలో కొంతమేరకు తడిసినటువంటి వరి ధాన్యం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ... 4,600 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం తడిసినట్లు ... 2,653 మెట్రిక్ టన్నుల ...

# చదువుకున్న యువత, విద్యార్థులకు వివిధ కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి.

కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సెట్విన్ ఆధ్వర్యంలో చదువుకున్న యువత, విద్యార్థులకు వివిధ కోర్సులలో శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ...

# 29,30 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభలు

## 29న కార్మిక ప్రదర్శన.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్). సిఐటియు నల్లగొండ జిల్లా 13వ మహాసభలు ఈనెల 29 30 తేదీలలో నల్లగొండ పట్టణంలో నిర్వహిస్తున్నట్లుసిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం తెలిపారు. ... 2025 నవంబర్ 29,30 తేదీలలో ... 1970 లో సిఐటియు ఏర్పడినప్పటి నుండి ... 2020 ... 29 ... 73 ...

# "లీ ఫార్మా లిమిటెడ్ బాధితులకు బొల్లారం బీజేపీ అధ్యక్షుడి అండ

22 లక్షల ఆర్థిక సహాయం, ఇద్దరికి ఉద్యోగాలు



భాజిపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మెదక్ జిల్లా భాజిపల్లిలోని లీ ఫార్మా లిమిటెడ్ కంపెనీలో ... రూ. 22,00,000 ... 2025 అక్టోబర్ 30 న ...

# చండూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం.

నల్లగొండ డిసిసిబి డైరెక్టర్, చండూర్

టైప్ సేవా సహకార సంఘం అధ్యక్షులు కోడి సుష్మ వెంకన్న.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).చండూరు మండల రైతు సేవా సహకార సంఘం ... ధర (గ్రేడ్ - ఏ కు 2389/- మరియు గ్రేడ్ - బి కు 2369/- రూపాయలు ... 17% ...



# జిల్లాలో శిశు విక్రయాలు, బాల్యవివాహాలు, బాలికలపై లైంగిక దాడులు వంటివి జరగకుండా కట్టుదిట్ట మైన చర్యలు తీసుకోవాలి.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్) ఆదివిధంగా ... జిల్లాలో శిశువిక్రయాలు, బాల్య వివాహాలు, బాలికల పై లైంగిక దాడుల వంటివి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ...

# నిర్ణీత నమూనాలో తుఫాన్ నష్ట అంచనా నివేదిక సమర్పించాలి.... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

నవంబర్ 6 నాటికి పంట నష్టం అంచనాలను తయారు చేయాలి



ఖమ్మం : లోకల్ గైడ్:నిర్ణీత నమూనాలో తుఫాన్ నష్టం అంచనా నివేదిక సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఆదేశించారు. ...

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో బండి ప్రభాకర్..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ... బండి ప్రభాకర్ ...

## చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గం చూపించాలి......

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీలో రోడ్డు వెడల్పు పేరుతో స్థానిక చిరు వ్యాపారుల పొట్టకొట్ట వద్దని,ఇదే క్రమంలో వారి దుకాణాలను బలవంతంగా నిబంధనలకు వ్యతిరేకంగా కూల్చవద్దని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు.స్థానిక వ్యాపారులతో కలిసి శనివారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కు వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మున్సిపల్ అధికారులు దౌర్జన్యం చేస్తు చిరు వ్యాపారుల ఆస్తులు ధ్వంసం చేయడం సరికాదని అన్నారు.వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎంఎల్ఏ గడ్డం వినోద్ ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు.ఆయనను రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్ కుమార్,కలాలి కృష్ణ,మాజీ కౌన్సిలర్ సత్తయ్య,వ్యాపారులు కిషన్,రామన్న తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 30వరకు 30పోలీస్ యాక్ట్ అమలు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా 30పోలీస్ యాక్ట్ అమలు ఉందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు,సభలు,ర్యాలీలు నిషేధం అని ఆయన తెలిపారు.ఈనెల1నుండి నవంబర్ 30వరకు జిల్లా వ్యాప్తంగా 30పోలీస్ యాక్ట్ నిబంధనలు వర్తిస్తాయని,ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా,ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి నవంబర్ 30వరకు జిల్లా అంతటా 30పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని తెలిపారు.30పోలీస్ యాక్ట్1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి,ఎస్పీ లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,బహిరంగ సభలు,ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు.నిషేధిత ఆయుధాలు,దురుద్దేశంతో నేరాలకు ఉసి కొలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు.ప్రజా జనజీవనానికి ఇబ్బంది,చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు,జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు.చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు.నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరు పాటించాలన్నారు.ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు.

## క్షేత్రస్థాయి పరిస్థితి ప్రతిబింబించేలా తుఫాన్ నష్టం నివేదిక.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




ఖమ్మం : లోకల్ గైడ్:క్షేత్రస్థాయి పరిస్థితి ప్రతిబింబించేలా తుఫాన్ నష్టం నివేదిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మొంథా తుఫాన్ నష్టం నివేదిక తయారీపై సంబంధిత అధికారులతో శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా తుఫాన్ నష్టం అంచనా నివేదికలను తయారు చేయాలని, ఎక్కడ కూడా ఒక ఫిగర్ తప్పు ఉండటానికి వీలు లేదని సంబంధిత అధికారులను ఆదేశించారు. లితుఫాన్ వల్ల నష్టం జరిగిన ప్రతి ఒక్కరికి పరిహారం ప్రభుత్వం నుంచి అందేలా చూడాలని అన్నారు. నష్టం అంచనా తయారీలలో ఎటువంటి అక్రమాలకు పాల్పడటానికి వీలు లేదని, పూర్తి పారదర్శకంగా రూపొందించాలని, వీటిని క్రాస్ చెక్ చేయడం జరుగుతుందని తప్పుడు నివేదికలు ఎక్కడైనా తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ

## పకృతి కోపం ఒకవైపు ప్రభుత్వ చేతగానితనం ఒకవైపు తుఫాన్ వల్ల పంటలు నష్టపోయి రైతులు పుట్టెడు దుఃఖంలో విలువలడుతున్నారు.

మాజీ మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి.

నల్గొండ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)పకృతి కోపం ఒకవైపు, ప్రభుత్వం చేతగానీ తనం ఒకవైపు,



తుఫాన్ వల్ల పంటలు నష్టపోయి రైతులు పుట్టెడు దుఃఖంలో విలువల లాడుతున్నారని మాజీ మంత్రి సూర్యపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.శనివారంనల్గొండ లోని ఆర్జాలభావి పి ఎ సి ఎస్ కొనుగోలు కేంద్రం వద్ద తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, మాజీ మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి.మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి లు రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులుజగదీష్ రెడ్డి మాట్లాడుతూజిల్లాలో ఎక్కడ చూసినా హృదయవిధారక దృశ్యాలే కనిపిస్తున్నాయి.. పంటలు నష్టపోయి పుట్టెడు దుఃఖం లో విలవిలలాడుతున్నారు రైతులు..ప్రభుత్వం చేతకాని తనం ఓ వైపు, ప్రకృతి ప్రకోపం ఓ వైపు అన్నదాతలు బలైయ్యారు.జిల్లా మంత్రులు కమిషన్లు, సంపదన మీదనే దృష్టి సారించారు. విదేశీ టూర్ల ల్లో జల్సాలు చేస్తున్నారు. దోచుకోవడం మీదనే వారి దృష్టి అంతా..రైస్ మిల్లర్ల వద్ద కోట్ల రూపాయలు లంచాలు మింగి వారికి సాగిలపడ్డారు మంత్రులు అను విమర్శించారు..ఫలితంగా మిల్లర్లు రైతులను పిక్కు తింటున్నారు, ఎక్కడ చూసినా మొలకలు వచ్చిన డాన్యం కనబడుతుంది, పత్తి రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది అన్నారు. కేసీఆర్ సర్ సీఎం గా వున్నప్పుడు నిబంధనలు అన్ని పక్కన పెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని పత్తిని మొతం కొన్నాము. మరి ఇప్పుడెమో ప్రభుత్వం రైతులను ఎడిపిస్తున్నది అన్నారు. యూరియా కొరతతో కొన్ని రోజులు ఏడిపించింది.. ఇప్పుడు ధాన్యం కొనక ఎడిపిస్తున్నది... తుఫాన్ తో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం వెంటనే అందించాలి.... తడిసిన ధాన్యాన్ని కూడా షరతులు లేకుండా కొనాలి.. లేకుంటే బి ఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వం నీ నిలదీస్తం... రైతులు కూడా బయటికి వచ్చి మంత్రులను , ఎమ్మెల్యేలను లను వెంటపడి నిలదీయాలి.. ఎక్కడికక్కడ ప్రశ్నించాలి.. తిరుగుబాటు చేస్తేనే న్యాయం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున రెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, మాజీ జెడ్పిటిసిలు తండు సైదులు గౌడ్ తుమ్మల లింగస్వామి మాజీ ఎంపీపీ బొజ్జ వెంకన్న, మాజీ కౌన్సిలర్ లు, రావుల శ్రీనివాసరెడ్డి, మారగొని గణేష్, పెరిక యాదయ్య, రామ్ రెడ్డి, బీపంగి కిరణ్, రాపోలు వెంకటేశ్వర్లు, కొమ్ముగిరి, తదితరులు వెంట ఉన్నారు



## మియాపూర్‌లో అక్రమ నిర్మాణంపై హైడ్రా సత్వర చర్యలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ పరిధిలో ప్రభుత్వ (హెచ్ఎండిఏ) భూమిలో అక్రమంగా నిర్మించిన ఐదు అంతస్తుల భవనాన్ని హైడ్రా అధికారులు శనివారం కూల్చివేశారు. వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి, అమీన్ పూర్ సర్వే నంబర్లు 337, 338ల పక్కనే ఉన్న మియాపూర్ సర్వే నంబర్ 101లోని ప్రభుత్వ భూమిలోకి చొరబడి భాను కన్ స్ట్రక్షన్ యజమానులు 473 గజాల భూమిని ఆక్రమించి, 873 గజాల మేర భవనం నిర్మాణం చేపట్టినట్లు గుర్తించారు. అధికారుల దర్యాప్తులో ఫేక్ ఎల్ఆర్ఎస్ పత్రాలు, నకిలీ డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించినట్లు బయటపడింది. అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ లో ఇప్పటికే కేసు నమోదు చేయబడింది. స్థానిక రెవెన్యూ, హెచ్ఎండిఏ మున్సిపాలిటీ అధికారులతో కలిసి హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వ భూమిలోకి చొరబడి నిర్మించిన భాగాన్ని తొలగించింది. ప్రభుత్వ భూముల రక్షణలో హైడ్రా చర్యలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

## ఈ నేల 15 నవంబర్ శనివారం రోజున ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమం

ప్రధానన్యాయమూర్తులు

వి.బి. నిర్మలా గీతాంబ, డాక్టర్ కె. పట్టాభిరామారావు




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ, డాక్టర్ కె.పట్టాభిరామారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తులు మాట్లాడుతూ "రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుసరించి తేదీ: 15 నవంబర్ 2025 శనివారం రోజున ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమం మన వరంగల్, హనుమకొండ, జిల్లాల కోర్టు నర్సంపేట, పర్కాల కోర్టులలో నిర్వహించబడుతుంది అని తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ లో ఉన్న క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్, వివాహ సంబంధిత కేసులు, మోటార్ ప్రమాద క్లెయిములు, చెక్ బౌన్స్ కేసులు, చిన్న చిన్న వివాదాల పరిష్కారములు పరిష్కరించుకోవచ్చని తెలిపారు . ఈ ప్రత్యేక లోక్ అదాలత్ కక్షిదారులు ఇబ్బందికి గురికాకుండా, రాజీమార్గం ద్వారా తమ సమస్యలను పరిష్కరించే విధంగా వెసులుబాటు కల్పిస్తున్నాము అన్నారు.ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం త్వరితంగా, ఇరుపక్షాల అంగీకారంతో రాజీ కుదిర్చేలా ఉంటుందని వారు తెలిపారు.పరిష్కారానికి వస్తున్న కక్షిదారులకు న్యాయప్రక్రియలో అధిక భారం లేకుండా ఉంటుందన్నారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో పోలీస్ శాఖ ప్రతినిధులు, న్యాయవాదులు, కక్షిదారులు ఈ లోక్ అదాలత్‌లో సమన్వయంగా సహకరిస్తారని, కేసుల పరిష్కారానికి పూర్తిగా సహకరించాలి అని కోరారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ను విజయవంతంగా నిర్వహించడంలో మీడియా మిత్రులు భాగస్వాములు కావాలని కోరుతున్నాము అన్నారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ సమాజానికి, న్యాయవ్యవస్థకు మంచిదని మేము నమ్ముతున్నాము అని వారు తెలిపారు. మన ప్రత్యేక లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో మోంతా తుఫాను వల్ల నష్టపోయిన వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రజలకు చేయూతగా హెల్ప్ డెస్క్ ను న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో సోమవారం రోజున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, వరంగల్, హనుమకొండ వారు తెలిపారు.

## నేడే బజరంగ్దళ్ రాష్ట్ర అధ్యక్షులు శివరామకృష్ణ రాక రుద్ర మైసమ్మ ఆలయాన్ని రక్షించుకుందాం ఎన్కతల గ్రామ ప్రజల భక్తులకు అండగా నిలుద్దాం



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా:మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు కోసము ప్రభుత్వము రైతుల భూములను స్వాధీనం చేసుకుని అక్కడ రోడ్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టింది. ఆమైసమ్మ ప్రాంతంలోని మాదిగోని గుట్టగా ప్రసిద్ధి చెందిన గుట్ట పైన ఉన్న రుద్ర మైసమ్మ ఆలయమును గత మూడు వందల సంవత్సరాల నుండి రైతులందరూ పంటలు వేసే ముందు పంట పండిన తర్వాత అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటూ అమ్మవారి అనుగ్రహం పైన భక్తి విశ్వాసాలని కలిగి ఆలయంలో పూజలు చేస్తూ వస్తున్నారు. అయితే ఇండస్ట్రియల్ కార్పొరేషన్ అధికారులు నూతనంగా ఏర్పాటు చేస్తున్న రోడ్డు నిర్మాణం సంబంధించిన డ్రాయింగ్స్ ను వేసేటప్పుడు అక్కడ ఆలయం ఉందని తెలిసి కూడా సరిగ్గా ఆలయం మీదుగా రోడ్డును నిర్మించే ప్రయత్నం చేస్తున్నారు. రోడ్డు పక్కకు వేసే అవకాశం ఉన్నా కూడా ఇలా చేయడం శోచనీయం. ఇది హిందువులను టార్గెట్ చేసి ఆలయ ఆనవాలు లేకుండా చేస్తున్న పనిగా అర్థమవుతుంది. ఇండస్ట్రియల్ పార్కుకు భూమిని స్వాధీనం చేసేటప్పుడు రైతులందరూ అడ్డుపడి తమకు ఆలయానికి ఐదు ఎకరాల పొలం కేటాయించాలని డిమాండ్ చేస్తే ఆ సమావేశానికి వచ్చిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు మరియు రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ ఆలయానికి భూమి కేటాయిస్తాము అని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు ఆలయానికి భూమి కేటాయించలేదు. అంతేకాకుండా ఉన్న ఆలయంను జెసిబిలతో తొలగించి వేసి అక్కడ రోడ్డు వేయాలని రెండు రోజుల కింద జెసిబిలను మోహరించడం జరిగింది. ఆ విషయం తెలిసి మాదిగ గుట్ట పైన పూజలు చేసే ఎన్కతల గ్రామ భక్తులు మరియు వివిధ బీసీ వర్గాలు మరియు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి జెసిబిలను అడ్డుకోవడం జరిగింది. ఇండస్ట్రియల్ పార్క్ లో వేసే రోడ్డు డ్రాయింగ్స్ ను మార్చి ఆలయం దెబ్బతినకుండా చూడాలని రైతులందరూ పోలీసులకు మరియు అధికారులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా తమకు ఇచ్చిన హామీ ప్రకారము మంత్రి శ్రీధర్ బాబు మరియు శాసనసభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ చొరవ తీసుకొని అమ్మవారి కి ఘనంగా ఆలయం నిర్మించే విధంగా 11 ఎకరాల్లో ఎకరాలు స్థలంను కేటాయించే విధంగా, ముందు ముందు ఇండస్ట్రియల్ పార్కులో పనిచేసే కార్మికులకు ఉద్యోగస్తులకు అందరికీ కూడా ఆలయం అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామస్తులు గత రెండు సంవత్సరాలుగా చేస్తున్న ఈ పోరాటానికి రాష్ట్రంలోని సాధువులు గురువులు మత పెద్దలు హిందూ సంఘాలు మరియు హిందూ భక్తులందరూ ఈ ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి గ్రామస్తులకు అండగా నిలిచి దళిత సామాజిక వర్గము ముందుండి పోరాడుతున్న ఈ ఉద్యమానికి చేయూతనివ్వవలసిందిగా ఎన్కతల గ్రామస్తులందరూ కోరుచున్నారు.

## రెహమత్ నగర్‌లో నవీన్ యాదవ్ గెలుపు కోసం బీసీ ఐక్యవేదిక మద్దతు

-ఇంటింటికి ప్రచారం నిర్వహించిన

కార్పొరేటర్ పుష్ప నగేష్, భేరి రామచంద్ర యాదవ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని రెహమత్ నగర్ డివిజన్‌లో జరుగుతున్న ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు కలసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్ప నగేష్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, బీసీ సంఘాల నాయకులు అందెల కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. ఓటు నోటుకు పడితే మోసం కానీ ఓటు మంచి నాయకుడికి పడితే న్యాయం జరుగుతుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి న్యాయం జరగాలంటే నవీన్ యాదవ్ ని గెలిపించాలి అని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందెల కుమార్ యాదవ్, సినిమా అసోసియేషన్ ఆర్టిస్ట్ లక్ష్మీనారాయణ యాదవ్, యాదవ్ సంఘం రాజేష్ యాదవ్, ముదిరాజ్ సంఘం గణేష్, గౌడ సంఘం కృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం అశోక్, రజక సంఘం రాము, మేదరి సంఘం వెంకటేష్ తదితరులు పాల్గొని నవీన్ యాదవ్ కి మద్దతు తెలిపారు.

## నవంబర్ 15న స్పెషల్ లోక్ అథాలత్ నిర్వహణ.... జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత

కేసులు రాజీ చేసుకోవాలనుకుంటే న్యాయ సేవాధికార సంస్థ సంప్రదించాలి

3 సంవత్సరాల లోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు రాజీ చేయవచ్చు

స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహణ పై పత్రికా సమావేశం నిర్వహించిన జిల్లా జడ్జి



పెద్దపల్లి, నవంబర్-01:-(లోకల్ గైడ్)నవంబర్ 15న స్పెషల్ లోక్ అథాలత్ నిర్వహిస్తున్నామని , రాజీ చేసుకోవాలనుకునే వారు దీనిని వినియోగించుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. రంగంపల్లి లోని జిల్లా కోర్టులో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహణ పై జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణి తో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత మాట్లాడుతూ, లీగల్ సర్వీస్ అథారిటీ తరపున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్ ,సివిల్ కేసులకు లోక అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు.ఇంటి గోడవలు, భూమి తగాదాలు యాక్సిడెంట్ , భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. 3 సంవత్సరాలలోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు కూడా లోక్ అథాలత్ లో రాజీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. లోక్ అథాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న నంది మేడారం సుల్తానాబాద్, పెద్దపల్లి, మంథని, రామగుండం కోర్టులలో స్పెషల్ లోక్ అథాలత్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకుని చిన్నచిన్న కేసులు రాజీ చేసుకోవాలని ఆమె కోరారు. లోక్ అథాలత్ లో మాత్రమే కాకుండా కోర్టు సమయాలలో కూడా న్యాయ సేవాధికారి సంస్థ వద్దకు వచ్చి కేసు రాజీ చేసుకోవాలనుకుంటున్నాం అని తెలిపితే ఇతర పక్షాల వారిని పిలిచి చర్చించి రాజీ చేసేందుకు ప్రయత్నించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలు

వరద నష్టం కలిగిన పలు కాలనీలో ఫైర్ ఇంజన్ల ద్వారా బురద మట్టి తొలగింపు

హనుమకొండ జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ: భారీ వరదలతో ముంపునకు గురైన పలు కాలనీలో పేరుకుపోయిన బురద మట్టిని తొలగించేందుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.శనివారం ఉదయం నుండి హనుమకొండ పరిధిలోని సమ్మయ్య నగర్, అమరావతి నగర్, జవహర్ నగర్, గోపాలపూర్, ఇతర కాలనీల్లో ఆరు ఫైర్ ఇంజన్ల ద్వారా బురద మట్టిని అగ్నిమాపక శాఖ సిబ్బంది తొలగిస్తున్నారు. వరద ముంపు కారణంగా ఆయా కాలనీల్లో ఇండ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, రోడ్లపై బురద మట్టి పేరుకుపోయి ఉండగా ఫైర్ ఇంజన్లను తెప్పించి శుభ్రం చేయిస్తున్నారు. హనుమకొండ జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది అగ్నిమాపక సిబ్బంది ఈ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా కాలనీల్లో కొనసాగుతున్న సహాయక చర్యలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారు. హనుమకొండ, పరకాల, వర్ధన్నపేట, నర్సంపేట, వరంగల్ ల నుండి ఆరు ఫైరింజన్లతో సహాయక చర్యలను చేపడుతున్నారు. ఫైర్ ఇంజన్ల నుండి నీటి ప్రెషర్ తో బురద మట్టి తొలగింపు చర్యలతో ముంపు బాధిత కాలనీల ప్రజలకు ఊరట లభిస్తుందని అన్నారు.



## సదరం శిబిరం పారదర్శకంగా నిర్వహించాలి... జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)దివ్యాంగుల నూతన ధ్రువపత్రాలు,పునరుద్ధరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య సూచించారు.శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న సదరం శిబిరాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,ఆర్ఎంఓ డాక్టర్ సుధీర్ లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతు ఈనెల 1,3,4,6,7,10,11,12,13,14లలో లోకో మోటార్,ఆర్థో,17,18 తేదీల్లో వినికిడి లోపం సంబంధించి ప్రతిరోజు 75మందికి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.గతంలో మీ సేవ కేంద్రాలలో అక్టోబర్ 20వరకు నూతనంగా నమోదు చేసుకున్న లోకో మోటార్,ఆర్థో,వినికిడి లోపం అభ్యర్థులు సంబంధిత ధృవీకరణ పత్రాలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.ఉదయం,మధ్యాహ్నం శిబిరాలను నిర్వహించాలని,క్యాంపు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు.అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రాజేష్,డిపిఎం అన్నాజీ,ఎపిఎం రాజ్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పథకాలను రద్దుచేస్తామన్న రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్తారు

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

ఎల్లారెడ్డి గూడలో మాగంటి సునీతమ్మ గెలుపుకోసం ఎన్నికల ప్రచారం



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయకుండా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మకు ఓటు వేసి గెలిపిస్తే అన్ని పథకాలను రద్దు చేస్తాం అని ఎన్నికల సందర్భంగా జూబ్లీహిల్స్ లోని రోడ్ షోలో



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు జూబ్లీహిల్స్ ప్రజలు గమనిస్తున్నారని ఓటు వేయకుంటే పథకాలను రద్ద చేస్తారా? ఇదేనా ఒక ముఖ్యమంత్రి ఇచ్చే సందేశం అని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార సందర్భంగా అన్నారు.సోమాజిగూడ డివిజన్ లోని ఎల్లారెడ్డిగూడలో మాగంటి సునీతమ్మ గెలుపు కొరకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కు ఓటు వేయకుంటే పథకాలను రద్దు చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి సింద్ధంగా ఉన్నామని జూబ్లీహిల్స్ ప్రజలు తెలుపుతున్నారని అన్నారు.ఈ ప్రచారంలో మాజీ కార్పోరేటర్ మహేష్ యాదవ్, భూత్ ఇన్చార్జులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు పనులు అన్ని వర్గాలకు ఉపయోగంగా ఉండాలి....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణంలో 100ఫీట్ల రోడ్డు వెడల్పు పనులు అందరికీ ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు,కార్మిక సంఘాల ఐక్యవేదిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు.శనివారం బెల్లంపల్లి ఎస్ జి కె ఎస్ కార్యాలయ ఆవరణలో వారు మాట్లాడారు.పట్టణంలో గతంలో రోడ్డు వెడల్పులో భాగంగా ఎంతోమంది చిరు వ్యాపారస్తులు ఉపాధి కోల్పోయారని,ఆనాడు వారికి ప్రత్యామ్యాయం ఉపాధి చూపిస్తామని హామీ ఇచ్చిన అధికారులు ప్రజాప్రతినిధులు వారికి ప్రత్యామ్నాయం చూపించడంలో విఫలమయ్యారని ఆరోపించారు.సింగరేణి ఏరియా ఆసుపత్రి నుండి మొదలుకొని కొత్త బస్టాండ్ వరకు100ఫీట్ల రోడ్డు చేస్తామని శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రస్తుతం రోడ్డు వెడల్పులో నష్టపోతున్న వారికి ప్రత్యామ్నాయ మార్గం చూపెట్టిన తర్వాతే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.సింగరేణికి సంబంధించిన165,వ్యాపార సముదాయాలను,క్వార్టర్స్ సింగరేణి యాజమాన్యం 2018లో స్థానిక రెవెన్యూ శాఖకు అప్పగించిందని,2019సంవత్సరంలో మున్సిపల్ కౌన్సిల్ పురపాలక సంఘానికి అప్పజెప్పాలని కౌన్సిల్ తీర్మానం కూడా చేశారని,కానీ అప్పటినుండి ఇప్పటివరకు పురపాలక సంస్థకు అప్పజెప్పలేదని అన్నారు.స్థానిక పురపాలక సంఘం కమిషనర్165 దుకాణాలకు సంబంధించి నోటీసు జారీ చేసారని,అందులో పేర్కొన్న విధంగా165 షాపులు తమ తమ పేర్లపై నమోదు చేసుకున్నట్లు పేర్కొన్నారు.సింగరేణి రెవెన్యూ అప్పగించిందని,రెవెన్యూ మున్సిపాలిటీకి అప్పగించాలి కాని ఇన్ని సంవత్సరాలుగా ఎందుకు అప్పగించలేదని ప్రశ్నించారు.పైగా ప్రభుత్వానికి సంబంధించిన ఈ వ్యాపార సముదాయాలకు మున్సిపాలిటీ నెంబర్లు ఇచ్చింది,సింగరేణి అని ఇచ్చిందా,మున్సిపాలిటీ తమవే అని ఇచ్చిందా,లేక రెవెన్యూ అని ఇచ్చిందా,నెంబర్లు ఇవ్వడమే కాకుండా నోటీసులో తమ వద్ద ఆధారాలను 5రోజుల్లోగా తమకు సమర్పించాలని లేకపోతే స్వాధీనం చేసుకుంటామని పేర్కొందని,ఆధారాలు సమర్పిస్తే వారికే సొంతం చేస్తారా,రెవెన్యూ యంత్రాంగం,పురపాలక సంఘం కమిషనర్ ఈ ప్రభుత్వం165షాపుల విషయమై ప్రజల ముందు బహిర్గతం చేయాలని డిమాండ్ చేసారు.అభివృద్ధి అంటే రోడ్లు వెడల్పు చేయడం,రోజు చిరు వ్యాపారాలు చేసుకుని బ్రతికే వారి ఉపాధినుండి గెంటి వేయడం కాదని,వారి జీవన ప్రమాణాలు పెంచడం,వారికి ఉపాధి చూపించడం,పెన్షన్లు ఇస్తాం నిరుద్యోగ భృతి ఇస్తాం అని చెప్పడం కాదని,ఎన్నో వనరులున్న బెల్లంపల్లిని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి వారి కొనుగోలు శక్తిని పెంచడం,దీని ద్వారా వ్యాపారాలే కాదు పట్టణం కూడా అభివృద్ధి అవుతుందని అన్నారు.ఉన్నవారికి ఉపాధి చూపించలేని ప్రభుత్వానికి సంబంధిత అధికారులకు ఉన్న ఉపాధిని లాగేసుకునే హక్కు లేదు అని అన్నారు.ఈ సమావేశంలో నాయకులు మణి రామ్ సింగ్,ఎండి చాంద్ పాషా,అంబాల మహేందర్,గోగర్ల శంకర్,దుగుట తిరుపతి,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రజా పోరు

-హెటీరో డ్రగ్స్ యూనిట్-1 సహా కాలుష్య పరిశ్రమలను

-తక్షణమే మూసివేయాలని ప్రజలు డిమాండ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామంలో కాలుష్య సమస్యలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు భారీ ఎత్తున ర్యాలీ, నినాదాలు చేస్తూ కాలుష్య పరిశ్రమలను తక్షణమే మూసివేయాలి అని డిమాండ్ చేశారు. హెటిరో డ్రగ్స్ యూనిట్-1తో పాటు ఇతర పరిశ్రమలు భూగర్భ జలాలు, భూములు, పశువులు, ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు, కాలుష్యంపై నిర్లక్ష్య వైఖరిని నిలిపివేయాలని అధికారులను కోరారు.కాలుష్య పరిశ్రమలకు వెంటనే తాళం వేయాలి, ప్రజల ప్రాణాలే ముఖ్యం లాభాలు కాదు, శుద్ధమైన నీరు, గాలి మా హక్కు అని ఈ ప్రజా పోరులో స్థానికులు, రైతులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేసారు.

# సిఎస్ఐ పాత పాఠశాలను పిజి కళాశాలగా మార్చాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పాత సిఎస్ఐ పాఠశాలను అంబేద్కర్ పిజి కళాశాలగా మార్చాలని రేవంత్ రెడ్డి సైన్యం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ కోరారు.ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సూపరింటెండెంట్ అజయ్ కుమార్ కు శనివారం వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు సిఎస్ఐ పాత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడంతో పాఠశాల మూసివేసారని,సుమారు 2ఎకరాల స్థలం ఉన్న ఈ పాత పాఠశాల ఆవరణలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పీజీ కళాశాలను స్థాపించి స్థానికంగా పీజీ చదవాలనుకునే విద్యార్థులకు వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.ఈ విషయమై బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రభుత్వ నిధులు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారులు సైతం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# వరద నష్టం పై త్వరగా సర్వేను పూర్తి చేయాలి

రోడ్ల మరమ్మతులు సత్వరమే

పూర్తి చేసి రాకపోకలకు పునరుద్ధరణ చర్యలు చేపట్టండి

మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారులను

ఆదేశించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టంపై సర్వే త్వరగా పూర్తిచేసి ఆ నివేదికను త్వరగా అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.శనివారం తీవ్ర వరద ప్రభావంతో హనుమకొండలోని సమ్మయ్య నగర్ పరిధిలోని కాలనీల్లో జరిగిన



నష్టం పై అధికారులు ప్రాథమిక అంచనా కోసం సర్వే నిర్వహిస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న సర్వే తీరును కలెక్టర్ పరిశీలించి అధికారులు, బాధితులతో మాట్లాడారు. అదేవిధంగా అమరావతి నగర్ లో దెబ్బతిన్న రోడ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఇంటికి వెళ్లి నష్టం జరిగిన వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. నష్టపరిహారాన్ని అందించేందుకు ప్రాథమిక అంచనా కోసం చేపట్టిన ఈ సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. నష్టపోయిన ఏ ఒక్క ఇల్లు కూడా విడిచి పెట్టొద్దని పేర్కొన్నారు. నీట మునిగిన ప్రాంతాల్లోని ఇండ్లు, రోడ్లు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో పేరుకుపోయిన బురదను వెంటనే తొలగించాలని అగ్నిమాపక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించగా ఆరు అగ్నిమాపక యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. దెబ్బతిన్న రోడ్లను సత్వరమే తాత్కాలిక మరమ్మతులు చేయించి రాకపోకలు సాగే విధంగా పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరద ముంపు భారీ నుండి తప్పించేందుకు సమ్మయ్య నగర్ , వివేక్ నగర్, అమరావతి నగర్, టీవీ టవర్ కాలనీలలో శాశ్వత పరిష్కారం కోసం రిటైనింగ్ వాల్స్ ఏర్పాటు కోసం అంచనా వేసి ప్రతిపాదనలు అందజేయాలన్నారు. ముంపు కాలనీలలో పారిశుద్ధ్య నిర్వహణను వేగవంతం చేయాలన్నారు. అక్కడ ఉన్న బాధిత కుటుంబాలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద నష్టం వల్ల కలిగిన వివరాల నివేదికను ప్రభుత్వానికి అందించి పరిహారం అందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఎక్కడైనా దెబ్బతిన్న రోడ్లను త్వరగా మరమ్మతు పనులు చేయించి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, సిఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఆర్ అండ్ బి డీఈలు ఉదయ్, గోపికృష్ణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కెరమెరిలో గంజాయి మొక్కలు స్వాధీనం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా కెరిమెరి మండలంలోని పద్మావతి గ్రామం అంతాపూర్ గ్రామపంచాయతి పరిధిలో నిషేధిత గంజాయి సాగు జరుగుతోందనే సమాచారంతో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్,ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ ల ఆదేశాల మేరకు కెరిమెరి ఎస్ఐ మధుకర్ తన సిబ్బందితో కలిసి శనివారం తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో పద్మావతి గ్రామ నివాసి ఆత్రే విశ్వనాథ్ అనే వ్యక్తి వద్ద 5గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.స్వాధీనం చేసుకున్న మొక్కల విలువ సుమారు 50వేల రూపాయల విలువ ఉంటుందని ఎస్ఐ తెలిపారు.ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని ఎస్ఐ హెచ్చరించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని సందర్శించిన మాదిగ పాత్రికేయులు.



తల్లాడ : లోకల్ గైడ్: మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ వెనకాల ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన భవనాన్ని మాదిగ మీడియా మిత్రులు అందరూ కలిసి సందర్శించడం జరిగినది. ఎన్నో సంవత్సరాల నిరీక్షణ తర్వాత నూతన భవనం అందుబాటులోకి తేవడం జరిగినది, ఈ సందర్భంగా కొన్ని విషయాలపై క్షుణ్ణంగా చర్చించారు, మౌలిక వసతులు ఏ విధంగా సమకూర్చుకోవాలి, భవిష్యత్ ప్రణాళిక ఏ విధంగా ఉండాలి, ఈ భవనాన్ని ఏ సందర్భాల్లో ఉపయోగించాలి అనే తదితర అంశాలపై కొద్దిసేపు మీడియా మిత్రులందరూ కలిసి వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు. ఈ సందర్భ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ తేల్లూరి చిన్న ఏసు, జర్నలిస్ట్ వార్త ఖమ్మం స్టాపర్ నారపోగు ప్రసాద్, అన్వేషణ స్టాప్ రిపోర్టర్ రవి, జ్యోతి రిపోర్టర్ బోనాసి శ్రీనివాసరావు, ప్రజా ప్రశ్న రిపోర్టర్ నరసింహారావు, ప్రజా ప్రతిభ రిపోర్టర్ ప్రేమ్, అంబేద్కర్ కమిటీ మెంబర్ తడికమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఎన్కతలలో రుద్ర మైసమ్మ జాతర

## బజరంగ్దళ్ రాష్ట్ర అధ్యక్షులు శివరామకృష్ణ హాజరు

రుద్ర మైసమ్మ ఆలయాన్ని రక్షించుకుందాం

ఎన్కతల చుట్టూ గ్రామాల ప్రజలు అమ్మవారి కోరికలు తీసుకోవాలి




లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా:మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు కోసము ప్రభుత్వము రైతుల భూములను స్వాధీనం చేసుకుని అక్కడ రోడ్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టింది. ఆమైసమ్మ ప్రాంతంలోని మాదిగోని గుట్టగా ప్రసిద్ధి చెందిన గుట్ట పైన ఉన్న రుద్ర మైసమ్మ జాతర అందరూ పాల్గొనాలి.మూడు వందల సంవత్సరాల నుండి రైతులందరూ పంటలు వేసే ముందు పంట పండిన తర్వాత అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటూ అమ్మవారి అనుగ్రహం పైన భక్తి విశ్వాసాలని కలిగి ఆలయంలో పూజలు చేస్తూ వస్తున్నారు. అయితే ఇండస్ట్రియల్ కార్పొరేషన్ అధికారులు నూతనంగా ఏర్పాటు చేస్తున్న రోడ్డు నిర్మాణం సంబంధించిన డ్రాయింగ్స్ ను వేసేటప్పుడు అక్కడ ఆలయం ఉందని తెలిసి కూడా సరిగ్గా ఆలయం మీదుగా రోడ్డును నిర్మించే ప్రయత్నం చేస్తున్నారు. రోడ్డు పక్కకు వేసే అవకాశం ఉన్నా కూడా ఇలా చేయడం శోచనీయం. ఇది హిందువులను టార్గెట్ చేసి ఆలయ ఆనవాలు లేకుండా చేస్తున్న పనిగా అర్థమవుతుంది. ఇండస్ట్రియల్ పార్కుకు భూమిని స్వాధీనం చేసేటప్పుడు రైతులందరూ అడ్డుపడి తమకు ఆలయానికి ఐదు ఎకరాల పొలం కేటాయించాలని డిమాండ్ చేస్తే ఆ సమావేశానికి వచ్చిన ఆలయానికి భూమి కేటాయిస్తాము అని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు ఆలయానికి భూమి కేటాయించలేదు. అంతేకాకుండా ఉన్న ఆలయంను జెసిబిలతో తొలగించి వేసి అక్కడ రోడ్డు వేయాలని రెండు రోజుల కింద జెసిబిలను మోహరించడం జరిగింది. ఆ విషయం తెలిసి మాదిగ గుట్ట పైన పూజలు చేసే ఎన్కతల గ్రామ భక్తులు మరియు వివిధ బీసీ వర్గాలు మరియు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి జెసిబిలను అడ్డుకోవడం జరిగింది. ఇండస్ట్రియల్ పార్క్ లో వేసే రోడ్డు డ్రాయింగ్స్ ను మార్చి ఆలయం దెబ్బతినకుండా చూడాలని రైతులందరూ పోలీసులకు మరియు అధికారులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా తమకు ఇచ్చిన హామీ ప్రకారము కేటాయించాలి మంత్రి శ్రీధర్ బాబు మరియు శాసనసభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ చొరవ తీసుకొని అమ్మవారి కి ఘనంగా ఆలయం నిర్మించే విధంగా 11 ఎకరాల్లో ఎకరాలు స్థలంను కేటాయించాలి. ఈ కార్యక్రమంలోఎన్కతల గ్రామ ప్రజలు ఇతర చుట్టు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ గ్రామీణ ఉత్పత్తుల ప్రోత్సాహానికి నూతన ఆరంభం..

జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను

ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్..

హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): శనివారం రోజున హనుమకొండ లో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా, సేంద్రియ వ్యవసాయం, చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళ వేదికలో ఏర్పాటు చేసిన జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తుల వినియోగం మన ఆరోగ్యానికి మేలు చేస్తుందని అన్నారు. గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు, నేడు మారుతున్న మోడరన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవి అన్నారు.ఈ సంత ద్వారా స్థానిక రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయి. వినియోగదారులు కూడా నాణ్యమైన సేంద్రియ ఉత్పత్తులను నేరుగా రైతుల వద్ద నుండే పొందగలరని తెలిపారు.తరువాత, ఎమ్మెల్యే కలెక్టర్ సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. రైతులు, చేనేత కార్మికులు, గిరిజన కళాకారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి ఉత్పత్తుల ప్రత్యేకతలు, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారు ప్రదర్శించిన సేంద్రియ పంటలు, చేనేత వస్త్రాలు, గిరిజన హస్తకళా ఉత్పత్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారని వారు తెలిపారు.

# కరాటే లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన చౌదరి గూడెం కేజీబీవీ విద్యార్థి పి శిరీష

అభినందించిన కరాటే మాస్టర్ రమేష్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )హైదరాబాద్ కర్మాంగట్లోని మాధవ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో నిర్వహించిన 69వ ఎస్ జి ఎఫ్ కరాటే జిల్లా స్థాయి సెలక్షన్లో రంగారెడ్డి జిల్లా కొందుర్గు మరియు చౌదరి గూడెం మండలాలకు చెందిన ఆర్ఎస్ కరాటే విద్యార్థులు పాల్గొనడం జరిగింది. మైనస్ 38 క్యాటగిరిలో వి సాత్విక మరియు మైనస్ 40 క్యాటగిరిలో చౌదరి గూడెం కేజీబీవీలో చదువుతున్న పి శిరీష గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. మైనస్ 50 క్యాటగిరిలో ఎండి నహీర్ రెండవ స్థానం సాధించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు మాస్టర్ రమేష్ అభినందించడం జరిగింది.

# గౌడ సంఘాల కార్తిక మాస వనభోజనాలలో



-మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్

పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గౌడ సంఘాల ఆధ్వర్యంలో కార్తిక మాస వనభోజన కార్యక్రమం లో భాగంగా అమీన్ పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శనివారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున ప్రాంగణంలో ఏర్పాటుచేసిన గౌడ్స్ కార్తిక మాస వనభోజన సందర్భంగా నందరం నరసింహ గౌడ్ మాట్లాడుతూ..ఇదేవిధంగా గౌడ్ కమ్యూనిటీ కుటుంబ సభ్యులందరూ ఐక్య మత్యంతో కలిసిమెలిసి ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించు కోవడం ఎంతో సంతోషకరమ ని ఈ యొక్క కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకుల ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు గౌడ సంఘం ముఖ్య నాయకులు, గౌడ బంధువులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ నష్టంపై ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు రైతులకు భరోసా...

సీఎం ప్రకటించిన ఎకరాకు 10,000

ఆర్థిక సహాయం నష్టపోయిన ప్రతి రైతుకు అందిస్తాం ఎమ్మెల్యే.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులు, ప్రజలకు అండగా ఉంటామని, ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు భరోసా ఇచ్చారు. తమ వర్ధన్నపేట మండల ల పరిధిలోని ఇల్లంద, కట్ర్యాల గ్రామాల్లో తుఫాన్ ధాటికి ఇండ్లు, పంటలు నష్టం వాటిల్లిన పొలాలను నేడు క్షేత్రస్థాయిలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరిశీలించారు..ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించిన ఎకరాకు ?10,000 ఆర్థిక సహాయం నష్టపోయిన ప్రతి రైతుకు అందేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. అధికారులు పారదర్శకంగా పనిచేసి ప్రతి రైతుకు పరిహారం అందేలా చూడాలని కోరారు....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఎకరాకు 10,000 ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు.వెంటనే నష్టపోయిన రైతులు ,కౌలు రైతులకు కూడా పరిహారం అమలు అవుతుందని ఎవ్వరు అధైర్య పడొద్దని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.. ఈ ఆర్థిక సహాయం వరి, పత్తి పంటల రైతులకు తక్షణ ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. 56,54 వ డివిజన్ ప్రజలను తుఫాన్ కోలుకోలేని దెబ్బకొట్టిదని గుర్తు చేసుకున్నారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే చేసి



నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు...క్షేత్రస్థాయిలో సమస్యలను అర్థం చేసుకుంటేనే ప్రభుత్వ సహాయం సమర్థవంతంగా అందించడానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు.అందుకోసమని సీఎం రేవంత్ రెడ్డి వరద బాధితులను పరామర్శించేందుకు వస్తే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మెదడు లేని నాయకుడు కాంగ్రెస్ అసమర్థ పాలన అని అంటున్నారని వారికి కొంచమైన సిగ్గుండాలని ప్రకృతి విలయాన్ని ఎవ్వరు ఆపలేరని వారు అర్థం చేసుకోవాలని అన్నారు.గత ప్రభుత్వం లా మాటలు ఇచ్చి తప్పించుకునే ప్రభుత్వం మాది కాదని చేతల ప్రభుత్వం కాబట్టే తక్షణమే సహాయం ప్రకటించి నష్టపోయిన ప్రతి ఇంటిని ప్రతి ఒక్క కుటుంబాన్ని, రైతులు,కౌలు రైతులకు సైతం ఆదుకుంటామని తెలిపారు.సిగ్గులేని నాయకులు ప్రకృతి విలయాన్ని కూడా రాజకీయం చేయాలనుకోవడం సిగ్గుమాలిన పని అని హెదేవచేశారు...ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జాటోతు శ్రీనివాస్ నాయక్, పోశాల వెంకన్న గౌడ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# సైబరాబాద్ ఈఓడబ్ల్యూ ఇన్స్పెక్టర్ జె.ఉపేంద్రకు -కేంద్ర గృహ మంత్రి దక్షత 2025 అవార్డ్ ప్రధానం



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ కమిషనరేట్ ఆర్థిక నేరాల విభాగం (ఈఓడబ్ల్యూ) ఇన్స్పెక్టర్ జె. ఉపేంద్రకు కేంద్ర గృహ మంత్రి దక్షత 2025 అవార్డ్ లభించింది. భారత తొలి గృహ మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని గృహ మంత్రిత్వశాఖ ఈ అవార్డును ప్రకటించింది. హత్యా కేసుల దర్యాప్తులో అతని అసాధారణ ప్రతిభ, కృషి, న్యాయ సాధనలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రదానం చేయబడింది. ఇప్పటివరకు ఆయన తొమ్మిది జీవిత ఖైదు శిక్షలను సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ ఘనతతో తెలంగాణ పోలీసు విభాగానికి మరో గర్వకారణంగా ఇన్స్పెక్టర్ జె.ఉపేంద్ర నిలిచారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com

ఆదివారం -02- నవంబర్,- 2025

# అటవీశాఖలో పోలోజు కృష్ణమాచారి సేవలు ప్రశంసనీయం..

చీఫ్ కంజర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ ఆఫీసర్ భద్రునాయక్... వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి పి.ఆర్ రెడ్డి భవన్లో అటవీశాఖలో డిప్యూటీ సీఎఫ్,ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ ఫ్లయింగ్ స్క్వాడ్ డివిజన్ భద్రాద్రిలో పోలోజు కృష్ణమాచారి గత 33 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ఆత్మీయ సన్మాన సభనుఫ్లయింగ్ స్క్వాడ్ డివిజన్ భద్రాద్రి సిబ్బందిభద్రాద్రి సర్కిల్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు.ఈ పదవీ విరమణ సన్మాన సభకు ముఖ్య అతిథిగా చీఫ్ కంజర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ భద్రాద్రి, వరంగల్ సర్కిల్ భద్రునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రునాయక్ మాట్లాడుతూ అటవీశాఖలో పోలోజు కృష్ణమాచారి చేసిన సేవలను ప్రశంసించారు. అటవీ సంపదను కాపాడటానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. అటవీశాఖ ఉద్యోగులు అటవీశాఖకు కృష్ణమాచారి చేసిన సేవలను గుర్తించి వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలోజు కృష్ణమాచారి,స్వరూప దంపతులను పాల్వంచ,కిన్నెరసాని,భద్రాచలం,మణుగూరు,సత్తుపల్లి,వరంగల్,గూడూరు,కొత్తగూడెం,మహబూబాబాద్,ఇల్లం దు డిస్ట్రిక్ ఫారెస్టు ఆఫీసర్లు,ఫారెస్ట్ డివిజనల్ అధికారులు,ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్లు,భద్రాద్రి సర్కిల్ డివిజన్ అధికారులు,సిబ్బంది పెద్ద ఎత్తున తరలివచ్చి గజమాలతో, పూలమాలలతో,శాలువాలతో,మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ అటవీశాఖలో అడవుల సంరక్షణ కోసం అంకితభావంతో ఎనలేని కృషిచేసి,అందరి మన్ననలను పొందిన, స్నేహశీలి, నిగర్వి, నిరాడంబరుడు కృష్ణమాచారికి పదవీ విరమణతో ప్రజాసేవలో మరింత బాధ్యత పెరిగిందని పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో మైలురాయిల్లో ఒకటని, ఈ పదవి విరమణ అభినందన సభ జీవితంలో ఎన్నో తీపి గుర్తులను అందిస్తుందని, ఇక నుండి కుటుంబసభ్యులతో, స్నేహితులతో సంతోషకరమైన జీవితాన్ని కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు

# : రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం... భారీ బందోబస్తు నడుమ కూల్చివేతలు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీలో 100ఫీట్ల రోడ్డు వెడల్పు పనులు శనివారం మున్సిపల్ అధికారులు భారీ బందోబస్తు నడుమ ప్రారంభించారు.పట్టణంలోని స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రి నుండి కన్నాల బస్తిలోని ఫ్లైఓవర్ వరకు నిర్వహించనున్న ఈ100ఫీట్ల రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా రోడ్డుకు



ఇరువైపులా ఉన్న పలు కట్టడాలు,అదేవిధంగా అక్రమ కట్టడాలను పోలీస్ భారీ బందోబస్తు నడుమ మున్సిపల్ కమిషనర్ రమేష్ ఆధ్వర్యంలో అధికారులు కూల్చివేతలు చేపట్టారు.సుమారు 20కోట్లతో నిర్మించనున్న ఈ ప్రధాన రోడ్డు వెడల్పు పనులను గత రెండు నెలలుగా టెండర్ ప్రక్రియ పనులు ముగించిన అధికారులు రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించేందుకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పలు కట్టడాలను అధికారులు తొలగించారు.ప్రత్యామ్నాయం చూపించాకే షాపులు తొలగించాలి..ఎన్నో సంవత్సరాలుగా తాము చిరు వ్యాపారాలు చేస్తు తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని అలాంటితమకు ఆధారం కల్పించిన తర్వాతే రోడ్డు వెడల్పు చేయాలని పలువురు చిరు వ్యాపారస్థులు నిరసన వ్యక్తం చేశారు.శనివారం కాంట ఏరియా ప్రధాన రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తు రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్ల పక్కనే ఉన్న తమ షాపులు కోల్పోతున్నామని తమకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు వెడల్పులో తమ షాపులు పోతే తాము తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు.కాగా ఆందోళన చేస్తున్న వారిని పోలీసులు పక్కకు తీసుకెళ్లి రోడ్డు విస్తరణ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా బందోబస్తు నిర్వహించారు.

# గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్కు ఎంఆర్పిఎస్ నాయకులు



పెద్దపల్లి, నవంబర్: 1 (లోకల్ గైడ్)సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిబి గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఎంఆర్పిఎస్ ధర్మారం మండల నాయకులు హైదరాబాద్కు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి, ఎంఆర్పిఎస్ మండల కన్వీనర్ ఇరుగురాల మహేష్, కో కన్వీనర్ నెరువట్ల అభిలాష్, మండల ఇన్‌ఛార్జి మద్దునాల మల్లేశం, ఏఎంసి డైరెక్టర్ కాంపల్లి రాజేశం, చొప్పదండి మల్లేశం, కాంపల్లి పోశయ్య, తాళ్లపల్లి మల్లేశం, చొప్పదండి సతీష్, నేరువట్ల మల్లయ్య, రాజయ్య, ఎదుల్ల ప్రభాకర్ తదితరులున్నారు. ఈ సందర్భంగా గన్ పార్క్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిబి గవాయిపై జరిగిన దాడి రాజ్యాంగంపై జరిగిన దాడని అన్నారు. ఈ ఘటనలో బిజెపి, ఆర్ఎస్ఎస్‌కు సంబంధించిన న్యాయవాది రాకేష్ శర్మను అరెస్ట్ చేయకపోవడం సిగ్గు చేటని అన్నారు. కేవలం కుల దురహంకారంతో ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై బిజెపి, ఆర్ఎస్ఎస్సే కారణమని తెలిపారు.

## పల్లా కిరణ్ ఆధ్వర్యంలో పేదల పక్షపాతి,పీడిత ప్రజల నాయకులు ఆయన చివరి క్షణం వరకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి



ఖమ్మం: లోకల్ గైడ్ : కోసం పాటుపడిన మహనీయులు స్వర్గీయ కీ. శే శ్రీ పల్లా జాన్ రాములు గారి 87 జయంతి సందర్భంగా మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.భారీ గా సక్సెస్ అయింది.స్థానిక ఖమ్మం మిషన్ హాస్పిటల్ ప్రాంగణంలో స్వర్గీయ కీ.శే శ్రీ పల్లా జాన్ రాములు జయంతి సందర్భంగా వారి కుమారుడు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం భారీ సక్సెస్ అయింది.ఈ వైద్య శిబిరానికి సుమారు 1000 మందికి పైగా చిన్నారులు,పెద్దలు, నిపుణులైన వైద్యులచే వైద్యం చేయించుకుని ఉచితంగా మందులు తీసుకోవడం జరిగింది.సుమారు 1000 మంది పైగా ప్రజలకు ఉచిత మందులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని పల్లా కిరణ్ రిబ్బన్ కట్ చేసి ఓపెన్ చేయడం జరిగింది, పెద్దలు ప్రముఖులు ప్రజలు స్వర్గీయ కీ. శే పల్లా జాన్ రాములు గారిని స్మరించుకుని నివాళులు అర్పించడం జరిగింది.పల్లా కిరణ్ సేవలను కొనియాడుతూ శాలువా కప్పి సత్కరించారు.



# ఇటీవల మరణించిన నిరుపేద పద్మశాలి కుటుంబాలకు దహన సంస్కారాల నిమిత్తం మరియు వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేసిన ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం



ఖమ్మం: లోకల్ గైడ్ :ఖమ్మం : పంపింగ్ వెల్ రోడ్డు 30వ డివిజన్ లో నివసిస్తున్న పొట్టబత్తిని కిరణ్ వయసు (45) సం” వారి కుటుంబానికి 6000 , గాంధీ చౌక్ లో నివసిస్తున్న సోమ మురళి వయసు (45) సం” వారి కుటుంబానికి 6000 , 30వ డివిజన్ లో నివసిస్తున్న గోంగూర సంతోష్ వయసు(40) సం” వారి కుటుంబానికి 6000 , పొన్నెకల్లు లో నివసిస్తున్న కుసుమవీరస్వామి వయసు (70) సం” వారి కుటుంబానికి 6000 . మొత్తం నాలుగు కుటుంబాలకు 24000 వేల రూపాయలను తెలంగాణ పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కమర్తపు మురళి చేతుల మీదుగా అందించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారంఅందించిన వారు పద్మశాలి ఖమ్మం నియోజకవర్గ కమిటీ ,జిల్లా విశ్రాంత ఉద్యోగ విభాగం . ఈ సందర్భంగా కమర్తపు మురళి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలనుండి అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నాము పద్మశాలి కుల బాంధవులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఖమ్మంజిల్లా పద్మశాలిసంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు పెండంజనార్ధన్ బండారు శ్రీను, జిల్లా విశ్రాంత ఉద్యోగవిభాగ అధ్యక్షులు దుస్స సత్యనారాయణ ,యువజన విభాగం అధ్యక్ష కార్యదర్శులు పులి పాటిసంపత్ కుమార్, చందా వీరభద్రం , జానకిరామయ్య , పారుపల్లి సత్యనారాయణ , కమర్తపు శ్రీధర్ , గుడ్ల శీను , పంతంగి అశోక్, మరిపల్లి భాస్కర్ మసనం శివ జివిఆర్ గుడ్ల వేణు పి వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు

# దేశ ఐక్యతకు ప్రతీక వల్లభాయ్ పటేల్.

- పెద్దేముల్ ఎస్సై వేణుకుమార్.
- పెద్దేముల్ లో ఉత్సహంగా రన్ ఫర్ యూనిటీ.



లోకల్ గైడ్/ తాండూర్: దేశా ఐక్యతకు, ధైర్యానికి ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఎస్సై వేణు కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పెద్దేముల్ లో స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని, హెూమ్ మంత్రి, బార్డోలీ వీరుడు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పెద్దేముల్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు.మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నుంచి చేపట్టిన ర్యాలీలో ఎస్సై వేణు కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది, గ్రామ యువకులు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ర్యాలీలో పాల్గొని గెలుపొందిన యువకులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు నగదును అందించారు. ఈ క్రమంలో యువకుల ప్రతిభను గుర్తించి ఘాజీపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వీరప్ప యువకులకు రూ.2 వేలను అందించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న సంస్థానాలను దేశంలో విలీనం కావడానికి గట్టిగా కృషి చేశారు. స్వతంత్రంగా ఉండాలనుకునే 526 సంస్థానాలను దేశంలో విలీనం చేసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ ప్రాంతాన్ని దేశంలో విలీనం చేయడం కోసం తన సైనిక చర్య ద్వారా నిజాం నవాబును ఎదిరించి, తెలంగాణ ప్రాంతానికి విముక్తిని కల్పించిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కీర్తించారు. ఉక్కుమనిషిగా ఆయన కృషి వల్ల దేశం సమైక్యతగా మారిందని అన్నారు. అందుకే ఆయన సమైక్యతాక ప్రత్యేక గుర్తిస్తారు అని అన్నారు. నేటి యువత ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, రఫిక్, కానిస్టేబుల్ నవీన్, జైపాల్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, బుద్ధారం మాజీ సర్పంచ్ వెంకటయ్య, యువ నాయకులు ప్రకాష్ రెడ్డి, సురేష్, సంగు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి.

- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు.
- బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్.



లోకల్ గైడ్/తాండూర్: విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆక్షేపించారు.1994 నుండి 2008 వరకు బహుజన పేద విద్యార్థులకు ఉన్నత విద్యను పూర్తిగా ఉచితంగా అందించాలని ఆర్. కృష్ణయ్య చేసిన నిరంతర ఉద్యమ ఫలితంగానే, 2008లో అప్పటి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు.కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల లక్షలాది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులకు చెందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు కార్యదర్శులు అనిత, మంజుల, నరసమ్మ, విజయలక్ష్మి, వీరమని,యాలాల్ మండల అధ్యక్షుడు చెన్నారం లక్ష్మణ చారి, మీడియా ఇంచార్జ్ బసవరాజ్, బీసీ నాయకులు అబ్బనీ బసయ్య,బీసీ సంఘం యువ నాయకులు రమేష్, పరమేష్, యాసర్, మధుసూదన్, కార్తీక్, కిరణ్, వినయ్ మరియు ధర్నాలో బీసీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు లో కుక్క మృతి.

- మూడు రోజుల తర్వాత వెలుగు చూసిన వైనం
- గుట్టు చప్పుడు కాకుండా కుక్క కళేబరం తొలగింపు.
- మూడు రోజులు కలుషిత నీరు సరఫరా.
- పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.



లోకల్ గైడ్/ తాండూర్: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని జైరాం తాండ ( ఐ)లో ఓ వీధి కుక్క మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ లో పడి మృతి చెందిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...గత మూడు రోజుల క్రితం మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైకి వీధి కుక్కలు ఎక్కి వాటర్ ట్యాంక్ పై కొట్లాడ్డాయి. ఈ నేపథ్యంలో ఒక కుక్క కిందకి పడి చనిపోయింది.మరో కుక్క వాటర్ ట్యాంక్ లోపల పడి చనిపోయింది. అయితే కింద పడిన కుక్కను గమనించారు కానీ, ట్యాంక్ లోపల పడిన కుక్కను ఎవరూ గమనింకలేదు. మూడు రోజుల తరువాత గ్రామ యువకులు కొంతమంది సరదా కోసం ట్యాంక్ పైకి ఎక్కి చూడగా... అందులో కుక్క చనిపోయి పడి ఉండటాన్ని గమనించి, గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు కారోబార్కు సమాచారాన్ని అందించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి మున్సిపల్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో గుట్టు చప్పుడు కాకుండా కుక్క కళేబరాన్ని బయటకు తొలగించారు.ఇదిలా ఉంటే గ్రామ పంచాయితీలో పని చేస్తున్న కారోబార్ మున్సిపల్ వర్కర్స్ మిషన్ భగీరత వర్కర్స్ మరియు గ్రామ పంచాయితీ కార్యదర్శి వాటర్ మేన్ లు సక్రమంగా విధులు నిర్వహించకపోవడమే ఎందుకు కారణమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మూడు రోజుల నుంచి అదే నీటిని గ్రామస్తులకు సరఫరా చేస్తున్నారు. ఒక వేళ గ్రామస్తులకు ఏదైనా జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఒకవేళ గ్రామస్తులకు రోగాల బారిన పడితే గ్రామ పంచాయితీలో పని చేస్తున్న సిబ్బంది పై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సిఈఐఆర్ పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలి.

- పెద్దేముల్ ఎస్టై వేణు కుమార్ వెల్లడి.
- బాధితులకు సెల్ ఫోన్ల అప్పగింత.
- సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ రికవరీ.



లోకల్ గైడ్/ తాండూర్: సిఈఐఆర్ పోర్టల్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ వేణుకుమార్ స్పష్టం చేశారు. శుక్రవారంపెద్దేముల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 8 మంది బాధితులకు మొబైల్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత కొద్ది రోజుల క్రితం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వ్యక్తులు 8 సెల్ ఫోన్లను పోగొట్టుకున్నారు.ఈ క్రమంలో బాధితులు పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశాము. ఈ నేపథ్యంలో తమ దగ్గర ఉన్న సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ లను వెతికి బాధితులకు అందించినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా మొబైల్ లను పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తద్వారా తమ దగ్గర ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో బాధితులకు రికవర్ చేసి ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, రఫిక్, సెల్ఫోన్ బాధితులు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ తీగలతో తప్పిన ప్రమాదం.

- ఊపిరి పీల్చుకున్న స్థానికులు.- బండమీదిపల్లి గ్రామంలో ఘటన.



లోకల్ గైడ్/తాండూర్: విద్యుత్ తీగలతో పెను ప్రమాదం తప్పిన ఘటన పెద్దేముల్ మండలంలో శు క్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ఉదయం పూట గ్రామంలోని విద్యుత్ తీగాలు ఒకదానికోకటి టచ్ అయి మంట రాజుకుంది. ఈ క్రమంలో లైన్మెన్ కు సమాచారం అందించగా, ఎంతోసేపటికి ఘటన స్థలానికి చేరుకొని ఎట్టకేలకు సమస్యను పరిష్కరించినట్లు వారు తెలిపారు. అయితే విద్యుత్ కు సంబంధించి సమస్యలను లైన్మెన్ల దృష్టికి తీసుకెలితే... రైతులు, గ్రామస్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉంటే ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం గానీ ఆస్తి నష్టం జరగకపోవడంతో ఊపిరిపించుకున్నట్లు వారు తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం ప్రారంభించిందని

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం ప్రారంభించిందని డిప్యూటీ డైరెక్టర్ జే. రామారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల చదువు కోసం ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. అర్హత ప్రమాణాలు:5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2,00,000 లోపు ఉండాలని సూచించారు.ప్రతి విద్యార్థి కనీసం 75% హాజరు శాతం కలిగిన ఎస్సీ (%బాజ%) విద్యార్థులై ఉండాలన్నారు. అర్హులైన విద్యార్థులకు రూ. 3,000 స్కాలర్‌షిప్‌గా అందజేయబడుతుందని తెలిపారు. ఇందుకోసం విద్యార్థినీ, విద్యార్థి ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రాలను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేందుకు వెబ్‌సైట్‌కి ” పై క్లిక్ చేసి, వివరాలు నమోదు చేయాలని సూచించారు. అవసరమైన పత్రాలు అప్‌లోడ్ చేయాలన్నారు.

# పేద ప్రజల నుండి దండిగా దండుకుంటున్న పంచాయతీ గుమస్తా. నల్లగట్ల లాజర్



( లోకల్ గైడ్ ): మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన పంచాయతీ గుమస్తా అందిన కాడకి ప్రజల వద్ద నుండి దోచుకుంటున్నాడు. గ్రామంలో ఎవరికైనా వితంతు పెన్షన్, మ్యారేజ్ సర్టిఫికెట్ ,,3000, కావాల్సిన 2500,నాకు ఇవ్వాల్సిందే అంటున్నాడు. పేద ప్రజల నుండి వసూలు చేస్తూ ఉన్నాడు ఈ గుమస్తా మాత్రం భిన్నంగా వ్యవహరిస్తూ ఉన్నాడు నాకు డబ్బులు ఇవ్వండి మీకు కావాల్సిన సర్టిఫికెట్ మీకు ఇప్పిస్తాను అంటూ ప్రజల వద్ద నుండి డబ్బులను దోచుకుంటున్నాడు. గ్రామ సెక్రెటరీ వివరణ కోరగా నాకేమీ తెలియదు అంటూ సమాధానం ఇస్తున్నారు ఇప్పటికైనా అధికారులు పేద ప్రజలను కాపాడవలసిందిగా ప్రజలు వేడుకుంటున్నారు.

# అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి టి ఎస్ యు టి ఎఫ్ మిడ్జిల్ శాఖ డిమాండ్



మిడ్జిల్ నవంబర్ 1(లోకల్ గైడ్):మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి వెలువడుతున్న అక్రమ డిప్యూటేషన్లను తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మిడ్జిల్ మండల శాఖ డిమాండ్ చేసింది.మంగళవారం జిల్లా విద్యాధికారి 2/4556/2025 ఉత్తర్వుల ద్వారా ఐదుగురికి డిప్యూటేషన్ ఉత్తర్వులు జారీ చేయడమే కాకుండా, మరికొంతమందికి కూడా డిప్యూటేషన్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటికే బి ఈ డి కళాశాలలు, డైట్ కళాశాలలు, మరియు మెడికల్ గ్రౌండ్స్ పేరుతో కొంతమందిని దీర్ఘకాలికంగా డిప్యూటేషన్లలో ఉంచారని, అలాగే మౌఖిక ఆదేశాలతో కూడా పలువురు ఉపాధ్యాయులు డిప్యూటేషన్లలోకొనసాగుతున్నారని వారు తెలిపారు. విద్యార్థుల అవసరాలను పక్కనపెట్టి, కొంతమంది ఉపాధ్యాయుల స్వార్థ ప్రయోజనాల కోసమే వర్క్ అడ్జస్ట్మెంట్‌లు జరిగుతున్నాయని విమర్శించారు.తీవ్ర అనారోగ్యంతో ఉన్న మానవతావాద ఉపాధ్యాయులకు సహాయం చేయాల్సింది పోయి, ఆ ముసుగులో అక్రమార్కులకు డిప్యూటేషన్ బదిలీలను ఇస్తున్నారు. ఈ అక్రమ చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని టి ఎస్ యు టి ఎఫ్ మిడ్జిల్ శాఖ అధ్యక్షుడు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు నర్సిములు డిమాండ్ చేశారు.ఈ అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయకపోతే డి ఈ ఓ కార్యాలయంపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు

# జనగామలో సీఎం దిష్టిబొమ్మ దహనం



జనగామ టౌన్ (లోకల్ గైడ్):- ఈరోజు జనగామ పట్టణ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా బిజెపి పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఈరోజు పట్టణ అధ్యక్షుడు అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక జనగాం చౌరస్తాలో విష్ణుమూర్తి దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ మాట్లాడుతూ బిజెపి పార్టీపై అణుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి తగిన గుణపాఠం చెప్తామని అదేవిధంగా స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ రాకుండా బిజెపి పార్టీ ముందు ఉంటదని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల నెరవేర్చకుండా బిజెపి పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఇలాంటి పునరాలతో అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవని వారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య బిజేవైఎం రాష్ట నాయకులు మహిపాల్ జిల్లా బీజేవైఎం నాయకులు నవీన్ జిల్లా నాయకులు రవిరాజా పట్టణ ప్రధాన కార్యదర్శులు జగదీష్ హరీశ్ శివకృష్ణ మండల అధ్యక్షులు రాజు నాయక్ మద్దూరు మండలాధ్యక్షులు ఉదయ్ కుమార్ పట్టణ నాయకులు సూర్యోదప్రసాద్ చంద్రయ్య డాక్టర్ సింగ్ రాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల సాధనకై తేది 7నవంబర్ 2025 నాడు భారీ నిరసన దీక్ష



జనగామ టౌన్ (లోకల్ గైడ్):- తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల సాధనకై ఈనెల ఏడవ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద భారీ నిరసన దీక్ష చేపట్ట బలసిందిగా నిర్ణయం చేయడం బలసిందిగా నిర్ణయం చేయడంజరిగింది. "టి.యస్.జి.ఆర్.ఇ.ఏ." రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు మన జనగామ జిల్లాలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి పెన్షనర్ల సమస్యలపై పోష్టరు ఆవిష్కరన కార్యక్రమం చేపట్టడము జరిగినది.

**డిమాండ్స్:**

1)నగదురహిత ఆరోగ్య సేవలు, 2).2024 తర్వాత పదవి విరమణ పొందిన పెన్షనర్లకు బకాయాల చెల్లింపు 3). నూతన పీఆర్సీ మరియు డి.ఏ.బకాయిల చెల్లింపు మరియు 398 ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు కొరకు తెలిపే నిరసన కార్యక్రమాన్ని అన్ని మండలాలతో సహా పెన్షనర్స్ అందరూ ఎక్కువ సంఖ్యలో హాజరు అయి ఆపై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సమావేశంలో తీర్మానం చేయడము జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్.మహేందర్ రెడ్డి,హరిబాబు, మహబూబ్ రెడ్డి, జగదీశ్వర చారి,సిద్ధి మల్లయ్య, అబ్దుల్ జబ్బర్, రియాజుల్లా,లక్ష్మయ్య, కృష్ణమూర్తి, జ్ఞానేశ్వర్, విద్యాసాగర్, రామన్న, రాములు, నజీరుద్దీన్, రాజేందర్, కృష్ణమూర్తి, అఫ్జల్, అమోస్ , సిద్దులు,వెంకట్ రాజయ్య తదితరులు పాల్గొని నిరసనకార్యక్రమంలో అదిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## క్రైమ్ కేసులలో విజయం సాధించిన అధికారులకు -ప్రాసిక్యూషన్ పోలీసుల సమన్వయంతో బలపడాలి

-రివార్డ్ లు, నగదు ప్రధానం చేసిన సీపీ..అవినాష్ మోహంతీ



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో శనివారం "రివార్డ్ మేళా" కార్యక్రమం సీపీ కార్యాలయ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మోహంతీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (పిపిఎస్), అదనపు పబ్లిక్ ప్రాసి



క్యూటర్లు ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్లు, లయిజన్ ఆఫీసర్లు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సాక్షుల విచారణ, ఆధారాల సంరక్షణ, ప్రాసిక్యూషన్‌తో సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీపీ అవినాష్ మోహంతీ దోష నిరూపణలో విశేష ఫలితాలు సాధించిన 78 మంది అధికారులను ప్రశంసించి, సత్కరించారు.వారిలో 18 పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, 18 అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు 27, ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్లు 22 కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లు, 11 లయిజన్ ఆఫీసర్లు ఉన్నారు. 2025 మార్చి 01 నుండి 2025 సెప్టెంబర్ 30 వరకు దోష నిరూపణ వివరాలు ఇలా ఉన్నాయి.మొత్తం కేసులు 28, జీవిత ఖైదు11, 20 సంవత్సరాలు శిక్ష ఆరుగురికి, 10 సంవత్సరాలు శిక్ష 8, ఏడు సంవత్సరాలు శిక్ష ముగ్గురికి. ఈ సందర్భంగా సీపీ అవినాష్ మోహంతీ మాట్లాడుతూ..క్రిమినల్ కేసులలో దోష నిరూపణ సాధించడానికి నాణ్యమైన విచారణ, పటిష్టమైన ఆధారాలు, ప్రాసిక్యూషన్‌తో సమన్వయం చాలా ముఖ్యం. ముఖ్యంగా మోసం, నకిలీ పత్రాల కేసులలో దోష నిరూపణ రేటు పెంపు ద్వారా ప్రజలలో విశ్వాసం పెరుగుతుంది అని అన్నారు. అలాగే జోనల్ డీసీపీలు ప్రతి నెలా పీపీలతో సమీక్షా సమావేశాలు నిర్వహించి, పెండింగ్ ట్రయల్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, బెయిల్ రద్దు, సెక్షన్ 107 బిఎన్ఎస్ ఎస్ (ప్రాపర్టీ అటాచ్‌మెంట్) కేసులపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సీపీ అవినాష్ మోహంతీ విశేష కృషి చూపిన అధికారులకు ప్రశంస పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు.ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ పి.శైలజ మాట్లాడుతూ..పోలీస్ ప్రాసిక్యూషన్ శాఖల మధ్య సమన్వయం పెరిగితే దోష నిరూపణ రేటు పెరిగి, న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం బలపడుతుందని పేర్కొన్నారు. డిప్యూటీ డైరెక్టర్ డా. పి.మంజులా దేవి మాట్లాడుతూ.."రివార్డ్ మేళాలు" అధికారులు ఉత్తేజంగా పనిచేయడానికి ప్రేరణనిస్తాయని అన్నారు. టి ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ పి.శైలజ, డిప్యూటీ డైరెక్టర్ డా.మంజులా దేవి, డీసీపీ (క్రైమ్స్) ముత్యం రెడ్డి, మాధాపూర్ డీసీపీ రితిరాజ్, మెడ్చల్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి, శంషాబాద్ డీసీపీ బి.రాజేష్, రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్, వుమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ మృతి బాధాకరం.

- ఆయన లేని లోటు తీర్చలేనిది.

- బషీరాబాద్ మండల బీసీ సంఘం అధ్యక్షులు నరేందర్.

- హరీష్ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి.



లోకల్ గైడ్/ తాండూర్: బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మృతి బాధాకరమని బషీరాబాద్ మండల బీసీ సంఘం అధ్యక్షులు నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో సత్యనారాయణ రావు మృతిచెందిన విషయం విధితమే. ఈ విషయాన్ని తెలుసుకున్న నరేందర్ శనివారం ఎమ్మెల్యే హరీష్ రావు సొంత నివాసానికి చేరుకొని సత్యనారాయణ రావు చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణరావు లేని లోటు ఎవరు తీర్చలేనిదని అన్నారు. భగవంతుడు ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ కుటుంబంలో ఉన్న అందరికీ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రార్థించారు.

## కావడిగుండ్ల గ్రామంలో అమరవీరుల సభ - ర్యాలీ




అశ్వారావుపేట : లోకల్ గైడ్ : సిపిఐ యంఎల్ మాస్ లైన్ అశ్వారావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కావడిగుండ్ల గ్రామంలో అమరవీరుల సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ముందుగా గ్రామంలో అమరవీరుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం కంగాల కల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేకించి 58 ఏండ్ల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమంలో ప్రజల కోసం ఈ దేశంలో ప్రజాతంత్ర, సోషలిస్టు విప్లవం కోసం పోరాడి ఎందరో ప్రాణాలర్పించారన్నారు. భారత దేశంలో వర్గ పీడన, దోపిడీ, కులవ్యవస్థ, మతాలు, మూఢనమ్మకాలు, సాంఘిక, రాజకీయ అసమానతలు, ఆర్థిక అంతరాలు పోవాలని, మనిషిని మనిషి పీడించే సమాజం అంతరించి నిండైన, మెండైన ప్రజాస్వామిక సమాజం రావాలని, సోషలిస్టు సమాజం స్థాపించాలనే ఆశయాన్ని ఎందరో నాయకులు పుణికి పుచ్చుకున్నారన్నారు. ఆ ఆశయం వెలుగులో వారు యావత్ జీవితాన్ని సమాజ మార్పు కోసం వెచ్చించారని, ప్రజలను కూడగట్టి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించారని, పార్టీ అరుణ పతాకాన్ని సమర పతాకంగా నిలబెట్టారన్నారు. ప్రజలను ఉద్యమశీలురుగా తీర్చిదిద్ది, ఎందరో కార్యకర్తలను ఉద్యమ కారులుగా, రాజకీయవేత్తలుగా తీర్చిదిద్ది, ముందుకు నడిపించారన్నారు. నిర్భంధాలను, కుట్ర కేసులను, ప్రభుత్వ పోలీసు, భూస్వామ్య, పెట్టుబడిదారీ వర్గాల దాడులను ఎదుర్కొని ఉద్యమాన్ని నిలబెట్టారని, రైతు, కూలీ, కార్మిక, విద్యార్థి, మహిళా, యువజన, మేధో రంగాలలో కృషి చేసి ఎందరినో రాజకీయ, సిద్ధాంత శీలురుగా తీర్చిదిద్దారన్నారు. వారి ఉన్నత ఆశయాలను ముందుకు తీసుకు పోవాలని వారి రాజకీయ, సిద్ధాంత కృషిని, ఆచరణ శీలతను మరింత మెరుగ్గా, కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసుకుని విప్లవ కృషిని, వారి త్యాగనిరతినీ ఉన్నతంగా కొనసాగిస్తామంటూ ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ యంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, నాయకులు బాడిస లక్ష్మణ్ రావు, గొంది లక్ష్మణ్ రావు, కంగాల భూలక్ష్మి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ యంఎల్ మాస్ లైన్ కావడిగుండ్ల, కన్నాయిగూడెం పంచాయతీల గ్రామ పార్టీ నాయకులు వాసం పోతురాజు, కంగాల కన్నయ్య, ఈదర మోహన్ రావు, మేణ్నీ సోమరాజు, తెల్లం సత్యం, కుంజా భీమయ్య, కొమరం చిన్న లక్ష్మి, సరియం లక్ష్మణ్ రావు, సోడెం లక్ష్ముడు, సన్యాసి పొట్టి, కంగాల సైదమ్మ, మడకం కృష్ణ, కొమరం భీమరాజు, కట్టి సత్తిబాబు, మడకం జోగారావు, జెడ్డి బుచ్చయ్య, కొమరం సింగమ్మ, కారం వెంకటేష్, కంగాల వంగరావు, కొమరం లక్ష్మణ్ రావు, కారం నిలిమ, బన్నీ పార్వతి, మడివి వెంకటలక్ష్మి, ఆకుల రాజు, పోతన సురేష్, తెల్లం వెంకయ్య, కంగాల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'జల్ సంచయ్ జెన్ భగీదారి, తో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి.

మండల ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్.

**జల్ సంచయ్ జెన్ భాగీదారి పై అధికారులతో ఎంపిడిఓ ప్రత్యేక కార్యక్రమం.**



లోకల్ గైడ్, చౌదరిగూడెం.: గ్రామ పంచాయతీలలో నిర్దేశించిన ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలని ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు.శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో జెల్ సంచయ్ జెన్ భగీదారి పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నిర్దేశించిన ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ పనులను తప్పక చేయాల్సిందిగా సూచించారు. ప్రతి గ్రామపంచాయతీకి 10 మ్యాజిక్ సోఫిట్ లు, కమ్యూనిటీ సోప్ బిట్లు 10, డ్రైనేడ్ సోక్ పెట్లు 10, బోర్వెల్ రీఛార్జ్ పాయింట్లు 10,అలాగే పామ్ పాంట్స్ రూపు టాప్ స్ట్రక్చర్స్ నిర్మించాలని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై పిల్డ్ అడ్డిస్టెంట్లకు దిశా నిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన ప్రతి లబ్ధిదారులతో పీల్డ్ అసిస్టెంట్లు ప్రత్యక్షంగా సంబంధాలు కలిగి ఉండాలని కోరారు. గ్రామాల్లోని సమస్యల పరిష్కారంలో భాధ్యతగా పనిచేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్,మండల పంచాయతీ అధికారి శ్రీ హనుమంత్ రెడ్డి , ఏపీఓ ఇన్చార్జ్ నర్సింగరావు, ఈసి, లక్ష్మారెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్‌లో బీజేపీ బూత్ కమిటీ సమావేశం

### -దీపక్ రెడ్డి విజయం కోసం బూత్ స్థాయిలో వ్యూహం



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని రాజీవ్ నగర్ ప్రాంతంలో బీజేపీ బూత్ కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. సమావేశానికి బూత్ అజెండా ఇన్‌చార్జ్ రితేష్ రాథోడ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యం జూబ్లీహిల్స్ అభ్యర్థి దీపక్ రెడ్డి విజయం కోసం బూత్ స్థాయిలో వ్యూహాలను రూపొందించారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ నీలం శ్రీనివాస్ రాజ్, బూత్ అధ్యక్షులు రాజు (85), జ్యోతి (86), భాను ప్రసాద్ (88) తో పాటు అంజలి, కౌసల్య, లక్ష్మి, దివ్య, రాజీ, జనార్ధన, గిరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన ఎన్ఎస్ రెడ్డి (సికింద్రాబాద్) మాట్లాడుతూ..దీపక్ రెడ్డి విజయం కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలి అని పిలుపు నిచ్చారు. అలాగే నల్లూరి పట్టాభిరామ్, కన్నికంటి ప్రభాకర్, నరేష్, రమేష్, కృష్ణ, సందీప్, ప్రసాద్, మాధవి, వెంకట్ పాల్గొని కార్యకర్తలకు ఉత్సాహం నింపారు.

## మాదకద్రవ్యాల వినియోగం అత్యంత ప్రమాదకరం



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): మాదకద్రవ్యాల వినియోగం అత్యంత ప్రమాదకరమని ఐసిడిఎస్ శేర్లింగంపల్లి ప్రాజెక్టు సూపర్వైజర్ పద్మజ తెలిపారు. ఈ అలవాట్లకు ఎవరు బానిస కాకూడదని సూచించారు. శనివారం మైలార్దేవ్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల వినియోగం - వాటి వల్ల జరిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ, పోలీస్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవ్ పల్లి పోలీసులు, ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎం లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్ సైన్స్ పై న్యాయవాదులకు అవగాహన తప్పనిసరి

జిల్లా న్యాయమూర్తి పీ వసంత్




కొత్తగూడెం న్యాయ విభాగం : లోకల్ గైడ్ :కోర్టు కేసులలో ఫోరెన్సిక్ సాక్ష్యం అనేది కీలకపాత్ర పోషిస్తుందని, న్యాయవాదులు దానిపై పక్కా అవగాహన కలిగి ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తి శ్రీ పీ వసంత్ తెలిపారు. శనివారం జిల్లా న్యాయవాదుల లైబ్రరీ హాల్‌లో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ ఎల్ పీఏ) ఆధ్వర్యంలో "కోర్టు కేసులలో ఫోరెన్సిక్ సాక్ష్యం ప్రాముఖ్యత" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా పాల్గొన్న ప్రో-బ్లాక్ డైరెక్టర్ శ్రీ మోహన్ ఎర్రగోళ్ల మాట్లాడుతూ,భారత సాక్ష్య చట్టంలో ఫోరెన్సిక్ సైన్స్‌కు ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ,నేటి రోజుల్లో ఫోరెన్సిక్ పరిశోధనల అవసరం మరింత పెరిగిందని తెలిపారు. న్యాయవాదులు ఈ రంగంలో నేర్చుకోవాల్సిన నైపుణ్యాలను ప్రస్తావిస్తూ పాలిగ్రఫీ టెస్ట్,ఫింగర్ ప్రింట్ అనాలసిస్, నార్కో అనాలిసిస్, హ్యాండ్ రైటింగ్ అనాలసిస్, సంతకం ధృవీకరణ వంటి అంశాల్లో పూర్తి సవివరమైన అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు విశిష్ట అతిథులుగా అదనపు జిల్లా జడ్జి ఎస్ సరిత, న్యాయమూర్తులు ఎం రాజేందర్, కె కిరణ్‌కుమార్, కె కవిత, కె సాయిశ్రీ, స్పెషల్ జ్యుడిషియల్ సెంకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు తదితరులు హాజరయ్యారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పీ ఏ జిల్లా కన్వీనర్లు జే గోపికృష్ణ, సుంకర భానుప్రియ, సీనియర్ న్యాయవాదులు పోసాని రాధాకృష్ణమూర్తి, జే శివరామ్ ప్రసాద్, విజయ్ భాస్కర్ రెడ్డి, పి నాగేశ్వరరావు, గంట వీరభద్రం, కిలారు పురుషోత్తం, గాజుల రామమూర్తి, బీ చిరంజీవి, నల్లమల ప్రతిభ, లక్ష్మి సరిత, కాసాని రమేశ్, సహానజు పర్వీన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అడపాల మహాలక్ష్మి, యెర్రా కామేష్, సాధిక్ పాషా, ఎర్రపాటి కృష్ణ, మారపాక రమేష్, అంబటి రమేష్, దొడ్డా సామంత్, మేకల దేవేందర్, పాల రాజశేఖర్, పగిడిపల్లి శ్రీకాంత్, వడ్లకొండ హరిప్రసాద్, ఇందిరా ప్రియదర్శిని, బేబీ షామిలి, దారావత్ రాధాకృష్ణ, యాస యుగేందర్ తదితర న్యాయవాదులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశంలినిరుద్యోగుల సమస్యను పరిష్కరించలేదు



హైదరాబాద్ నంబర్ 1 : (లోకల్ గైడ్ ప్రతినిధి)స్రోలింగ్ పాయింట్స్ అహనా పెళ్ళంట మాట బిఆర్ ఎస్ కి సరిగ్గా సరిపోతుంది కేటీఆర్ సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపారు కేబినెట్ లో ఐదేళ్లు మహిళ మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బిఆర్ఎస్ పార్టీది జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లే బిఆర్ఎస్ తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీ హిల్స్ లో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టింది బీజేపీ బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బిఆర్ ఎస్ సహకరించింది బిఆర్ఎస్ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టింది ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో కేసిఆర్ పాత్ర ఉంది రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్



వరకు కేసీఆర్ బీజేపీకి మద్దతు ఇచ్చారు డబ్బుతో ఓట్లను కొలవడమన్నది అనైతిక చర్య ఐదు వేలు తీసుకోండి బిఆర్ఎస్ కి ఓటేయండి? కేటీఆర్ మాట ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్య ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశాం హామీలను అమలు చేసి ఓట్లు అడుగుతున్నాం రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీది పదేళ్ల పాలనలో కేసిఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన నాయకులు, కార్యకర్తల సమావేశంలో

-పాల్గొన్న అధ్యక్షులు రమేష్ యాదవ్, జిఎస్ పటేల్ కృష్ణ, విపి నర్సింగ్ ముదిరాజ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి సుధాగాని హరిశంకర్ గౌడ్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పి) ప్రధాన నాయకులు, ముఖ్య నాయకుల సమావేశం మియాపూర్ ఆల్విన్ చౌరస్తాలో ఉన్న టీఆర్పి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి శేరిలింగంపల్లి టిఆర్పి పార్టీ అధ్యక్షుడు రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ, ఉపాధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్ ప్రధాన అతిథులుగా హాజరై అధ్యక్షత వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న మొత్తం పది డివిజన్ లలో పార్టీ స్థాయి బలోపేతం చేయాలని, వార్డు స్థాయి నుండి డివిజన్ స్థాయికి కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పార్టీ విస్తరణ, బలపరచడం, ప్రజా సమస్యల పరిష్కారాని కి టిఆర్ నాయకులు, కార్యకర్తలు నిబద్ధతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రమేష్ యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణలో బీసీ సమాజానికి 42 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం ఆగదు, సామాజిక న్యాయం, రాజకీయ న్యాయం సాధించే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి అని, ప్రజా సమస్యలపై ప్రతి డివిజన్ స్థాయిలో టిఆర్పి స్వరం మారాలి అని పేర్కొన్నారు.ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ మాట్లాడుతూ..పార్టీ బలోపేతానికి యువత ముందుకు రావాలని, ప్రజలలో అవగాహన కల్పించేందుకు డోర్ టు డోర్ ప్రచారం చేపట్టాలని సూచించారు. ఉపాధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్ మాట్లాడుతూ..బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల హక్కుల కోసం టిఆర్పి పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ ముఖ్య నాయకులు మాట్లాడుతూ..తమ తమ డివిజన్ లలో కమిటీలు ఏర్పాటు చేసేందుకు బాధ్యతలు స్వీకరించారు. త్వరలోనే ప్రతీ డివిజన్‌లో ప్రజా సమావేశాలు, సభ్యత్వ విస్తరణ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ శేరిలింగంపల్లి నాయకత్వం ప్రజాశక్తిని ఏకం చేసి బీసీ హక్కుల సాధన దిశగా ఇది తొలి అడుగు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గడిల నాగేష్, మన్నె వెంకటేష్ ముదిరాజ్, ఫోనుగోటి సందీప్, పి.యాదయ్య చాగంటి శ్రీనివాస్, వై.రాజు, వంగపల్లి కుమార్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని ముఖ్య నాయకుల సమావేశం విజయవంతం చేశారు.

## బుగ్గ రామ లింగస్వామి జాతర పోస్టర్ ఆవిష్కరణ




ఇబ్రహీంపట్నం ( లోకల్ గైడ్ ): ఈనెల 5 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఆరుట్ల బుగ్గరామలింగేశ్వర స్వామి జాతరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్రెడ్డి రంగారెడ్డి తెలిపారు . శనివారం బుగ్గ రామలింగ స్వామి (బుగ్గజాతర) ఉత్సవాల వాల్ పోస్టర్ అయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు ఆరుట్ల మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, గుడిమల్ల చంద్రయ్య మార సురేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు, కోరే బాబు, పాండాల శ్రీనివాస్ రావు, నాగరాజు, భాస్కర్ రైనా, ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.

### - తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.



లోకల్ గైడ్/ తాండూర్: గత అసెంబ్లీ ఎన్నికల్లో కురువ సంఘానికి ఏదైతే మాట ఇచ్చామో. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తాండూర్ పట్టణంలోని బైపాస్ రోడ్ సమీపంలో శ్రీ బీరప్ప స్వామి దేవాలయ ప్రారంభోత్సవం మరియు రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించే కుర్వ భవన్ కు ప్రభుత్వ చీఫ్ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే మాట్లాడుతూ...మీ ఎమ్మెల్యే అందరివాడు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు.పదేళ్లలో జరగని అభివృద్ధి ఏడాదిన్నర కాలంలో చేసి చూపిండు.ఇప్పుడు, ఎప్పుడు మనందరం ఎమ్మెల్యేకు అండగా ఉండాలి అని హితవు పలికారు. అదేవిధంగా బి.సి రిజర్వేషన్ల కోసం అందరం కలిసి పనిచేద్దాం అని అన్నారు.వెనుకబడిన మన గొల్ల కుర్వలు విద్య, రాజకీయ, వ్యాపార



రంగాల్లో రాణించాలి.ఓ కుర్వ బిడ్డగా నా ఊరు సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే, ఈ రోజు ప్రభుత్వ విప్ గా మీ ముందున్నా అని స్పష్టీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీయంఆర్ గారు మాట్లాడుతూ...అందరికి సమయాన్ని బట్టి ఇచ్చిన మాట నెరవేరుస్తాం అని చెప్పా, నేడు చేసి చూపించాము.గొల్ల కురువలంటే కేవలం పశుపాలకులుగా మాత్రమే కాకుండా, భారతదేశ చరిత్రలో ప్రసిద్ధిగాంచిన విజయనగర సామ్రాజ్య నిర్మాతలైన హరిహర బుక్కరాయుల వంశస్థులు రాజ్యలు పాలించిన చరిత్ర యాదవులది అని స్పష్టం చేశారు.శివుని చేతిలో ఉండే ఢమరుకం, మన యాదవ సోదరులు వాహించే ఒగ్గు డోలుకు ప్రతిక డోలు నుంచే ఢమరుకం పుట్టుకొంచింది.కుర్వలకు మెసం చేయడం, అబద్దాలు చెప్పడం రాదు పాడి పరిశ్రమను నమ్ముకొని జీవనం సాగించే గుణం మీది.ధర్మం, న్యాయం ఎటువైపు ఉంటే అటు వైపు నిలబడే జాతి మన గొల్ల కుర్వ జాతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, కుర్వ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం, గొల్ల, కురువ సంఘం నాయకులు, గొల్ల, కురువ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ
ఆదివారం -02- నవంబర్,- 2025

## రైతుల కోసం లక్షా పదహారు!
## త్రివేణి డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి
# పుట్టినరోజు వేడుకల్లో సేవా కార్యక్రమం



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి: త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్, ఆధ్యాత్మిక వేత్త డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి పుట్టినరోజు వేడుకలు శనివారం మియాపూర్‌లోని త్రివేణి స్కూల్ ప్రాంగణంలో ఉత్సాహంగా జరిగాయి. విద్యార్థుల కేరింతలతో స్కూల్ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆయన ప్రేరణతో రైతుల సహాయార్థం రూ.1,00,116 నిధులు సేకరించారు. త్రివేణి విద్యాసంస్థల అన్ని బ్రాంచీల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వచ్ఛందంగా సాయం అందించారు. సేకరించిన మొత్తాన్ని త్వరలో తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారిని కలిసి రైతుల సంక్షేమ నిధికి అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం అయ్యప్ప మాలలో ఉన్న డా. వీరేంద్ర చౌదరి, విద్యార్థుల మధ్య పర్యావరణహిత పుచ్చకాయ కేక్‌ను కోసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు మన దేశానికి మూలాధారం అని, ఆయనను ఆదుకోవడం మన అందరి బాధ్యత అని, విద్యార్థులు ఈ విధమైన సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం గర్వకారణమని తెలిపారు. కార్యక్రమంలో త్రివేణి సెంట్రల్ టీమ్, జోనల్ ఇన్‌చార్జీలు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



# నేడే ఎన్ జి కళాశాలలో సదర్ సమ్మేళనం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) నల్లగొండ ఎన్ జి కాలేజ్ మైదానంలో నవంబర్ 2న. జరగనున్న యాదవుల సదర్ సమ్మేళనం సందర్భంగా, యాదవుల సదర్ ఉత్సవ సమితి అధ్యక్షులు మద్ది శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు గాంధీనగర్ యాదవ సంఘం భవన్లో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.

# ఐక్యతను చాటెందుకు రన్ ఫర్ యూనిటీ.

- బంట్వారం ఎస్ఐ విమల.

- సర్దార్ వల్లభాయ్ పటేల్ నేటి తరానికి ఆదర్శం.



లోకల్ గైడ్/బంట్వారం: దేశ,సమైక్యత,సమగ్రతల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని బంట్వారం మండల ఎస్ఐ విమల అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని, శుక్రవారం ఉదయం మండల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదిన సందర్భంగా "రన్ ఫర్"యూనిటీ" పేరుతో బస్టాండ్ నుండి సుధాకర్ గౌడ్ ఫంక్షనల్ వరకు పరుగు,నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విమల మాట్లాడుతూ...సర్దార్ వల్లభాయ పటేల్ జయంతిని ఐక్యత దినోత్సవంగా నిర్వహించుకుంటామని, దేశానికి దిశ,నిర్దేశం చేసిన ఆయన చిరస్మరణీయుడని,అన్నారు. అనంతరం "రన్ ఫర్ యూనిటి" ప్రారంభించారు.దీనిలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు. ఉత్సాహంగా పాల్గొనడానికి వచ్చిన యువతకు ఎస్సై విమల, అభినందనలు, తెలియజేస్తు..ప్రజలందరిని ఐక్యంగా ఉంచాలనే ఆయన ఆశయం నేటికి మనందరికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ఈ రన్ ఫర్ యూనిటిలో పాల్గొనడం ద్వారా, మనం సర్దార్ వల్లభాయ్ పటేల్ వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా, భవిష్యత్తు తరాలకు ఐక్యత సందేశాన్ని అందిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీ నాయకులు, యువకులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# కామ్రేడ్ సామినేని రామారావుకి సీపీఎం మండల కమిటీ ఘన నివాళి



చర్ల : లోకల్ గైడ్ :ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఎం రాష్ట్ర నాయకులు రైతు సంఘం ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామినేని రామారావుకు సీపీఎం చర్ల మండల కమిటీ సంతాపం ప్రకటించి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మంచి కమ్యూనిస్టు నాయకుడైన సామినేని రామారావు అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి ప్రజల పక్షాన అండగా ఉండి సుదీర్ఘ కాలం పాటు సీపీఎం పార్టీకి సేవలందించిన వ్యక్తి అని, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి అనేక బాధ్యతలను పనిచేస్తూ ప్రజల కొరకు పరితపిస్తూ ఉండేవాడని, ప్రజా ప్రతినిధిగా, సర్పంచ్ గా క్రమశిక్షణ కలిగిన నేతగా ఉండేవారని, అలాంటి మచ్చలేని వ్యక్తిపై దుండగులు దాడి చేసి చంపేసి స్థానిక ఎలక్షన్లో ఓడిపోతామని భయంతో కొంతమంది హత్యా రాజకీయాలు చేస్తూ కమ్యూనిస్టు బయప ఖమ్మం జిల్లాలో ఇలాంటి హత్య రాజకీయాలు చేయడం సరైనది కాదని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారం నరేష్, దొడ్డి హరి నాగవర్మ, తాటి నాగమణి, పొడుపుగంటి సమ్మక్క, కొరతల వరలక్ష్మి, శ్యామల కాంతయ్య, పూనెం సత్యనారాయణ, కుర్సం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను
## తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్




కొత్తగూడెం : లోకల్ గైడ్ : ఆర్ డీ వో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ శనివారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శనివారం సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కొత్తగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారి డి. మధు, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిల
## విడుదలలో జాప్యం ఎందుకు...ఏఐఎస్ఎఫ్..?

విద్యార్థులకు ఓటు హక్కు లేదని నిర్లక్ష్యమా...జిల్లా కార్యదర్శి....?

ఇది బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ముమ్మాటికి చదువుకు దూరం చేసే కుట్రే... సంతోష్...?




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):విద్యార్థుల ఫీజు బకాయిలు అడుగుతే కాలేజీలపై విజిలెన్స్ దాడులా,ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ డిమాండ్,హనుమకొండ :ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నయీం నగర్ లో తక్షణం ఫీజు బకాయిలు విడుదల కోరుతూ భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాష బోయిన సంతోష్ మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నటువంటి కాలేజీలల్లో 8,300. వేల కోట్లకు పైగా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడం బాధాకరం అని గత నాలుగేళ్లుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులను కాలేజీ యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన కనీసం విద్యార్థుల సమస్యలపై స్పందించే అవకాశం లేదానీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూస్తున్నామని, మా ఫీజులు మాకు చెల్లించండి అని విద్యార్థులు రోడ్లు ఎక్కుతుంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాసంస్థలపై విజిలెన్స్ దాడులు చేస్తామని బెదిరించటం దుర్మార్గపు చర్య అని భాషబోయిన సంతోష్ అన్నారు.ఇద్దరు మంత్రులు ఉన్నా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కనీసం విద్యార్థుల సమస్యలు తీర్చేందుకు ఆలోచన చేసే పరిస్థితి లేదని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే ఏఐఎస్ఎఫ్ చూస్తూ ఊరుకోదని, తక్షణమే స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలవిడుదల చేయాలనీ . లేనియెడల ఎమ్మెల్యే ఇళ్లను మంత్రుల ఇళ్ళను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఒట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, జక్కుల భానుప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి బుజ్జి జ్యోతి, జిల్లా సమితి సభ్యులు సిపతి వినయ్, చరణ్ గౌడ్, రాజు, రమేష్, రమ్య, సృజన, సౌమ్య లతోపాటు తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు చొరవ చూపాలి- చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): సౌత్ జోన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి, ప్రాజెక్ట్స్ నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జీ హెచ్ యం సి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జోనల్ కమిషనర్ సొలిపేట శ్రీనివాస్ రెడ్డి శనివారం రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని శాస్త్రిపురం ఆర్ ఓ బీ, బంరుక్ నూ దౌల చెరువు, మైలర్ దేవుపల్లి లోని కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో అధికారులతో కలిసి



పర్యటించారు.అనంతరం కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అధికారులతో సమావేశం నిర్వహించి పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రాజెక్ట్స్ నిర్మాణ పనుల పురోగతిపై అధికారుల తో ఆరాతీసి వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... జోన్ పరిధిలోని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న శాస్త్రిపురం ఆర్ఓబి, కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, బంరుఖ్ నూ దౌల చెరువు అభివృద్ధి, ప్రాజెక్ట్స్ నిర్మాణ పనులను పరిశీలించామన్నారు. సాంకేతిక సమస్యలను అధిగమించి సాధ్యమైనంత త్వరలో నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పర్యటనలో.... రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, చార్మినార్ జోన్ ప్రాజెక్ట్స్ ఎస్ ఈ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ ఈ ఈ సతీష్ రెడ్డి, రాజేంద్రనగర్ సర్కిల్ ఈఈ నరేందర్ గౌడ్, టౌన్ ప్లానింగ్, స్పోర్ట్స్, పారిశుద్ధ్య విభాగం అధికారులు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరుకున్న వాహనాలు.

- పాడైన వాహనాలకు రిపేర్లు చేహిస్తాం.

- తాండూర్ మున్సిపల్ కమిషనర్ యాదగిరి.




లోకల్ గైడ్/ తాండూర్: తాండూరు మున్సిపల్ కు సంబంధించి వివిధ రకాల వాహనాలు తిరిగి కార్యాలయానికి చేరుకున్నట్లు కమిషనర్ యాదగిరి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత రెండేళ్లుగా ఎక్కడపడితే అక్కడ వదిలేసినటువంటి ఆటోలు, ట్రాక్టర్లు, పలు రకాల వాహనాలు తాండూరు మున్సిపల్ కొత్త కార్యాలయానికి తీసుకొచ్చామని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ఈ వాహనాలు రోడ్ల పైన, మెకానిక్ షెడ్లలో పడి ఉన్నాయి. శ్రీయుత కమిషనర్ పురపాలక సంఘం ప్రత్యేక దృష్టి సారించి ,వాహనాలను రప్పించారు. మరమతులకు నోచుకోని వాహనాలను తక్షణమే కార్యాలయానికి తీసుకురావాలని సానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్లను సీరియస్ ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే ఒక్కొక్క వాహనం కార్యాలయానికి చేరుకునేల తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.కాగా అదనపు కలెక్టర్ శ్రీయుత అనుమతితో వాహనాలను మరమ్మతులు చేయించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## చుంచుపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వనమా జన్మదిన వేడుకలు



చుంచుపల్లి : లోకల్ గైడ్ :కొత్తగూడెం అభివృద్ధి ప్రదాత, బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు జన్మదిన సందర్భంగా చుంచుపల్లి మండలంలోనీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గానికి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన వనమా గారు కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఎంతోమంది నాయకులను తయారుచేసిన ఘనత మాజీ మంత్రి వనమాకి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మిడి రమాకాంత్, పెయింటర్ రాజేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, నవతన్, మాజీ ఉప సర్పంచలు దుర్గేష్, శ్రీహరి, నాయకులు రాజా, పోకల నగేష్, గోవిందు, శివ, కనుకుంట్ల రవి, బబ్లు, గద్దం వెంకటేశ్వర్లు, పులి, మల్లయ్య, శంకర్, గోపి, జంపన్న, తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాప్ వచ్చింది..ఉద్యోగం పోయింది..?



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):మహబూబ్‌నగర్ జిల్లా రాంనగర్ బాలికల ఉన్నత పాఠశాలలో పీఈటీ గా పనిచేస్తున్న పుష్ప పేరుతో ఆమె భర్త ఇటీవల మద్యం టెండర్ వేయగా వారికి ధర్మపూర్ వైన్‌షాప్ లక్కీ డిప్‌లో దక్కింది. ఇందుకు సంబంధించి పుష్ప అధికారుల సమక్షంలో సంతకం చేసి తదనంతర ప్రక్రియను సైతం పూర్తి చేశారు. అయితే ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు మద్యం టెండర్లు దక్కించుకోవడానికి అర్హులు కాదని నిబంధనలు ఉండడంతో ఓ వ్యక్తి టెండర్ల ఖరారు రోజునే అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ అంశం మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ నేపథ్యంలో అధికారులు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని విచారణ జరిపారు. పీఈటీ పుష్ప మద్యం టెండర్ల దాఖలు నుంచి షాపు దక్కేవరకు చేసిన ప్రక్రియలకు సంబంధించి అన్ని ఆధారాలు సేకరించి నివేదించగా పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ ఇవాళ పీఈటీని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## వరద ప్రభావిత ప్రాంతాలలో
## లబ్ధిదారులకు భోజనాలు,గుడ్లు పంపిణీ....ఐసిడిఎస్ శాఖ

హనుమకొండ జిల్లా

అంగన్వాడీ కేంద్రాల సంక్షేమ అధికారి జయంతి...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ : ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరద ముంపుకు గురైన అమరావతి నగర్, గోపాల్ పూర్ లలోని రెండు అంగన్వాడీ కేంద్రాలను జిల్లా సంక్షేమ అధికారి జయంతి శనివారం సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాలలో బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు అందించే ఆహార పదార్థాలను పరిశీలించారు. ఆహార పదార్థాలకు ఎలాంటి నష్టం జరగలేదని, నీటి ముంపు కారణంగా కొన్ని రికార్డులు జవహర్ కాలనీలో దెబ్బతిన్నాయని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల లబ్ధిదారులకు అక్షయపాత్ర ద్వారా వేడిగా వండిన భోజనాలతో పాటు గుడ్లను ఇంటింటికి తిరిగి అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్తంగా ఉంటూ సేవలు అందించాలని అంగన్వాడీ టీచర్లకు జిల్లా సంక్షేమ అధికారి జయంతి సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరద ప్రభావిత ప్రాంతాలలో చిన్నారులకు బాలామృతం, లబ్ధిదారులకు వేడి భోజనంతోపాటు గుడ్లు అందజేస్తున్నట్లు తెలిపారు.



## తాళాలు వేసిన ఇల్లే టార్గెట్, బెట్టింగ్ యాప్ లలో పైసలు పోగొట్టుకొని, దొంగతనాలు అలవర్చుకున్న డిగ్రీ విద్యార్థి




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ రాత్రి వేళల్లో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని పట్టుకున్న కాకతీయ యూనివర్సిటీ పోలీసులు, బెట్టింగ్ యాప్లకు బానిసై, పైసలు పోగొట్టుకుని, అప్పులు తీర్చలేక దొంగతనాలు చేయడం ప్రారంభించిన వ్యక్తి, రాత్రి వేళలో తాళం వేసిన ఇల్లు టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నాడని, సవాల్ గా మారిన ఇట్టి దొంగను, కేయూ పోలీసులు ఛాలెంజ్గా తీసుకొని వ్యక్తిని పట్టుకున్నామని కె.యు సి ఐ రవికుమార్ తెలిపారు... ఈ కార్యక్రమంలో ఎస్సై, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం ఎపెక్స్ డయాగ్నటిక్స్
## ధినేత కిషోర్ కుమార్ రెడ్డి గారి 48వ జన్మదిన వేడుక




ఖమ్మం జిల్లా, లోకల్ గైడ్:-ఖమ్మం ఎపెక్స్ దయాగ్నటిక్స్ అధినేత కిషోర్ కుమార్ రెడ్డి 48వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ హాస్పటల్ సిబ్బంది మరియు బంధుమిత్రులతో ఘనంగా పుట్టినరోజు వేడుక నిర్వహించడం జరిగింది.ఈరోజు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ మరియు అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది.ఈ పుట్టినరోజు జరుపుకుంటున్న కిషోర్ కుమార్ రెడ్డి ప్రజలకు ఎంతో మేలైన సర్వీస్ అందజేస్తూ సోషల్ సర్వీస్ భాగం లో కూడా ముందు ఉంటూ ఎంతోమంది ఆత్మీయులను ఏర్పరచుకొని మరియు సిబ్బందితో కూడా ఆదరణ పొందిన వ్యక్తిగా ఎన్నో మన్నలు పొంది ఇలాంటి పుట్టినరోజు ఇంకా మరెన్నో జరుపుకోవాలని ప్రజలకి అందుబాటులో సేవలు అందించాలని ప్రజలు కోరుకున్నారు...

## అమెరికా లేబర్ డిపార్ట్మెంట్ 'ఎక్స్' ప్రకటనపై సిపిఐ(యం) తీవ్ర ఖండన




విజయవాడ : అమెరికాలో నివసిస్తున్న భారతీయులపై నిందలు మోపుతూ అమెరికా లేబర్ డిపార్ట్మెంట్ 'ఎక్స్' లో ప్రకటన విడుదల చేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. దీనికి సంబంధించి శనివారం ఓ ప్రకటనను విడుదల చేసింది. హెచ్ 1 బి వీసా దుర్వినియోగం అవుతుందన్న నెపంతో భారతీయ విద్యార్థులు, ఉద్యోగులపై విద్వేషం రెచ్చగొడుతున్నారని సిపిఐ(యం) పేర్కొంది. తీవ్ర జాతీయ ఉన్మాదానికి ట్రంప్, ఆయన అనుచరులు ఆజ్యం పోస్తున్న తీరు గర్హనీయమని అన్నది. ప్రాజెక్ట్ ఫైర్వాల్ పేరిట లేబర్ విధానం ఆడిట్ నిర్వహిస్తూ మరోవైపు భారత్ పై విషం కక్కడం శోచనీయమన్నది. అమెరికా ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉన్న నేపథ్యంలో దాన్ని పరిష్కరించుకోవటానికి బదులు అమెరికా యువతను భారతీయులకు వ్యతిరేకంగా రెచ్చగొట్టడం అంతర్జాతీయ సౌహార్ధతకు భంగం కలిగిస్తుందని తెలిపింది. ఇంత జరుగుతున్నా, మన ప్రధాని గానీ, రాష్ట్ర ముఖ్యమంత్రి గాని స్పందించకపోవడం అవమానకరం అని తెలిపింది. మౌనంగా ఉండటం అంటే లక్షలాదిమంది భారతీయ విద్యార్థులకు, ఉద్యోగులకు అన్యాయం చేయటమేనని సిపిఐ(యం) స్పష్టం చేసింది. ట్రంపు పదేపదే మన ఆత్మగౌరవంపై దెబ్బ కొడుతున్నా మోడీ చంద్రబాబులు మౌనంగా ఉండటం గర్హనీయమన్నది. చంద్రబాబు చొరవ తీసుకొని భారతీయ విద్యార్థులు, ఉద్యోగులకు తగిన భద్రత, భరోసా కల్పించేందుకు అమెరికా ప్రభుత్వంతో మోడీ ప్రభుత్వం ద్వారా రాయబారం నెరపి తక్షణ ఉపశమనం కల్పించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. అమెరికా లేబర్ డిపార్ట్మెంట్ ఈ యాడ్ను ఉపసంహరించుకునేటట్లు ఒత్తిడి తేవాలని సిపిఐ(యం) కోరుతున్నదని పేర్కొంది.

## తొక్కిసలాట ఘటన

### మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్గ్రేషియా



కాశీబుగ్గ (శ్రీకాకుళం) : శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటన జరగడం విచారకరమని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి రూ.2 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 చొప్పున ఎక్స్గ్రేషియా ఇవ్వనున్నట్లు తెలిపారు. కాగా శనివారం ఉదయం 11.30 గంటల సమయంలో ఈ తొక్కిసలాట జరిగింది. " ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాకుళం జిల్లాలో గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన బాధాకరం. తమ కుటుంబ సభ్యులను కోల్పోయినవారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా " అని మోడీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఈ ఘటనపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా స్పందిస్తూ %ొ% " తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా " అని విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఎపి సిఎం చంద్రబాబు నాయుడు, ఏపీ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ్నారాయణ రెడ్డి, ఎపి హెూం మంత్రి అనిత దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు.

## ప్రజాస్వామ్య దేశాల్లో హింసకు చోటు లేదు




పాట్నా : త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బీహార్లోని మొకామాలో గురువారం జరిగిన ఎన్నికల ప్రచారంలో జన సురాజ్ పార్టీ కార్యకర్తలకు, ఎన్డిఎ కూటమి కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణల్లో జన సురాజ్ పార్టీ కార్యకర్త దులార్ చంద్ యాదవ్ చనిపోయాడు. ఈ ఘటనను రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జెడి) నేత తేజస్వియాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశాల్లో హింసకు చోటు లేదు. ఆయుధాలతో 40 - వెహికల్ కాన్వారు వెళ్లడం చూసి మేము ఆశ్చర్యపోయాము. ఎన్నికల సంఘం ఏం చేస్తోంది? రాష్ట్ర పరిపాలన ఏం చేస్తోంది? దీనిపై ఇప్పటివరకు ఏం చర్యలు తీసుకున్నారు? అక్కడ హత్య జరిగింది. దీనికి సాక్షులు చాలామంది ఉన్నారు. కానీ పరిపాలన మాత్రం ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తోంది. నిశ్శబ్దంగా ఉంది. ఈ ఘటనపై దర్యాప్తు లేదు. గూండాలను రక్షిస్తున్నదెవరు? అని ఆయన ప్రశ్నించారు. కాగా, ఈ ఘటనపై లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు జన్శక్తి జనతాదళ్ (జెజెడి) చీఫ్ తేజ్ ప్రతాప్యాదవ్ స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఎవరికీ భద్రత లేదు అని ఆరోపించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం నిద్రపోతోంది అని తీవ్రంగా విమర్శించారు.

## 'దిల్ కీ బాత్'లో వేలాది మంది చిన్నారులతో ముచ్చటించిన మోడీ



రాయ్ పూర్ : దిల్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా శనివారం వేలాది మంది చిన్నారులతో ప్రధాని మోడీ ముచ్చటించారు. పుట్టుకతో వచ్చిన గుండె జబ్బులు కలిగిన చిన్నారులకు ఛత్తీస్గఢ్ నవ రాయ్ పూర్ అటల్ నగర్లోని శ్రీ సత్యసాయి సంజీవని ఆసుపత్రి వైద్యులు చికిత్స చేసి వారికి జీవితాన్నిచ్చారు. ఈ ఆసుపత్రిలో శనివారం జరిగిన 'గిఫ్ట్ ఆఫ్ లైఫ్' కార్యక్రమంలో ఈ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న 2,500 మంది చిన్నారులతో ప్రధాని మోడీ మాట్లాడారు. కాగా, ఈరోజు ఛత్తీస్గఢ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం (నవంబర్1). 2000 నవంబర్ 1న ఈ రాష్ట్రం ఏర్పడింది. దీంతో ఈ రాష్ట్రం ఏర్పడి పాతికేళ్లు పూర్తయింది. రాష్ట్ర అవతరణ రజతోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొననున్నారు. ముందుగా ప్రధాని నవ రాయ్ పూర్లో జరగనున్న రోడ్షోలో పాల్గొననున్నారు. ఆ తర్వాత రోడ్లు, పరిశ్రమలు, ఆరోగ్య సంరక్షణ, విద్యుత్ వంటి కీలక రంగాల్లో రూ. 14, 260 వేల కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభించడం చేస్తారు.

## ఎవరి తలరాత మారుస్తారో?




**బిహార్లో 17శాతానికి పైగా ముస్లిం ఓటర్లు**

**87 నియోజకవర్గాల్లో వీరి ప్రాబల్యం**

**28 మందిని రంగంలోకి దించిన కాంగ్రెస్, ఆర్జేడీ**

**కేవలం ఆరుగురితో సరిపెట్టిన ఎన్డీయే**

**'చీలిక'పై కమలం ఆశ.. 'ఏకీకరణ'పై కూటమి భరోసా**

**'పస్మాందా'కార్డుతో కమలం వ్యూహం**

**సీమాంచల్లో గట్టి పోటీ ఇవ్వనున్న ఎంఐఎం**

ఎన్నికల రణక్షేత్రంలో కులమే కేంద్ర బిందువైన బిహార్లో ముస్లిం ఓటర్లు సైతం పార్టీల గెలుపోటముల్లో క్రియాశీలకంగా మారారు. రాష్ట్రంలోని మూడోవంతు నియోజకవర్గాల్లో శాసించే స్థాయిలో ఉన్న వీరే ఫలితాలను తారుమారు చేయగల స్థితిలో ఉన్నారు. ముస్లిం-యాదవ్ ఫార్ములానే నమ్ముకున్న ఇండియా కూటమి వీరంతా తమకే అనుకూలమని భావిస్తోంది. డిప్యూటీ సీఎం పదవిని తమ వర్గానికి ఇవ్వకపోవడంతో వారిలో రగులుతున్న అసంతృప్తి జ్వాలలు ఏమాత్రం అగ్గిని రాజేయనున్నాయో తెలియాల్సి ఉంది. ముస్లిం ఓట్లు చీలకుండా చూసేందుకు తమను మహాగఠ్బంధన్లో చేర్చుకోవాలని ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన విన్నపాన్ని పెడచెవిన పెట్టడం ఇండియా కూటమికి పరీక్షగా మారింది. అదే సమయంలో, ముస్లింలలోని వెనకబడిన కులాల ఓట్లను రాబట్టుకునేందుకు ఎన్డీయే కూటమి చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలిస్తాయో చూడాలి.

### మైనారిటీ వంతెన దాటాల్సిందే..

బిహార్లోని మొత్తం 10.41 కోట్ల జనాభాలో 1.75 కోట్ల మంది ముస్లింలు అంటే 17.7 శాతం మంది. మొత్తంగా 243 అసెంబ్లీ స్థానాలకు గానూ 87 చోట్ల 20 శాతం కంటే ఎక్కువ ముస్లిం జనాభా ఉంది. మరో 47 స్థానాల్లో 15 నుంచి 20 శాతం మధ్య ముస్లింలున్నారు. ఈ పరిస్థితుల్లో అసెంబ్లీ ఎన్నికల రణరంగంలో పార్టీ ఏదైనా గెలుపు గుర్రం ఎక్కాలంటే మైనారిటీ ఓట్ల వంతెన దాటాల్సి ఉంటుంది. బిహార్ రాజకీయాల్లో మైనారిటీల ప్రభావం గురించి మాట్లాడాలంటే మొదట ప్రస్తావించాల్సింది రాష్ట్ర ఈశాన్య మూలన ఉన్న 'సీమాంచల్'ప్రాంతం గురించే. కిషన్గంజ్, అరియా, కతిహార్, పూర్ణియా జిల్లాల పరిధిలోని సుమారు 24 అసెంబ్లీ స్థానాల్లో రాజకీయం మొత్తం వీరి చుట్టూనే తిరుగుతుంది. కిషన్గంజ్ జిల్లాలో మైనారిటీల జనాభా ఏకంగా 70శాతం కాగా, అరియా, కతిహార్, పూర్ణియా జిల్లాల్లో 30-45శాతం వరకు ఉంది. అమౌర్, బైసి, జోకిహాట్, కోచాధామన్ వంటి నియోజకవర్గాల్లో 50-60శాతం పైగా వీరే ఉన్నారు.

### గత ఎన్నికలే గుణపాఠం

2020 ఎన్నికలు ఇక్కడి సమీకరణాలను పూర్తిగా మార్చేశాయి. అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం పార్టీ మహాగఠ్బంధన్ ఓట్లను చీల్చింది. ఏకంగా 5 చోట్ల అమౌర్, బైసి, జోకిహాట్, బహదూర్గంజ్, కోచాధామన్లలో జెండా ఎగరేసింది. ఈ ఐదు స్థానాల నష్టమే తేజస్వీ యాదవ్ను ముఖ్యమంత్రి పీఠానికి కేవలం 12,000 ఓట్ల తేడాతో దూరం చేసిందని రాజకీయ విశ్లేషకులంటున్నారు. ఎన్నికల్లో అత్యంత ప్రాధాన్యమున్న ముస్లిం ఓట్లు చీలకుండా చూసేందుకు మహాగఠ్బంధన్లో చేర్చుకోవాలని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ కోరినా ఆర్జేడీ స్పందించలేదు. దీంతో ఆయన తమ అభ్యర్థులను 8 చోట్ల నిలబెట్టారు. దీంతో, తమకున్న సొంత ముస్లిం ఓట్లతో పాటు యాదవ ఓట్లు దూరమవుతాయనే ఆందోళన ఆర్జేడీని వెంటాడుతోంది. ఎంఐఎంను చేర్చుకోవడంపై కాంగ్రెస్కు ఉన్న అయిష్టత మరో కారణం.

### ఏకీకరణను నమ్ముకున్న ఇండియా కూటమి

సీమాంచల్ వెలుపల, మైనారిటీలు 15- 25 శాతం వరకు ఉండే అనేక 'స్వింగ్'నియోజకవర్గాలు ఉన్నాయి. దర్భంగా, మధుబని (మిథిలాంచల్), సివాన్, గోపాల్గంజ్, తూర్పు చంపారన్, భగల్పూర్ వంటి ప్రాంతాల్లో వీరు ఒంటరిగా గెలిపించలేరు, కానీ వీరి ఓట్లు ఎవరికి పడితే వారే గెలుస్తారు. ఇక్కడే ఆర్జేడీ అజేయమైన ముస్లిం-యాదవ్ సమీకరణం బలంగా పనిచేస్తోంది. రాష్ట్రంలోని 17.7 శాతం ముస్లింలు, 14 శాతం యాదవులు కలిస్తే, అది దాదాపు 32 శాతం పటిష్టమైన ఓటు బ్యాంకుగా మారుతుంది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమిలోని కాంగ్రెస్, ఆర్జేడీ కలిసి 20 నియోజక వర్గాల్లో ముస్లిం అభ్యర్థులను నిలబెట్టారు. బీజేపీతో కలిసి ఉన్నందున ముస్లింలు తమతో కలిసిరారన్న కారణంతో జేడీయూ గతంలో 10 సీట్ల సంఖ్యను 6కు తగ్గించింది.

### చీలికపై నితీశ్ ఆశలు..!

నితీశ్ కుమార్ 'మహాగఠ్బంధన్'లో ఉన్నంత వరకు మైనారిటీ ఓటర్లకు అది సురక్షితమైన కూటమి. ఆర్జేడీ ముస్లిం-యాదవ్ ఓటు బ్యాంకుకు, నితీశ్ 'ఈబీసీ'ఓట్లు తోడై అది అజేయమైన కూటమిగా కనిపించింది. కానీ, నితీశ్ ఇప్పుడు బీజేపీ భాగస్వామిగా ఉండడంతో మైనారిటీ ఓటర్లు సందిగ్ధంలో పడ్డారు. నితీశ్ కుమార్, బీజేపీతో ఉన్నప్పటికీ, మైనారిటీలలోని అట్టడుగు వర్గాలైన 'పస్మాందా'(వెనుకబడిన కులాలు) ముస్లింలను ఆకట్టుకునే ప్రయత్నం దశాబ్దాలుగా చేస్తున్నారు. 'ఆర్జేడీ కేవలం అగ్రవర్ణ (అష్రాఫ్) ముస్లింలకే పెద్ద పీట వేసింది, పస్మాందాల అభివృద్ధికి మేమే పాటుపడ్డాం'అనేది నితీశ్, బీజేపీల ఉమ్మడి ప్రచారాస్త్రం. ఈ 'పస్మాందా'కార్డు ద్వారా మైనారిటీ ఓట్లలో 5-10శాతం చీల్చగలిగినా, అది అనేక నియోజకవర్గాల్లో మహాగఠ్బంధన్ గెలుపు అవకాశాలను దెబ్బతీస్తుంది

### ఎంఐఎం ఆత్మగౌరవ నినాదం

ఒవైసీ పార్టీ 'ఓటు బ్యాంకు'గా ఉండటానికి బదులు, 'సొంత రాజకీయ నాయకత్వం'కోసం పిలుపునిస్తోంది. 'మీరు ఎల్లప్పుడూ బీజేపీని ఓడించడానికే కాదు, మీ హక్కుల కోసం, మీ నాయకత్వం కోసం ఓటేయండి. ఆర్జేడీ, కాంగ్రెస్లు మిమ్మల్ని వాడుకున్నాయి'అనే అసదుద్దీన్ ఒవైసీ నినాదం సీమాంచల్లోని యువతను ఆకట్టుకుంటోంది. 2020 నాటి ప్రదర్శనను పునరావృతం చేసి, 10-15 శాతం ఓట్లు చీల్చగలిగితే..అది నేరుగా ఎన్డీయేకు లాభం చేకూరుస్తుంది.

## నేరమూ, శిక్ష రెండూ రద్దు!



దేశ అత్యున్నత న్యాయస్థానం ఒక అరుదైన తీర్పునిచ్చింది. రాజ్యాంగంలోని 142వ నిబంధన మేరకు తనకున్న ప్రత్యేక అధికారాలను వినియోగించి మరీ పోక్సో కేసులో నేరస్తుడిగా నిరూపితమైన వ్యక్తికి క్షమాభిక్ష ప్రసాదించింది. జైలుశిక్ష రద్దు చేసింది. ఆ వ్యక్తి నేరం చేసిన మాట వాస్తవమైనప్పటికీ తరువాత బాధితురాలిని పెళ్లి చేసుకోవడం.. పుట్టిన బిడ్డతో కలిసి సంసారం కొనసాగిస్తుండటాన్ని పరిగణలోకి తీసుకుని తామీ నిర్ణయానికి వచ్చినట్లు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మెసీలతో కూడిన బెంచ్ తీర్పునిచ్చింది.

### ఆసక్తికరమైన ఈ కేసు వివరాలు..

తమిళనాడుకు చెందిన కృపాకరన్ అనే వ్యక్తి 2017లో ఓ మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. న్యాయ విచారణ అనంతరం న్యాయస్థానం అతడికి ఐపీసీ సెక్షన్ 366 (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్) కింద ఒక నేరానికి ఐదేళ్లు, ఇంకోదానికి పదేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించింది. ఈ తీర్పును కృపాకరన్ మద్రాస్ హైకోర్టులో సవాలు చేశాడు. బాధితురాలిని తాను పెళ్లి చేసుకున్నానని, బిడ్డతో సంతోషంగా ఉన్నామని తెలిపాడు. కానీ 2021 సెప్టెంబరులో హైకోర్టు పిటిషన్ కొట్టేయడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. కృపాకరన్ చెబుతున్న విషయాలను నిర్ధారించుకునేందుకు సుప్రీంకోర్టు తమిళనాడు స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీని పురమాయించింది. బాధితురాలు కూడా కోర్టు ముందు ఒక అఫిడవిట్ దాఖలు చేస్తూ... తాను కృపాకరన్పై ఆధారపడ్డానని, అతడితోనే సంసారం చేయాలని తీర్మానించుకున్నానని స్పష్టం చేసింది. బాధితురాలి తండ్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సుప్రీంకోర్టు విచారణకు హాజరవడమే కాకుండా... కృపాకరన్ నేరాన్ని, శిక్షను రద్దు చేయడంపై తనకు ఎలాంటి అభ్యంతరమూ లేదని స్పష్టం చేశారు. తమిళనాడు లీగల్ సెల్ అథారిటీ ఉన్నతాధికారి కూడా కృపాకరన్, బాధితురాలు సుఖంగానే ఉన్నారని, సంసారం బాగానే గడుస్తోందన్న నివేదిక అందడంతో భార్యపిల్లలను బాగా చూసుకోవాలని, ఏ రకమైన ఇబ్బంది పెట్టినా తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తూ సుప్రీంకోర్టు అతడి నేరాన్ని, శిక్ష రెండింటినీ రద్దు చేసింది.

### సామాజిక సంక్షేమం కోసమే..

కృపాకరన్ కేసు తీర్పు సందర్భంగా సుప్రీంకోర్టు పలు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. "చట్టాలనేవి సామాజిక సంక్షేమం కోసమే" అన్న జస్టిస్ బెంజిమన్ కార్డోజో (అమెరికా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి) వ్యాఖ్యతోనే తీర్పును ప్రారంభించడం విశేషం. కృపాకరన్ చేసింది తీవ్రమైన నేరమే అయినప్పటికీ ఆ తరువాత జరిగిన పరిణామాలను, వాటి ప్రత్యేకతలను దృష్టిలో ఉంచుకుని తాము ఈ తీర్పునిస్తున్నట్లు స్పష్టం చేసింది. మైనర్ బాలికలపై లైంగిక దాడులను నిరోధించేందుకే పోక్సో లాంటి చట్టాలను రూపొందించారని, శిక్షలను ఖరారు చేశారని తెలిపింది. అయితే, ఈ శిక్షలను యథాతథంగా అమలు చేసే ముందు వాస్తవిక పరిస్థితులను కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరముందని స్పష్టం చేసింది.




అన్నింటికీ ఒకేతీరున కాకుండా.. ఆయ కేసులను బట్టి ఈ న్యాయస్థానం తీర్పులు ఇస్తుందని తెలిపింది. అవసరమైన సందర్భాల్లో కఠినంగానే కాకుండా.. కరుణతోనూ తీర్పులుంటాయని న్యాయమూర్తులు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మెసీల ధర్మాసనం వివరించింది. కృపాకరన్ కేసులో నేరం జరిగింది కామంతో కాకుండా ప్రేమతో అన్న అంచనాకు రావడం వల్ల తాము రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రత్యేక అధికారాలతో అతడి నేరాన్ని, శిక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

## తిరుపతితో మొదలు.. అసలేందుకీ తొక్కిసలాటలు?




దేశ చరిత్రలోనే 2025 ఏడాది ప్రత్యేకంగా గుర్తుండిపోనుంది. మునుపెన్నడూ లేని రీతిలో.. ఈ యేడు వరుసగా తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకున్నాయి. వీటిలో కొన్ని అత్యంత విషాదకరమైనవిగా నిలిచాయి. అధిక జనసమూహం, భద్రతా లోపాలు, సరైన నిర్వహణ లేకపోవడమే ప్రధాన కారణాలుగా స్పష్టమవుతోంది. ఆ ఘటనలను పరిశీలిస్తే..

### తిరుపతి తొక్కిసలాట..

తిరుమల తిరుపతి దేవస్థాన చరిత్రలోనే తొలిసారి ఘోర విషాదం చోటు చేసుకుంది. ఈ ఏడాది జనవరి 8వ తొక్కిసలాట జరిగి.. ఆరుగురు భక్తులు మృతి చెందారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక దర్శన టోకెన్లు పొందేందుకు భక్తులు కౌంటర్ల వద్ద భారీగా గుమికూడారు. ఆ సమయంలో ఓ మహిళ అస్వస్థతకు గురికావడంతో గేట్ను తెరిచారు. దీంతో ఒక్కసారిగా ముందుకు దూసుకెళ్లడంతో తోపులాట, తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు అక్కడికక్కడే మృతి చెందగా.. 20 మందికి పైగా భక్తులు గాయపడ్డారు. భద్రతా ఏర్పాట్ల విషయంలో ఘోర వైఫల్యం నేపథ్యంలో టీటీడీపై తీవ్ర విమర్శలు వచ్చాయి.

### కుంభమేళాలో మహా విషాదం..

జనవరి 29వ తేదీన మౌనీ అమావాస్య పుణ్యస్నాన దినాన లక్షలాది భక్తులు గంగానదిలో స్నానం చేయడానికి చేరుకున్నారు. అయితే.. చీకట్లో ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాల్లో స్పష్టత కొరవడడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారని, పలువురు గాయపడ్డారని యూపీ ప్రభుత్వం ప్రకటించుకుంది. అయితే.. ఆ సంఖ్య ఇంకా ఎక్కువే ఉండొచ్చని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

### న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో..

ఫిబ్రవరి 15న న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో జరిగిన తొక్కిసలాట జరిగి 18 మంది మరణించారు. రైల్వే అనౌన్స్మెంట్లో తీవ్ర గందరగోళం, అప్పటికే ప్లాట్ఫారమ్ 14, 15 వద్ద అధిక జనసంచారం, రైలు రాకతో ప్రయాణికులు ఒక్కసారిగా తోసుకుంటూ ప్లాట్ఫారమ్లపైకి చేరడంతో తొక్కిసలాట జరిగింది. నిర్వహణ లోపమే ఈ ఘటనకు కారణమని తర్వాత తేలింది.

### బెంగళూరు స్టేడియం బయట..

జూన్ 4వ తేదీన బెంగళూరు జట్టు ఐపీఎల్ ట్రోఫీని తొలిసారిగా నెగ్గడంతో.. విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించే ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో.. చిన్నస్వామి స్టేడియం బయట తొక్కిసలాట జరిగి 11 మంది మరణించారు. అంచనాలకు మించి అభిమానులు రావడం.. వాళ్లను అదుపు చేయలేకపోవడంతోనే ఈ ఘోరం జరిగిందని తేలింది. ఈ ఘటనపై రాజకీయంగానూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

### కరూర్ ఘటన..

సెప్టెంబర్ 27వ తేదీన టీవీకే పార్టీ అధినేత విజయ్ కరూర్లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అపశ్రుతి చోటు చేసుకుంది. తొక్కిసలాట జరిగి 41 మంది మరణించారు. నిర్వహణ లోపమని, విజయ్ ఆరు గంటలు ఆలస్యంగా రావడంతో అప్పటికే అక్కడికి భారీగా చేరుకున్న జనం గందరగోళానికి గురై తోసుకోవడంతో తొక్కిసలాట జరిగిందని పోలీసులు వెల్లడించారు. అయితే ఇది రాజకీయ కుట్ర అంటూ టీవీకే ఆరోపిస్తోంది. సుప్రీం కోర్టు జోక్యంతో ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు నడుస్తోంది.

### కాశీబుగ్గ ఆలయం వద్ద..

ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాకుళం జిల్లాలో నవంబర్ 1వ తేదీన ఘోర విషాదం చోటు చేసుకుంది. కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది మరణించారు(మృతుల సంఖ్య పెరగొచ్చని చెబుతున్నారు). ఏకాదశి కావడంతో భక్తులు భారీగా రావడంతో ఇది చోటు చేసుకుంది. ఉత్తరాంధ్ర చిన్నతిరుపతిగా పేరున్న ఆలయంలో.. ఎలాంటి భద్రతా ఏర్పాట్లు చేయకపోవడమే ఈ విషాదానికి కారణమని తెలుస్తోంది.

లోకల్ గైడ్ తెలంగాణ

ఆదివారం - 02 - నవంబర్ - 2025

# టీమిండియా నుంచి తీసేశారు.. కట్ చేస్తే! ఆ కోపం అక్కడ చూపించేస్తున్నాడు



రంజీ ట్రోఫీ-2025 సీజన్‌లో టీమిండియా వెటరన్, కర్ణాటక స్టార్ బ్యాటర్ కరుణ్ నాయర్ తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. భారత టెస్ట్ జట్టులోకి తిరిగి రావాలనే లక్ష్యంతో ఉన్న నాయర్.. మరో అద్భుతమైన ఫస్ట్ క్లాస్ సెంచరీతో చెలరేగాడు. రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూపులో భాగంగా తిరువనంతపురం వేదికగా కేరళతో జరుగుతున్న మ్యాచ్‌లో కరుణ్ నాయర్ శతక్కొట్టాడు. కేవలం 163 బంతుల్లోనే తన 26వఫస్ట్ క్లాస్ సెంచరీ మార్క్‌ను అతడు అందుకున్నాడు. నాయర్ ప్రస్తుతం 116 పరుగులతో తన బ్యాటింగ్‌ను కొనసాగిస్తున్నాడు. గత కొంతకాలంగా విదర్భ తరఫున ఆడిన కరుణ్ నాయర్.. ప్రస్తుత రంజీ సీజన్‌లో తన సొంత జట్టు కర్ణాటకకు తిరిగి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. సౌరాష్ట్రతో జరిగిన తొలి మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో మెరిసిన నాయర్(73).. ఆ తర్వాత గోవాతో జరిగిన మ్యాచ్‌లో భారీ శతకం(174)తో కదం తొక్కాడు. ఇప్పుడు కేరళపై కూడా మూడంకెల స్కోరును అందుకున్నారు.

### కరుణ్ మళ్లీ ఎంట్రీ ఇస్తాడా?

కాగా దాదాపు ఎనిమిదేళ్ల విరామం తర్వాత భారత జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చిన నాయర్.. ఇంగ్లండ్ పర్యటనలో దారుణ ప్రదర్శన కనబరిచాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో నాలుగు టెస్టులు ఆడి కేవలం 25.63 సగటుతో 205 పరుగులు మాత్రమే చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లలో కేవలం ఒక్క హాఫ్ సెంచరీ మాత్రమే ఉంది. దీంతో స్వదేశంలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌కు కరుణ్ నాయర్‌ను జట్టు నుంచి సెలక్టర్లు తొలగించారు. అతడి స్థానంలో యువ ఆటగాడు దేవదత్ పడిక్కల్‌కు అవకాశం కల్పించారు. అయితే జట్టు నుంచి తొలగించడంపై కరుణ్ నాయర్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. తాను ఒక సిరీస్ కంటే ఎక్కువ అవకాశాలకు అర్హుడిని అని చెప్పుకొచ్చాడు. మళ్లీ టీమిండియాలోకి వస్తానిని ఈ కర్ణాటక బ్యాటర్ ధీమా వ్యక్తం చేశాడు.

# ఆస్పత్రి నుంచి శ్రేయస్ అయ్యర్ డిశ్చార్జ్.. వారికి బీసీసీఐ థాంక్స్



టీమిండియా స్టార్ క్రికెటర్ శ్రేయస్ అయ్యర్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. భారత క్రికెట్ నియంత్రణ మండలి శనివారం ఈ విషయాన్ని వెల్లడించింది. శ్రేయస్ అయ్యర్ ఆరోగ్య పరిస్థితి కుదుటపడిందని.. అతడు వేగంగా కోలుకుంటున్నట్లు తెలిపింది. బీసీసీఐ వైద్య బృందం, సిడ్నీలోని స్పెషలిస్టులు అతడి రికవరీ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని.. శనివారం అతడిని డిశ్చార్జ్ చేయనున్నట్లు బోర్డు వెల్లడించింది. కాగా భారత వన్డే జట్టు వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సిడ్నీలో ఆస్ట్రేలియాతో మూడో వన్డే సందర్భంగా ఫీల్డింగ్ చేస్తూ అయ్యర్ గాయపడిన విషయం తెలిసిందే.

### పక్కటెముకల్లో అంతర్గత రక్తస్రావం

హర్షిత్ రాణా బౌలింగ్‌లో ఆసీస్ ఆటగాడు అలెక్స్ క్యారీ ఇచ్చిన రన్నింగ్ క్యాచ్ పట్టే ప్రయత్నంలో శ్రేయస్ పక్కటెముకలకు బలమైన గాయమైంది. దీంతో వైద్య సిబ్బంది సహాయంతో అతడు మైదానాన్ని వీడగా... ఆ తర్వాత పరిస్థితి తీవ్రతను గుర్తించి ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయు)కు తరలించారు.

### స్పందించిన శ్రేయస్

పక్కటెముకల్లో అంతర్గత రక్తస్రావాన్ని గుర్తించి వైద్యం అందించగా... శ్రేయస్ త్వరితగతిన కోలుకుంటున్నాడు. ఈ విషయంపై గతంలోనే భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ప్రకటన విడుదల చేసింది. అయితే రెండోసారి వైద్య పరీక్షల అనంతరం శ్రేయస్ కూడా సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. 'ప్రస్తుతం కోలుకునే ప్రక్రియలో ఉన్నాను. రోజు రోజుకు మరింత మెరుగ్గా అనిపిస్తుంది. క్లిష్ట సమయంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు' అని శ్రేయస్ సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించాడు. గాయం కారణంగా మైదానాన్ని వీడినప్పటి నుంచి అయ్యర్... బీసీసీఐ వైద్య బృందం పర్యవేక్షణలోనే ఉండగా.. తాజాగా అతడు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్లు బోర్డు తెలిపింది.

### వారికి బీసీసీఐ థాంక్స్

ఈ సందర్భంగా.. సిడ్నీ డాక్టర్ కొరొష్ హగిగి, అతడి వైద్య బృందానికి.. అదే విధంగా.. భారత్‌కు చెందిన డాక్టర్ దిన్షా పార్దీవాలాకు బీసీసీఐ ధన్యవాదాలు చెప్పింది. శ్రేయస్ అయ్యర్ త్వరగా కోలుకునేలా మెరుగైన చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు తెలిపింది.

### డిశ్చార్జ్ అయినా

కాగా ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినా శ్రేయస్ అయ్యర్ మరికొన్నాళ్లు పాటు సిడ్నీలోనే ఉండనున్నట్లు బీసీసీఐ వెల్లడించింది. చికిత్స అనంతర పరీక్షల కోసం అతడు సిడ్నీలోనే ఉంటాడని.. విమాన ప్రయాణం చేయొచ్చని వైద్యులు చెప్పిన తర్వాతే భారత్‌కు తిరిగి వస్తాడని తెలిపింది.

# భారత్‌లో ఆందోళనకర పరిస్థితి.. సగం మంది టీనేజర్లలో విటమిన్ డి లోపం!

## మారిన జీవన శైలే కారణం వెల్లడించిన తాజా అధ్యయనం




న్యూఢిల్లీ : భారత టీనేజర్లలో దాదాపు సగం మంది విటమిన్ డి లోపంతో బాధ పడుతున్నారు! మెట్రోపోలిస్ హెల్త్ కేర్ నిర్వహించిన జాతీయ విశ్లేషణలో సగం మంది టీనేజర్లలో విటమిన్ డి లోపం ఉన్నట్టు కనుగొన్నారు. 2019 నుంచి జనవరి 2025 వరకు 22 లక్షల పరీక్షల ఫలితాలను ఈ అధ్యయనంలో పరిశీలించారు. ఇందులో 46.5 శాతం మందిలో విటమిన్ డి లోపం ఉండగా, 26 శాతం మందిలో తగినంత స్థాయిలో ఈ విటమిన్ లేదు. ఎముకల ఆరోగ్యానికి, కండరాల శక్తికి, రోగ నిరోధక శక్తికి కీలకమైన డి విటమిన్ టీనేజర్లలో లోపించడం ఆందోళన కలిగిస్తోంది. దక్షిణాదిలోని కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి లాంటి రాష్ట్రాల్లో 50 శాతం టీనేజర్లను డి విటమిన్ లోపం వేధిస్తున్నది. మధ్య భారతంలో 48.1 శాతం, ఉత్తర భారతంలో 44.9 శాతం, ఈశాన్య భారతంలో 36.9 శాతం టీనేజర్లలో డి విటమిన్ లోపాన్ని గుర్తించారు. పరిమిత సూర్య రశ్మిలో, ఎక్కువ గంటలు పని ప్రదేశాలు లేదా విద్యా సంస్థలు, ఇండ్లలోనే గడపడం కారణంగా టీనేజర్లకు తగిన డి విటమిన్ అందడం లేదని అధ్యయనంలో తేలింది. ఈ నేపథ్యంలో విటమిన్ డి లోపం నివారణ పరీక్షల నిర్వహణ, పోషకాహారం తీసుకోవడం, జీవన శైలి మార్పులు పెరగాలని అధ్యయనం పిలుపునిచ్చింది.

# యాపిల్ ఆదాయం రికార్డ్

## క్యూ4లో 102.5 బిలియన్ డాలర్లు



వాషింగ్టన్: ఐఫోన్ల దిగ్గజం యాపిల్ ఇంక్ గత ఆర్థిక సంవత్సరం(2024-25) చివరి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. జూలై-సెప్టెంబర్ (క్యూ4)లో 102.5 బిలియన్ డాలర్ల ఆదాయం అందుకుంది. వార్షిక ప్రాతిపదికన ఇది 8 శాతం అధికంకాగా.. తద్వారా కంపెనీ చరిత్రలో తొలిసారి ఒక క్వార్టర్‌లో 100 బిలియన్ డాలర్ల టర్నోవర్‌ను అధిగమించింది. ప్రధానంగా ఇటీవల విడుదల చేసిన ఐఫోన్ అమ్మకాలు దన్నుగా నిలిచినట్లు కంపెనీ సీఈవో టిమ్ కుక్ తెలియజేశారు. ప్రపంచంలోనే రెండో పెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా నిలుస్తున్న భారత్‌లోనూ రికార్డ్ అమ్మకాలు సాధించినట్లు కుక్ పేర్కొన్నారు. యూఎస్, కెనరా, లాటిన్ అమెరికా, పశ్చిమ యూరప్, మధ్యప్రాచ్యం, జపాన్ తదితర పలు ప్రాంతాలలో అమ్మకాలు జోరందుకున్నట్లు వెల్లడించారు. గత కొద్ది నెలలుగా భారత్, యూఏఈ తదితర వర్ధమాన మార్కెట్లలో కొత్త స్టోర్లను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఆదాయంలో ఐఫోన్ల విక్రయాల ద్వారా 49 బిలియన్ డాలర్లు అందుకున్నట్లు కంపెనీ సీఎఫ్‌వో కెవన్ పరేఖ్ పేర్కొన్నారు. ఇది 6 శాతం వృద్ధి కాగా.. పూర్తి ఏడాదికి మొత్తం ఆదాయం 416 బిలియన్ డాలర్లను తాకినట్లు వెల్లడించారు. కంపెనీ అక్టోబర్-సెప్టెంబర్ కాలాన్ని ఆర్థిక సంవత్సరంగా పరిగణిస్తుంది.

# రోజూ ఉసిరిక పొడిని ఇలా తినండి.. ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయి..!



చలికాలంలో ఉసిరికాయలు మనకు అధికంగా లభిస్తాయన్న విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగానే చాలా మంది ఈ సీజన్‌లో లభించే ఉసిరికాయలను తినేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఇవి అత్యంత పుల్లగా ఉంటాయి. కనుక వీటితో ఊరగాయలు, పచ్చళ్లు, పులిహోర వంటివి తయారు చేస్తుంటారు. అయితే వాస్తవానికి ఆయుర్వేదంలో ఉసిరికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఉసిరిని రోజూ తీసుకోవడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. సాధారణ ఉసిరికాయలు మనకు కేవలం ఈ సీజన్‌లోనే లభిస్తాయి. కానీ ఉసిరిక పొడి మనకు మార్కెట్‌లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. ఈ క్రమంలోనే రోజూ ఒక టీస్పూన్ ఉసిరిక పొడిని తింటుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. దీన్ని రాత్రి పూట ఒక టీస్పూన్ తేనెతో కలిపి తినవచ్చు. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. ఇలా తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి.

### రోగ నిరోధక వ్యవస్థకు..

ఉసిరిక పొడిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు తగ్గిపోతాయి. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉసిరిక పొడిలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. అందువల్ల ఉసిరిక పొడిని తింటే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించుకోవచ్చు. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### కొలెస్ట్రాల్ స్థాయిలకు..

ఉసిరిక పొడిని రోజూ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఉసిరిక పొడిని తింటుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి మేలు జరుగుతుంది. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఉసిరిక పొడి శరీరానికి చలువ చేస్తుంది. కనుక దీన్ని తీసుకుంటే శరీరంలోని వేడి తగ్గిపోతుంది.

గ్లూకోజ్ మెటబాలిజం మెరుగు పడుతుంది. దీని వల్లషుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఉసిరిక పొడిలో ఉండే క్రోమియం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ నియంత్రణలో ఉంటుంది.

### జీర్ణ వ్యవస్థకు..

ఉసిరిక పొడిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణ శక్తి పెరుగుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. శరీరంలో కొవ్వు చేరదు. మెటబాలిజం సైతం పెరుగుతుంది. దీని వల్ల కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. అలాగే చర్మానికి, శిరోజాలకు కూడా ఉసిరిక పొడి మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ను ఉత్పత్తి చేసేందుకు సహాయం చేస్తుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. యవ్వనంగా ఉంటుంది. ముడతలు పడకుండా నిరోధించవచ్చు. చర్మం కాంతివంతంగా మారుతుంది. అలాగే జుట్టు రాలడం తగ్గుతుంది. శిరోజాలు ఒత్తుగా దృఢంగా పెరిగి ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం, శిరోజాలకు అప్లై చేసే వివిధ రకాల ప్యాక్‌లలోనూ ఉసిరిక పొడిని వాడవచ్చు. ఇలా ఉసిరిక పొడి మనకు ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఏఐలకే తోపు ఏజెంటిక్ ఏఐ.. కృత్రిమ మేధ రంగంలో అడ్వాన్స్‌డ్ వెర్షన్

## చాట్‌జీపీటీ, ని గ్రోక్ ఏఐలను తలదన్నే ఫీచర్లు మానవ ప్రమేయం లేకపోయినా నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం ఆర్థిక సేవలు, హెల్త్‌కేర్ రంగాల్లో ఇప్పటికే విరివిగా ఉపయోగం

సాంకేతిక రంగంలో కృత్రిమ మేధది కీలక స్థానం. ఏఐ ప్రవేశంతో ఐటీ, ఐటీఈఎస్, బ్యాంకింగ్, హెల్త్‌కేర్ తదితర రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకొంటున్నాయి. ఏఐతో ఉద్యోగాల కోత ఉందన్న విషయాన్ని పక్కనబెడితే, దాని ద్వారా చేకూరుతున్న ప్రయోజనాలు చాలా ఎక్కువే. ఏఐ రంగంలో ఇప్పటికే చాట్‌జీపీటీ, గ్రోక్, జెమినీ, డీప్‌సీక్ వంటి ప్లాట్‌ఫామ్‌లు మంచి ఆదరణను చూరగొన్నాయి. అయితే, వీటిని తలదన్నే ఫీచర్లతో ఏఐకి అడ్వాన్స్‌డ్ వెర్షన్‌గా 'ఏజెంటిక్ ఏఐ' వచ్చింది. మానవ ప్రమేయం అత్యంత తక్కువగా వినియోగించుకొనే ఈ అడ్వాన్స్‌డ్ ఏఐ.. సొంతంగా నిర్ణయాలను వెలువరించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంది.

### ఏమిటీ ఏజెంటిక్ ఏఐ?

'ఏజెంటిక్ ఏఐ' అనే పేరు 'ఏజెన్సీ' నుంచి వచ్చింది. ఏజెన్సీలు ఎలాగైతే అప్పగించిన పనులను స్వతంత్రంగా, నిక్కచ్చిగా పూర్తిచేస్తాయో ఈ ఏఐ కూడా అలాగే నిర్వర్తిస్తుంది. మానవ ప్రమేయం అత్యంత తక్కువగా తీసుకొనే ఈ ఏఐ చక్కబెట్టే పనులు 99 శాతం పర్‌ఫెక్షన్‌తో ఉన్నట్టు నిపుణులు చెప్తున్నారు.

### ఏఐకి.. ఏజెంటిక్ ఏఐకి తేడా ఏమిటీ?

మనం ఏదైనా అంశంపై ప్రశ్న అడిగితే, నెట్‌లోని పలు వెబ్‌సైట్లు, లార్జ్ లాంగ్వేజ్ మాడల్స్ వంటి డాటాబేస్‌లను ఆధారంగా చేసుకొని సాధారణ ఏఐలు సమాధానాలు ఇస్తాయి. అయితే, ఏజెంటిక్ ఏఐ మాత్రం దీనికి భిన్నంగా పనిచేస్తుంది. ఉదాహరణకు.. ఒక హాస్పిటల్ ఓపీలో 50 మంది రోగులు ఉన్నారని అనుకొంటే? వారి రికార్డులను ఏజెంటిక్ ఏఐలో అప్‌లోడ్ చేసి.. వ్యాధి తీవ్రతను బట్టి రోగులను పంపించాలని ఆదేశాలు ఇస్తే.. ఆ రికార్డులన్నింటినీ అది క్షుణ్ణంగా విశ్లేషిస్తుంది. ఆ తర్వాత వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న రోగులను పంపించడమే కాదు.. వారి ట్రీట్మెంట్‌కు అవసరమైన ఔషధాలను, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా ఏజెంటిక్ ఏఐ వివరిస్తుంది. అంటే ఒకరకంగా ఇది ఓ ఫ్రెండ్లీ ఏజెంట్‌గా వ్యవహరిస్తుంది. మరో ఉదాహరణగా చెప్పాలంటే.. మీ ఫోన్‌లో ఉదయం 6 గంటలకు నిద్రలేచేందుకు అలారం పెట్టుకొన్నారు. 7 గంటలకు ఆలయంలో జరిగే పూజకు అటెండ్ అవ్వాలని నెల కిందటే రిమైండర్ సెట్ చేసుకొన్నారు. మీ ఇంటి ఈఎంఐ పేమెంట్ సైకిల్ డేట్ అదే రోజు ఉంది. ఆఫీసులో సాయంత్రం కొలిగ్స్‌తో డిన్నర్ ఫిక్స్ అయ్యింది. ఇవన్నీ మనకు రిమైండర్‌గా తెలియాలంటే వేర్వేరు యాప్స్ అవసరం. అయితే, ఒకసారి ఏజెంటిక్ ఏఐకి డైలీ షెడ్యూల్ అంటూ కమాండ్ ఇచ్చారంటే, ఆ రోజు షెడ్యూల్‌ను ముందుగానే ఓ లిస్ట్‌గా తయారుచేసి ఎప్పటికప్పుడు మీకు గుర్తు చేస్తుంది. అలాగే, అంతకుముందు రోజు, ఈ రోజు మీరు ఏ ప్రోగ్రామ్‌కు ఎక్కువ సమయం వెచ్చించారు? దీంతో ఏం ప్రయోజనం చేకూరింది? ఇలా అన్ని విషయాలను స్వతంత్రంగా విశ్లేషించి మీకు రిపోర్ట్ అందిస్తుంది. అంటే ఒక విధంగా మీకు డిజిటల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తుంది.

### ఎక్కడెక్కడ వినియోగిస్తున్నారు?



ఏజెంటిక్ ఏఐ సర్వీసులను ఆర్థిక సేవలు, హెల్త్‌కేర్, సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ తదితర రంగాల్లో ఇప్పటికే విరివిగా వినియోగిస్తున్నారు. డ్రైవర్ రహిత కార్లు, స్మార్ట్ హోమ్స్, పర్సనల్ అసిస్టెంట్స్‌లోనూ ఈ ఏఐ సేవలనే కీలకంగా వాడుతున్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\